3-5Pg1exHMNWJQE.qxd:3-5Pg1exHMNWJQE.qxd 01/01/01 10:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 91 పేజీలు: 12 వెల: 6.50

ఉగ్రవాదుల అంతానికి భారత్‌కు సహకరించండి: జెడి వ్యాన్స్

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఇడి నోటీసులు

9లో

# వికసిత్ భారత్ గ్రోత్ ఇంజన్ 'అమరావతి'

## రాజధాని పునఃప్రారంభపనుల కార్యక్రమంలో ప్రధాని మోడీ

## 60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## విశాఖలో ఏక్తా మాల్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభసంకేతం



శుక్రవారం అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

### పదేళ్లలో అమరావతికి కేంద్రం అండగా నిలిచింది: ప్రధాని మోడీ

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలగన్నారని దానిని మనందరం నిజం చేయాలి ప్రధాని మోడీ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచిందని అన్నారు. ఒకప్పుడు ఆంధ్రా, తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు కలిపి కేవలం 900 కోట్లలోపే అన్నారు.ఇప్పుడు కేవలం ఏపీకే 9వేల కోట్ల నిధులు ఇచ్చాం అన్నారు. గతానికంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించామన్నారు. గత పదేళ్లలో ఏపీలో 750రైల్వే బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు నిర్మించాం అన్నారు. ఏపీలో 70కి పైగా రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు.

**ప్రధానికి ఘన సన్మానం:** అమరావతి రాజధాని పునః నిర్మాణ పనులకు విచ్చేసిర ప్రధాని నరేంద్రమోడీకి సభా వేదికపై ఘన సన్మానం జరిగింది. ఆయనకు ధర్మవరం నేసిన పట్టుకండువాను >>2

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది అని, అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి అని ప్రధానమంత్రి మోడి అన్నారు. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ప్రధాని మోడి ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి మోడి విచ్చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు మంత్రుల ప్రసంగాల అనంతరం ప్రధాని వర్చువల్‌గా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోదీ దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇవి కేవలం శంకుస్థాపనలు కాదు.. ఎపి ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనం. అమరావతి స్వప్నం సాకారం అవుతున్నట్లు కనిపిస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. అమరావతి ఒక నగరం కాదు, అమరావతి ఒక శక్తి. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నా. చంద్రబాబు నా టెక్నాలజీ వాడకం గురించి చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు మంత్రుల ప్రసంగాల అనంతరం .రాష్ట్ర చరిత్రలో మరో మహోన్నత ఘట్టం ఆవిష్కృతమైంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పునఃప్రారంభ సభలో హైకోర్టు, అసెంబ్లీ భవనం, సచివాలయ, హెచ్‌ఓడి టవర్ల





శుక్రవారం అమరావతి సభావేదిక నుంచి వర్చువల్‌గా వివిధ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్

నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. మొత్తం 57,962 కోట్లు విలువ గల 94 అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం ఇచ్చారు. అమరావతిలో రూ.49,040 కోట్లతో 74 ప్రాజెక్టు పనులకు అదనంగా రూ.5028 కోట్లతో చేపట్టే తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.3680 కోట్లతో నిర్మాణం పూర్తైన 8 జాతీయ రహదారుల ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన మూడు రైల్వే ప్రాజెక్టులు జాతికి అంకితమిచ్చారు. రాజధానిలో కొత్తగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. విశాఖలో పీఎం ఏక్తా మాల్‌ను ప్రధాని ప్రారంభోత్సవం చేశారు. రూ.3680 కోట్లతో విలువైన నేషనల్ హైవే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. న్యాయమూర్తుల నివాస సముదాయాలకు శంకుస్థాపన చేశారు. రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం రూ.100కోట్లతో విశాఖలో డీపీఐటీ చేపట్టే యూనిటీమాల్‌కు రూ.293 కోట్లతో >>2



శుక్రవారం సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

### చరిత్రలో నిలిచిపోయే రోజు సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నా రంటే దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని విజ్ఞప్తి చేస్తున్నాన్న అని అన్నారు. 2014లో రాజధాని లేని పరిస్థితుల్లో మనం పాలన ప్రారంభించాం. అమరలింగేశ్వర స్వామి ఆలయం కొలువైన పుణ్యభూమిగా, శాతవాహనుల రాజధానిగా, భౌద్దుల ఆధ్యాత్మిక కేంద్రంగా, కృష్ణమ్మ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఎంపిక చేశాం.అమరావతి కేవలం ఒక నగరం కాదు.5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్. ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, >>2




### కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కెసిరెడ్డి రాజశేఖరరెడ్డిని విజయవాడ జిల్లాజైలు నుండి విచారణ నిమిత్తం సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. జిల్లా జైలు నుంచి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం విచారణకు ఆయన్ను కార్యాలయానికి తీసుకువెళ్లారు. వైకాప హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖరరెడ్డిని వారం రోజుల పాటు సిట్ కస్టడీకిస్తూ విజయవాడ >>2

# రైతుల త్యాగాలు మరువలేం

## ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవించనున్న అమరావతి: పవన్ కల్యాణ్

## ఐదేళ్లుగా నలిగిపోయిన అమరావతి రైతులు



**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి కోసం రైతులు చేసిన త్యాగం మరువలేనిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌అన్నారు.శుక్రవారం వెలగపూడిలో అమరావతి రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించడానికి ముందు పవన్ ఉద్వేగ పూరిత ప్రసంగం చేసారు.అమరావతి కోసం కేసులు పెట్టించుకున్నారు. ఆందోళనలు చేశారు.ఐదేళ్ల క్రితం మా బాధ ప్రధానికి తెలుస్తుందా? అని ఆనాడు మహిళలు అడిగారు. మీ కష్టాలు ప్రధానికి తెలియకుండా పోవన్నాను,1237వ ఆది శంకరాచార్య జయంతి సందర్భంగా అమరావతి పునః ప్రారంభం జరుగుతుంది: అమరావతి రైతుల తరపున ప్రధానికి అభినందనలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దివిసీమ తుపానులా గత ప్రభుత్వం రాష్ట్ర, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టిందన్నారు. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 144 గుర్తుకొచ్చేలా చేశారు. ధర్మం కోసం నిలిస్తే ధర్మం నిలుస్తుందని రైతులు చాటారు. ధర్మయుద్ధంలో రైతులు గెలిచారు. 34 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారు. స్వచ్ఛందంగా తమ పొలాలు ఇచ్చిన రైతులకు, మీ త్యాగానికి మీ పోరాటానికి శిరస్సు వంచి నమస్కారాలు అన్నారు. అమరావతి పోరులో మహిళలు, దివ్యాంగుల లాఠీలు పడ్డాయి. గాయాల య్యాయి.శాయశక్తులా అమరావతి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుంది.అమరావతి మహిళా రైతుల పాత్ర చాలా అభినందనీయం. మగవారే ఆపేస్తే ఆడవారు బయటకొచ్చి పౌరుషం చూపారు పవన్‌కల్యాణ్ మహిళ సాహసం, సహనం అందరికీ ఆదర్శమన్నారు. గత ప్రభు త్వం అమరావతిని తుడిచిపెట్టిందన్నారు. అమరావతి సర్వశ్రేష్ట రాజధానిగా నిలుస్తుం దన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కా రాలు తెలియచేశారు ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ప్రార్థించారు. అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియ చేశారు. గత ఐదేళ్లలో పడిన గాయాలు మనందరికీ గుర్తున్నాయి. ఎన్నో అవమానాలు, గాయాలు అమరావతి రైతులు అనుభవించారని పవన్ అన్నారు. "గత ఐదేళ్లు అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు. అమరావతే ఏపీ రాజధా నిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని నరేంద్ర మోదీతో రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టే సింది. అయితే, ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు" అని పవన్ అన్నారు. రాళ్లలో రప్పల్లో ఓ మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. సైబరా బాద్‌ను ఎలా రూపకల్పన చేశారో అలాగే అమరావతి రూపొందుతుందన్నారు. పెహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశం మొత్తం యుద్ధం వైపు వెళ్తోంద న్నారు.గుండెల్లో ఎంతో బరువున్నా ప్రధాని అమరావతి వచ్చారు. ఉగ్రవాద బాధితుల ఆవేదనను నేను ప్రత్యక్షంగా చూశాను. ఉగ్రవాదంపై ప్రధాని కఠినమైన వైఖరి అనుసరిస్తారని పవన్ కల్యాణ్ అన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రధానికి శక్తిని ఇవ్వాలి అని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కల్యాణ్ కొనియాడారు.



### మోడీతో పెట్టుకుంటే మ్యాప్‌లో పాకిస్థాన్ కనుమరుగు

#### సభలో మంత్రి లోకేష్

**సచివాలయం,మే 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2019-24నడుమ విధ్వంస పాలన నడిచింది.చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతో అమరావతి చంపాలని చూశారు,ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ 5ఏళ్ళు గడిపేశారని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు.అమరావతి పనుల పున:ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లా డుతూ 8ఏళ్ళ పిల్లాడి దగ్గర నుండి 80ఏళ్ళ వృద్ధుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు.జై అమరావతి అన్నందుకు ఆనాడు రైతులకు సంకెళ్ళు వేశారు.అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు.1631రోజుల పాటు అమరా వతి ఉద్యమం కొనసాగింది.270మంది రైతులు చనిపోయారు.3వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు.ఎన్ని కుట్రలు చేసినా జైఅమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు.ఆపడానికి,పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు.జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని,అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని. ఆయన శంకుస్థాపన చేసిన దాన్ని ఆపే దమ్ము ఎవడికీ లేదు.1631రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**వరల్డ్ మ్యాప్‌లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం:** పాకిస్థాన్ గీత దాటింది.అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పుచేసింది.ఒక్క పాకిస్థాన్ కాదు,వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారతదేశం నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు.వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే ఒక మిస్సైల్ మన దగ్గర ఉంది.ఆ మిస్సైల్ పేరు నరేం ద్రమోడీ.సింహం ముందు ఆటలు ఆడకూడదు.మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్‌లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం.పాకిస్థాన్ ఆర్మీలో పనిచేసేవారు శెలవు పెట్టి పారిపోతున్నారు.కొ ంతమంది రాజీనామా చేస్తున్నారు.దటీజ్ నరేంద్ర మోడీ.నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం.పాకిస్థాన్ కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది.పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులర్పిస్తున్నాను.ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.

**కులగణన సంచలనాత్మక నిర్ణయం:** కేంద్రంకుల గణన చేయాలని తీసుకున్న నిర్ణయం ఒక సంచలనం.ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీజీ ధైర్యంగా నిర్ణయం తీసుకొని చరిత్రను తిరగ రాశారు.అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోడీజీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు.వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం >>2

మతం మారిన రోజే..

### ఎస్సీ హోదా కోల్పోతారు

#### హైకోర్టు స్పష్టీకరణ

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదాను కోల్పోతారని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎస్సీ,ఎస్టీ చట్టం నుండి రక్షణ పొందలేరని తెల్చిచెప్పింది.ఈ అంశంపై ఒక చర్చి పాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ క్రింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టింది. చట్టాన్ని దుర్వినియోగం చేసి తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని ఆక్షేపించింది. పోలీసులు ఛార్జిషీటు వేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడింది. కేసును కొట్టేసింది. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ మేరకు ఇటీవల తీర్పు ఇచ్చారు. తనను కులం పేరుతో దూషించి,దాడి చేసి గాయపరిచారని ఉమ్మడి గుంటూరు జిల్లా పిట్టలవాని పాలెం మడలం కొత్తపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ 2021లో చందోలు పోలీసులకు >>2

# మీ సలహాలు ఆనందకర సేవలకు దోహదం

## భక్తుల అభిప్రాయాలకు వాట్సాప్‌తో టిటిడి నూతన ఫీడ్‌బ్యాక్

**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శనం, అన్నప్రసాదాలు ఇతరత్రా సేవలపై భక్తుల నుండి అబిప్రాయసేకరణకు టిటిడి అధికారులు వినూత్న ఆలోచన చేశారు. తిరుమలకు వచ్చిన భక్తులు అన్ని సేవలపై అందుతున్న సౌకర్యాలు ,ఇంకా మెరుగుపరచాల్సిన విషయాలు తెలుసుకునేందుకు టిటిడి కొత్త ఫీడ్‌బ్యాక్‌విధానం(అభిప్రాయసేకరణ)కు వాట్సాప్‌ద్వారా సులభంగా అభిప్రాయం చెప్పేలా రూపొందించింది. ఈ నూతన విధానం శుక్రవారం నుండి తిరుమలలో మొదలైంది. ఇందుకు పలు ప్రాంతాల్లో క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటుచేసి, భక్తులు తమ మొబైల్‌తో స్కాన్‌చేస్తే వాట్సాప్‌లో తెలియజేయాల్సిన అభిప్రాయసేకరణ కనిపిస్తుంది. తిరుమలలో గత పదినెలల కాలంలో సామాన్యభక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ అన్నప్రసాదం,





లడ్డూల నాణ్యత రుచి పెంచింది. తిరుమలలో పరిశుభ్రత కూడా కాటేజీల గదులు, అతిధిగృహాల గదుల్లో ,యాత్రికుల వసతి సముదాయాల్లో శుభ్రత, చెత్తా చెదారం తొలగిం చడం వంటి పనులు మెరుగుపడ్డాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్న నేపధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుమలలో మెరుగుపరచాల్సిన సేవలపై భక్తుల నుండి సాంకేతికంగా అభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టింది.

**ఫీడ్‌బ్యాక్‌విధానం:** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమల, తిరుపతికి వస్తున్న భక్తులు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, అసౌకర్యం, సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా వాట్సాప్‌ద్వారా ఫీడ్‌బ్యాక్ విధానం అమలుచేస్తోంది. ఇందుకు భక్తులు సంచరించే పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్‌తో స్కాన్‌చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయసేకరణ పేజీ కనిపిస్తుంది. ఈ అప్లికేషన్‌లో భక్తులు తమ పేరు, విభాగం అన్నప్రసాదం, కల్యాణకట్ట, లడ్డూకౌంటర్లు,లగేజీ,దర్శనం అను భవం, పరిశుభ్రత ,క్యూలైన్‌లు, గదులకు సంబంధించిన అంశాలు ఎంచుకోవాలి. ఆ తరువాత భక్తులు తమ అభిప్రాయం తెలియజేయడానికి టెక్స్ట్ రూపంలోగానీ, వీడియో ఫార్మాట్‌ను >>2

### అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

#### ఐబిఎం, టిసిఎస్, ఎల్‌అండ్‌టితో ఒప్పందం

**విజయవాడ,, మే2,ప్రభాతవార్తప్రతినిధి:** క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.2026, జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శుక్రవారం ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సన్ టూబ్రో సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుంది. >>2



శుక్రవారం ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు

## వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజన్ 'అమరావతి'

>> గుంటకల్ వెస్ట్‌మల్లప్పు గేట్ ఆర్‌యూబీ నిర్మాణం 3,716 కోట్లతో ఆరు జాతీయ రహ దారుల ప్రాజెక్టులు రూ.254 కోట్లతో పూర్తి చేసిన భాజీపేట-విజ యవాడ మూడో లేన్‌ను ప్రారంభించారు. రూ.57,962 కోట్ల ప్రాజె క్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతనప్రదేశ్ మార్చే శక్తి అమరావతికి ఉంది. నేను గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు ఏపి సిఎంగా చంద్రబాబు టెక్నాలజీ వాడకాన్ని గమనించాను. ఎఐ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, విద్యా రంగాల్లో అమరావతి ముందు ఉంటుంది. 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమరావతికి అన్ని విధాలుగా మద్దతుగా నిలిచింది. రికార్డు స్పీడులో పనులు పూర్తి చేయడానికి కేంద్రం సహకరిస్తుంది. ఏపిలో అమరమైన నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తుంది. ఏపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుంది. అమరావతికి ఉన్న ఆటంకాలు తొలగిపోయి, ఇప్పుడు పనులు వేగంగా జరుగు తున్నాయి. గత పదేళ్లలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది. ఏపిలో కనెక్టివిటీకి ఒక కొత్త అధ్యాయం మొద లవ్వబోతోంది. తక్కువ సమయంలో తమ వంటను తీసుకెళ్లేడ మనిది పర్యాటకం, తీర్థయాత్ర, తదితర రంగాలకు కూడా ఉపయో గపడుతుంది. హైవేల నిర్మాణం వల్ల టూరిజం అభివృద్ధి చెందు తుంది. అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి. అమృత్ భారత్ కింద చాలా రైల్వే స్టేషన్లను ఆధునీకరించాం. సాగునీరుకు ఇబ్బంది లేకుండా నదుల అనుసంధానం చేస్తున్నాం. మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. పోలవరాన్ని వేగంగా పూర్తి చేయడానికి సహకరిస్తాం. శ్రీహరికోట నుండి జరిగే ప్రయోగాలు, దేశం మొత్తాన్ని గర్వపడేలా చేస్తున్నాయి. రోడ్ల నిర్మాణం వల్ల రైతులు, ఉద్యోగులు, సామా న్యులకు ప్రయోజనం. రైతులకు ఎలాంటి సమస్య ఉండకూడదనేది మా ఉద్దేశం 2009-14 వరకు ఉమ్మడి ఏపికి రూ.900 కోట్ల కంటే తక్కువ బడ్జెట్ ఉండేది. ఇప్పుడు ఒక్క ఏపి రైల్వే బడ్జెట్ రూ.9 వేల కోట్లపైనే ఉంది. రైల్వే ప్రాజెక్టులతో రాష్ట్రాల మధ్య అనుసంధానం పెరుగుతుందన్నారు. ఇది ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబునాయుడు మీద విశ్వాసం ఉందని, అమరావతి నగర నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో తలపెట్టిన అభివృద్ధి ప్రాజెక్టులన్నీ పూర్తైతే, ఆంధ్రప్రదేశ్ జీడీపీ గణనీయంగా పెరుగుతుందని ప్రధానమంత్రి అన్నారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు నేను యోగా దినోత్సవం రోజున ఏపిలో పర్యటిస్తాను అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## అమరావతికి అండ

>> ఏపీ సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కప్పి సత్కరించారు. అమరావతి నగర నేపథ్యం ఉన్నకలంకారీ జ్ఞాపికను అందజేసారు. ఈ సభా వేదికపై మంత్రులు పి,నారాయణ, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, కేంద్రమంత్రులు కె.రామ్మోహననాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్.శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ(సుజన) చౌదరి, తెనాలి శ్రావణ్‌కుమార్,వేదికపైకి వచ్చే ముందు మండలి బుద్ధప్రసాద్ తదితరులతో ప్రధాని కరచాలనం చేసారు.అమరావతి పునర్ నిర్మాణ పనులు అనంతరం ఆయన విజయవాడ విమానాశ్రయం చేరుకున్నారు.ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళారు.ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనకు స్వయంగా వీడ్కోలు తెలిపారు. ఇక ప్రధాని సభకు భారీగా జనం తరలివచ్చారు.ప్రత్యేకంగా అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలు ఈ సభలో అత్యంత ఉత్సాహంగా కన్పించారు .ప్రదాని, సీఎం,డీసీఎంలు ప్రసంగించే సందర్భంలో వారు జయహో అమరావతి అంటూ బిగ్గరగా నినాదాలు చేసారు. ప్రధాని రాక సందర్భంగా జాతీయరహదారిపై వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిం చారు. విజయవాడ మహానగరంలో వాహనాలు అడుగుపెట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.నేరుగా అమరా వతి చేరుకోవడానికి బైపాస్‌పై వాహనాలకు అనుమతినిచ్చారు.



శుక్రవారం అమరావతి పనుల పునఃప్రారంభానికి హాజరైన అశేష జనవాహిని

## చరిత్రలో నిలిచిపోయే రోజు

>> ఆకాంక్షలకు ప్రతి రూపం ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారు.అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే....తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసింది. నాటి ప్రభుత్వ దమనకాండ పై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారు.ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయి. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుంది. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించాం. నేడు మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులను రీ స్టార్ట్ చేస్తున్నాం.రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తాం. 2015లో ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం...రేపు మీరే మళ్లీ ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాం.ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నా వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు.మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వరల్డ్ క్లాస్ క్యాపిటల్ : బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ గారు పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం.ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం. ప్రపంచస్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్ గా ఉండబోతోంది.మోదీ గారు సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం.అన్నీ వయాడక్ట్ పద్ధతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధానిఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం. బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం.అభివృద్ధి వికేంద్రీకరణ మన సిద్ధాంతం. రాజధాని మాత్రమే కాదు26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం. 201419 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు.

**ప్రధాని మోదీకి అండగా ఉంటాం:** సీఎం చంద్రబాబు తన ప్రసంగం ప్రారంభంలోనే ఉగ్రవాదం గురించి ప్రస్తావించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం..' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటామ్ అని స్పష్టం చేశారు.

**రైట్ లీడర్ ఫర్ ది నేషన్:** నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రైట్ టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోంది అని అన్నారు.



ప్రధానికి వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## ప్రధాని మోడీకి ఘనస్వాగతం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా వెలగపూడి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హెలీప్యాడ్ వద్ద గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,స్వాగతం పలికారు.అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో సభా వేదిక వద్దకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేరుకున్నారు.సభావేదికపై వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి అపూర్వస్వాగతం లభించింది.సభావేదిక వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ' మంత్రులు నారా లోకేష్ , నారాయణ సత్యకుమార్ కొల్లు రవీంద్ర గారు, నాదెండ్ల మనోహర్ కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడుశ్రీనివాసవర్మ , పెమ్మసాని చంద్రశేఖర్ కూటమి ఎమ్మెల్యేలు, నేతలు. స్వాగతం పలికారు. అంతకు ముందు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు.

## కేంద్రం సాయం మరువలేనిది: సీఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి మన:పూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారంచేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి - డీ.సీఎం పవన్‌కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున:ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

## మోడీతో పెట్టుకుంటే మ్యాప్‌లో పాకిస్థాన్ కనుమరుగు

>> కోసం దశాబ్ధాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.

**జెట్ స్పీడ్‌తో అభివృద్ధి వికేంద్రీకరణ:** ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి.ఇక మనకు తిరుగులేదు.అమరావతి అన్‌స్టాపబుల్ అభివృద్ధి వికేంద్రీకరణ జెట్‌స్పీడ్‌తో జరగబోతుంది.అమరావతి,పోలవరం,విశాఖ స్టీల్ ప్లాంట్,భోగాపురం ఎయిర్ పోర్ట్ ,ప్రకాశం జిల్లాలో సిబిజి ప్లాంట్ స..ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం అందిస్తున్నారు.మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి.2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేశారు.ఎక్కడినుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి,చంద్రబాబుకి సంక్షోబాలు కొత్త కాదు..ఒక పక్క సంక్షేమం..మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు.అందరూ ఆమోదం తెలిపిన తర్వాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు.రైతుల త్యాగాలతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేశాం.రాయలసీమను ఎలక్ట్రానిక్స్,ఆటోమొబైల్ హబ్‌గా తయారు చేశాం.గోదావరి జిల్లాల్లో అక్వాను ప్రోత్సహించాం,ఉత్తరాంధ్రలో ఫార్మా,ఐటి కంపెనీలను తీసుకొచ్చాం .

**ఇప్పుడు ఏపిలో డబుల్ ఇంజన్ సర్కార్:** ప్రధాని నరేంద్రమోడీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా,అమరావతి అన్నా ఎంతో ప్రేమ.ఇప్పుడు ఆయన ఢిల్లీలో ఎంత బిజీగా ఉన్నారో మనందరికీ తెలుసు,అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు.2024ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94శాతం సీట్లు ఇచ్చారు.మన ప్రధాని ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు.గతంలో విశాఖపట్నం వచ్చి రైలే వ్జోన్,ఎన్టీపిసీ గ్రీన్,నక్కపల్లి బల్ క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు.విశాఖ ఉక్కును కాపాడారు.ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోఇప్పుడు డబుల్‌ఇంజన్ సర్కార్ ఉంది.రెండూ పవర్ ఫుల్ ఇంజన్లు ఒక్క పక్క పవర్‌ఫుల్ ఇంజన్ నమో,మరోపక్క మన చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండి ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు,పవనన్న ఇక మనకు తిరుగులేదు.

**20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు:** ప్రజాప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లోనే 8లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం.16347పోస్టులతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం.185000కోట్లు పెట్టుబడి,57వేల మందికి ఉద్యోగాలు కలి ్పంచే ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 136000కోట్లు పెట్టుబడి, 55వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లికి రాబోతుంది.97000కోట్లు పెట్టుబడి,3వేల మందికి ఉద్యోగాలు కలి ్పంచే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది.తిరుపత్తి జిల్లాకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్,కర్నూలు,కడప,అనంతపురం కు రెన్యూవబుల్ ఎనర్జీ ప్రకాశం కు రిలయన్స్ సిబిజి ఉత్తరాంధ్రకు ఫార్మా,ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం.5ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

>>దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

**ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక రోజు :** 1990 దశకంలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు., ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం'ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకమ్ అని ముఖ్యమంత్రి అన్నారు. 'క్వాంటమ్ కంప్యూటింగ్ భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు.

**క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు :** భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం,




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సన్ టూబ్రో సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయు కుదుర్చుకున్న దృశ్యం

మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. దివీఐవి నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నమన్నారు.

## కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> ఎసిపి ప్రత్యేక న్యాయస్థానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన్ను శుక్రవారం నుండి ఈ నెల 8వ తేదీ వరకు సిట్ కస్టడీకి అప్పగించింది. రోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6గంటల మధ్య విచారించాలని పేర్కొంది. మద్యం సరఫరా కంపెనీలు,డిస్టిలరీల నుంచి కెసిరెడ్డి ప్రతి నెల రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలు చేసి,ఆ సొమ్మంతా నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి చేర్చేవారని సిట్ దర్యాప్తులో గుర్తించింది.

## మీ సలహాలు ఆనందకర సేవలకు దోహదం

>> ఎంచుకోవాలి. సేవలకు సంబంధించి భక్తులు అభిప్రాయాలను ఉత్తమం/సగటు, మకరింత మెరుగుదల అవసరం లేదా బాగాలేదు అనే వాటిపై తమ రేట్‌చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రా యాన్ని గరిష్టంగా 600 అక్షరాల పరిమితిలో టైప్‌చేయవచ్చు.వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రా యం పూర్తిచేసిన వెంటనే "మీ అభిప్రాయం విజయవంతంగా నమోదు చేయబడింది,మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు"అనే ధృవీకరణ సందేశం ఆ మొబైల్‌నంబర్‌కు వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోనికి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.

## కాందహార్ హైజాకర్ ఇంట్లో ఎన్ఐఎ సోదాలు

**శ్రీనగర్, మే 2:** పహల్గాం దాడి అనంతరం కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశాయి. ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించారు. ఈనేపథ్యంలో అతని నివాసంలో శుక్రవారం భద్రతా దళాలు సోదాలు చేపట్టాయి. కీలక ఆధారాల కోసం ఈ సోదాలు చేపట్టారు. ఈ ఉగ్రదాడికి కర్మ, కర్త, క్రియ అంతా పాకిస్థానేనని ఇప్పటికే ఎన్ఐఏ తన ప్రాథమిక దర్యాప్తులో స్పష్టం చేసింది. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో పాక్ ఈ దాడి చేయించిందని పేర్కొంది. అదీకాక అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్ ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంటున్నాడు.అతడికి, ఈ దాడికి ఏమైనా సంబంధాలుండే అవకాశ ముందని ఎన్ఐఏ భావిస్తోంది. అందులోభాగంగా అతడి ఇంటిలో ఈ తనిఖీలు చేపట్టింది.

## ఎస్సీ హోదా కోల్పోతారు

>> ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎ.రామిరెడ్డి మరో ఐదుగురిపై ఎస్సీ ఎస్టీ చట్టంతో పాటు ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ,ఎస్టీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసును కొట్టేయాలంటూ నిందితులు 2022లో హైకోర్టులో పిటీషన్ వేశారు. ఫిర్యాదులోనే పేర్కొన్నారు. తాజాగా జరిగిన విచారణలో పిటీషనర్ల తరపు న్యాయవాది జేవీ ఫణిదత్ వాదనలు వినిపించారు. ఫిర్యాదుదారు పదేళ్ళుగా ఫాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఫిర్యాదులోనే పేర్కొన్నారు. క్రైస్తవంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ,ఎస్టీ చట్టం వర్తించదు. రాజ్యాంగం(షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్-1950 ప్రకారం హిందూ మతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించిన వారిని ఎస్సీ,ఎస్టీ చట్టం క్రింద రక్షణ ఉండదని సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చింది. వీటిని పరిగణలోకి తీసుకొని కేసును కొట్టేయండి అని కోరారు. పాస్టర్ ఆనంద్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిర్యాదిదారుడు ఎస్సీ అని తహశీల్దార్ ధృవపత్రం ఇచ్చారని గుర్తు చేశారు. పిటీషనర్ల తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి ఎస్సీ,ఎస్టీ చట్టం క్ర ఇంద ఫిర్యాదుదారుడు రక్షణ పొందలేడని నిందితులపై ఐపీసీ కింద నమోదు చేసి సెక్షన్లు చెల్లుబాటు కావని తీర్పులో పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 03-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి ఉ.7.54
పునర్వసు మ.12.39
వర్జ్యం రా.8.45-10.22
దు.తె.5.42-ఉ.7.21
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలి గిస్తుంది. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు.

**వృషభం :** వ్యవహారాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో మరింత ప్రోత్సాహం పొందుతారు.

**కర్కాటకం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు.

**సింహం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో తొందరపాట వద్దు..

**తుల :** ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** వ్యవహారాలలో స్వల్ప అవాంతరాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు. వస్తుకొనుగోలు.

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో చిన్న చికాకులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కర్నూలు - గుంటూరు హైవేపై రోడ్డు ప్రమాదం

## శ్రీశైలం నుంచి ఆదోని వెళ్తూ చెట్టును ఢీకొన్న బొలెరో వాహనం - నలుగురు వ్యక్తులు మృతి!

## గాయపడిన క్షత్రగాత్రులను ఆత్మకూరు వైద్యశాలకు తరలించిన పోలీసులు

**ఆత్మకూరు,మే02,ప్రభాతవార్త:** కుటుంబంతో కలసి శ్రీశైలం పుణ్యక్షేత్రంలో వెలసిన మల్లికార్జున బ్రహ్మారాంభిక స్వామి ఆశీస్సుల కోసం ఆదోని పట్టణం నుంచి గురువారం శ్రీశైలానికి బయలు దేరి వెళ్లారు. దర్శనం చేసుకోని తిరుగు ప్రయాణంలో శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం చెరువు కట్ట సమీపంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఘోరా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో ప్రవేట్ వాహనాలలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. మృతులలో చంద్రమ్మ (35) శశికళ(40), గిడ్డయ్య(42), లక్ష్మి(28)లు మృతి చెందారు. రామాంజి అనే వ్యక్తి పరిస్థితి తీవ్రమైన గాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన చికిత్స కోసం తరలించారు. చిన్నపిల్లలు, వృద్దులు, మహిళలు, పెద్దలు అందరికి తలకు, మోచేతులకు, కాళ్ళకు, మెడ, వీపుపై బలమైన గాయాలు కావడం జరిగింది. చికిత్స తీసుకుంటునగానే మరోకరు మృతి చెందారు. 16మందికి పైగా క్షతగాత్రులు తీవ్రమైన గాయాలు, రక్తం అధికంగా పోవడంతో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుంది. నల్లమల అటవీ ప్రాంతంలోని ఘాట్ రోడ్డులో తీవ్రమైన ఘోర రోడ్డు ప్రమాదం జరగడం ఇదే మొదటి సారి. ఉరుములు, మెరుపులతో గాలివాన భీభత్సవం రావడంతో స్పీడ్‌గా వస్తున్న బొలెరా వాహనం ఆకశ్మికంగా అతి వేగంతో వెళ్లి చెట్టుకు ఢీకొన్నడంతో బొలెరో వాహనంలో ఉన్న కుటుంబ సభ్యులు అందరు వాహనం తిరిగి పడడంతో నలుగురు ప్రాణాలు అక్కడే పోయాయి. వాహనదారులు ప్రాణాంతకమైన మలుపులను దృష్టిలో ఉంచుకోని నల్లమల అటవీ ప్రాంతంలో ప్రయాణం నెమ్మదిగా కొనసాగించాలని పోలీసులు వాహనదారులకు సూచిస్తున్నారు. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోరా రోడ్డు ప్రమాదంలో పోయిన ప్రాణాలు తిరగి రావని కుటుంబం అంతా కలసికట్టుగా దైవ దర్శనంకు వెళ్లి కొందరు తిరిగిరాని లోకంకు వెళ్లడం వంటి సంఘటనలు ఎదురవుతే ఆ కుటుంబం అంతా కన్నీమునీరు కావాల్సిందేనని పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంపై ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దిగ్బ్రాంతి... మండల పరిధిలని ఎస్‌ఎన్‌తాండ - బైర్లూటి మద్యలో గల సిద్దాపురం చెరువు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనపై శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.

ఆదోనికి చెందిన భక్తులు శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరగడం మరవలేనిది అన్నారు. నలుగురు మృతి చెందడంతో మరో 14మంది గాయాపడడం పట్ల విచారణ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులు తెలిపారు. ప్రమాద బాదితులను ఆదుకుంటామని ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలియజేశారు.



గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గంలో తాజాగా అందుబాటులో వచ్చిన పాణ్యం-బుగ్గానిపల్లె డబ్లింగ్ రైలు మార్గం

# సీమలో రూ.477 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు

**గుంతకల్లు రైల్వే,మే 2,ప్రభాతవార్త** రాష్ట్రంలో రూ.477కోట్ల వ్యయంతో భారీ రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పచ్చజెండా ఊపారు. వీటిలో ఒకటి ప్రారంభోత్సవం కాగా, మరొకటి శంకుస్థాపనలు,రాయలసీమలోని పడమటి గుంతకల్లు నుంచి మల్లప్ప గేట్ వరకు రూ.293కోట్ల అంచనా వ్యయంతో కొత్తగా నిర్మించనున్న 10కి.మీల రైలు ఓవర్ రైలు(ఆర్ఓఆర్) నూతన రైలు మార్గాన్ని ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. అలాగే గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గంలో భాగంగా పాణ్యం-క్రిష్ణమ్మ కోన-బుగ్గానిపల్లె సిమెంట్ నగర్‌ల మధ్య రూ.184కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 19కి.మీ డబ్లింగ్ రైలు మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్,సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి, గన్నవరం నుండి గరివిడికి 18 మంది ప్రొఫెసర్లు బదలీ

**గరివిడి ( విజయనగరం జిల్లా ) మే,2 ప్రభాతవార్త:** వాత్త నెలలో వి సి ఐ ఇన్స్ పెక్షన్ జరగనుండటం తో గరివిడి పశు వైద్య కళాశాలకు తిరుపతి, గన్నవరం పశు వైద్య కళాశాలల నుండి 18 మంది ప్రొఫెసర్ లను హడావిడిగా బదిలీ చేశారు. ఈ నెల రెండోవారం,లేదా మూడో వారం లో గరివిడి పశు వైద్య కళాశాల ను పరిశీలించేందుకు న్యూ ఢిల్లీ కి చెందిన వేటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం రానున్న నేపథ్యంలో తిరుపతి, గన్నవరం నుండి ఇక్కడి కి 18 మంది ప్రొఫెసర్ లను తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ వీర బ్రహ్మయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతం లో విసిఐ ఇన్స్ పెక్షన్ సమయంలో హడావిడి గా తిరుపతి, గన్నవరం నుండి గరివిడి పశువైద్య కళాశాలకు డెప్యుటేషన్ పై గరివిడి పశు వైద్య కళాశాల కు చెందిన 20 మంది ప్రొఫెసర్ లనుబదిలీ చేసిన అధికారులు మళ్ళీ అదే బృందం పరిశీలనకు రానుండటంతో మళ్ళీ బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా గతంలో వి సి ఐ పరిశీలన అనంతరం వెంటనే అదే ప్రొఫెసర్లు ని గరివిడి నుండి డెప్యూటేషన్ పై తిరుపతి, గన్నవరం కళాశాలకు బదిలీ చేశారు. కాగా 18 మంది ప్రొఫెసర్లులో విశాఖపట్నం, వెన్నెల వలస,వెంకట మంగన్న గూడెం,రామచంద్రాపురం ,విశాఖపట్నం లో గల కళాశాలల నుండి 6 గురు ఆచార్యులు ఉన్నారు.వి సి ఐ పరిశీలన కే ఆచార్యులను పరిమితం చేయడం వలన ఇక్కడ విద్యార్థులు కి విద్యా బోధనలో ఇబ్బంది కర పరిస్థితులు ఉత్పన్నమవు తున్నాయి. శాశ్వత పరిష్కారం లభించక పోవడం వలన ఇక్కడ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి. యూనివర్సిటీ ఉన్నతాధికారులు, పాలకులు గరివిడి పశువైద్య కళాశాలలో బోధకులు పై దృష్టి పెట్టి శాశ్వతంగా కొనసాగేందుకు తగిన ఆదేశాలు జారీచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆ దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విద్యార్థులు ఆశిస్తూ ఉన్నారు.

# మోడీని ఆశ్చర్యానికి గురిచేసిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మహా నగర నిర్మాణ పనుల ప్రారంభానికి వచ్చిన ప్రధాని నరేంద్రదామోదరదాస్ మోడీని ఆచ్చెరువుకు గురి చేసారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,ఈ సభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ తరువాత కీలక ప్రసంగాన్ని మానవ వనరుల శాఖా మంత్రి ప్రధాని ప్రస్తావన వచ్చినప్పుడల్లా " నమో" అంటూ మాట్లాడారు.ఆయన నరేంద్ర మోడీ పేరును పొట్టిపేరుగా చేసి మాట్లాడి తన ఉపన్యాసాన్ని రక్తి కట్టిస్తే,పెద్దగా వెలుగులోకి రాని ప్రధాని మరో పేరును పవన్ వెల్లడించారు.ప్రతి అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేసే అలవాటున్న పవన్ మోడీ రాజకీయాల్లో క్రియాశీలక కాక ముందు ఆయన కొంత కాలం హిమాలయాల్లో సన్యాస (ఏకాంత)జీవనం గడిపిన విషయాన్ని ప్రస్తావించారు.అప్పట్లో ఆయనను మిత్రులు ' అనివాస్" అని ముచ్చటగా పిలిచే వారు, ఎందుకంటే ఆయనకు సొంత ఇళ్ళు ఉండేది కాదు.తరువాత ఆయన మళ్ళీ ఆర్ఎస్ఎస్‌లో కీలకం కావడం అటునుంచి రాజకీయాల్లో రావడం,ఎంఎల్ఏ కాకుండా నేరుగా గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు.అనంతర పరిణామాల్లో ప్రధాని అయ్యారు.అనివాస్‌గా మోడీకి ఇళ్ళు లేక పోతే కలిగే ఇబ్బంది తెలుసునని అందుకే దేశవ్యాప్తంగా లక్షల్లో ఇళ్ళు ఇస్తున్నారని పవన్ ప్రస్తావించారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## - లారీ ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి



మృతుని ఫైల్‌ఫొటో

**కోవూరు,(నెల్లూరు) మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు నుంచి కావలి వైపు వెళ్తున్న ఓ లారీ అదే మార్గంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న కాకుమూడి వెంకటరమణయ్యను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రగాయాలపాలైన రమణయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కోవూరు హెడ్ కానిస్టేబుల్ రషీద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంకటరమణయ్య బోర్లు వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నెల్లూరుకు వెళ్లి తిరిగి మానేగుంటపాడుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొడవలూరు మండలం మానేగుంటపాడు గ్రామం, దళితవాడకు చెందిన కాకుమూడి వెంకటరమణయ్య బోరు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడికక్కడే లారీని వదిలేసి పరారీ అయ్యాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం టిఫిన్ చేసి ఇంటి నుంచి బయలుదేరిన భర్త కాసేపటికే మృతి చెందడం పట్ల ఆ కుటుంబంలో తీరని విషాదం చోటు చేసుకుంది. ఆస్పత్రి వద్ద వారు పెట్టే రోధనలు చుట్టుపక్కల వారిని కలిచివేశాయి.

# కరువు నేలలో కృషి చేసిన ఇద్దరు విశిష్ట వ్యక్తులు

## - ఒకరు విన్సెంట్ ఫెర్రర్.. మరొకరు పుట్టపర్తి సత్య సాయిబాబా

**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో :** కరువు నేల ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలబడి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు ఇద్దరు. వారిద్దరిని దేవుళ్ళుగా ప్రజలు కొలుచుకుంటున్నారు. గుడిలో దేవుడి కంటే ఎప్పుడూ మన మధ్య ఉంటూ మనకోసం విదేశాల్లో విరాళాలు తీసుకొచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. వాళ్ళిద్దరూ ప్రస్తుతం మన మధ్య లేకపోయినా వారు బతికున్నప్పుడు చేసిన అభివృద్ధి, సేవ కార్యక్రమాలు సంస్థల రూపంలో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఆ ఇద్దరు దేవుళ్ళు ఎవరో కాదు ఒకరు భగవాన్ సత్యసాయి బాబా అయితే మరొకరు ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. స్పెయిన్ దేశంలో పుట్టి ఏదో సేవ చేయాలని ఒక లక్ష్యంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇండియాకు వచ్చి వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేసి చరిత్ర సృష్టించారు. మన భారతదేశ ప్రభుత్వం అందించే అత్యుత్తమ పురస్కారం భారతరత్న. ఇలాంటి పురస్కారాన్ని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు చెందిన ఆర్టిటికి అందించిందంటే ఆ సంస్థకు ఎంత పేరు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. ఆర్‌డిటి సంస్థను అనంతపురంతోపాటు తెలుగు రాష్ట్రాలకు విస్తరింపచేసిన ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 2009 జూన్ 19వ తేదీన చనిపోయారు. ఆయన మరణానంతరం కూడా ఒక సంస్థలా ముందుకు వెళ్తోంది. మిన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్, ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ ఇతర డైరెక్టర్లు, సిబ్బంది ఆర్‌డిటి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తున్నారు. అదేవిధంగా భగవాన్ సత్యసాయిబాబా అనంతపురం జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దారు. అన్ని కులాలు, అన్ని మతాలు ఒక్కటే అని చాటి చెప్పడంతోపాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు భగవాన్ సత్యసాయిబాబా చేసిన సేవలు ఎన్నో ఉన్నాయి. దేశ, విదేశాల్లోని ఎందరో భక్తులు, సంస్థలు ఇచ్చిన కోట్లాది రూపాయల విరాళాలతో శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టారు. సాగునీళ్ళు దేవుడెరుగు గుక్కెడు మంచినీటి కోసం కూడా ప్రజలు తహతహలాడుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీర్చేందుకు వందల కోట్ల రూపాయలతో శ్రీసత్యసాయి మంచినీటి పథకాన్ని చేపట్టి అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఆయన ఉన్నా లేకపోయినా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య రంగాల్లోను, ఇతర సేవా కార్యక్రమాలు కొనసాగే విధంగా భగవాన్ సత్య సాయి బాబా అన్ని వనరులు పకడ్బందీగా సమకూర్చారు. 2011 సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన సత్యసాయిబాబా మన నుంచి దూరమయ్యారు. సత్యసాయిబాబా సేవలు, ఆధ్యాత్మిక, నైతిక విలువలు పెంపొందించే బోధనలు, సేవలు చూసే విదేశాల నుంచి భక్తులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి చూసిన తర్వాతే అంతర్గతంగా విరాళాలు ఇచ్చేవారు అని చెబుతుంటారు. అయితే ఆ విరాళాల గురించి శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఎంత గోప్యత పాటించేవారు.. ఏడాదికి ఒక సారి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి కార్యక్రమాలను ఖర్చులు, నిధులు వివరాలను బహిర్గతం చేస్తూ వస్తున్నారు. అదేవిధంగా విన్సెంట్ ఫెర్రర్, ఇతర ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు అనంతపురం జిల్లా కరువు పరిస్థితులను, పేదరికాన్ని, వెనుకబడి తనాన్ని, ఇతర పరిస్థితులను నివేదికల ద్వారా విదేశీ సంస్థలకు, దాతలకు పంపుతూ వచ్చారు. ఆ మేరకు స్పెయిన్ తదితర దేశాల నుంచి ఇక్కడ పరిస్థితులు చూసేందుకు తరచూ వచ్చేవారు. వాళ్లు ఇక్కడ పరిస్థితులను కల్లారా చూసి నివేదికరిస్తూ వచ్చారు. అలాంటి విదేశ ప్రతినిధులకు అర్థమయ్యే విధంగా పరిస్థితులను వివరించేందుకు స్పెయిన్ భాషను మనవాళ్లకు నేర్పించే కోర్సులు కూడా ప్రవేశపెట్టారన్నారు. ఆ విధంగా ఆర్డీటి సంస్థ ఎంతో కృషి చేసి విదేశీ నిధులు ప్రతియేటా వచ్చే విధంగా దారులు కల్పించింది. అయితే గత రెండేళ్ల నుంచి విదేశాల నుంచి ఆర్‌డిటికి నిధులు రావడం కష్టంగా మారింది. ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు విరాళాలు వచ్చే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిలుపుదల చేసింది. ఈ విషయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఆర్డిటికీ అండగా నిలబడ్డారు. ఈ విషయంలో బిజెపికి చెందిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ చొరవ తీసుకొని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి పరిస్థితి గురించి ఆర్డిటిని ప్రత్యేక దృష్టితో చూసి ఆదుకోవాలని విన్నవించారు.

# శేషాచలం అడవిలో చెలరేగిన మంటలు !

## - ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో కదిలిన రెండుజిల్లాల అధికారులు

**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండలు విస్తరించిన చిత్తూరు,కడపజిల్లాల పరిధిలోని అన్నమయ్య జిల్లా బాలపల్లిఅటవీ రేంజ్‌పరిధిలోని ఓ గ్రామంలోచెలరేగిన మంటలు తిరుమల తుంబురుతీర్థం, పాపవినాశనమ్ అడవికి వ్యాపించాయి. గురువారం సాయంత్రం ఈ మంటలు తుంబురుతీర్థం వద్ద పెద్ద ఎత్తున చెలరేగడంతో దట్టమైన పొగఅలముకుంది. అదే సమయంలో చిరుజల్లులు కురవడంతో మంటలు ఆరిపోయాయి. అయితే రాత్రి మళ్ళీ పాపవినాశనమ్ ప్రాంతంలో మంటలు రేగడంతో అటవీశాఖ ,టిటిడివిజిలెన్స్ సిబ్బంది,అగ్నిమా పకసిబ్బంది చీకట్లోనే అడవిలోకి చేరుకున్నారు. మంటలను అదుపుచేయడం లో గంటలతరబడి శ్రమించారు. అయితే మంటలు అదుపులోకి రాలేదు. అర్ధరాత్రి ఈ మంటలు కుమారధార, పసుపుధాం ప్రాజెక్టలున్న అటవీప్రాంతం వైపు మళ్ళాయి. విషయం తెలుసుకున్న అటవీశాఖమంత్రి, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ స్వయంగా టిటిడి డిఎఫ్ఓ వివేక్‌కు ఫోన్‌చేసి మంటలను పూర్తిగా అదుపుచేయాలని, వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. దీంతో తిరుపతి జిల్లాలోని అటవీశాఖ సిబ్బంది. అన్నమయ్యజిల్లా, చిత్తూరుజిల్లాలోని అటవీశాఖ, అగ్నిమాపక సిబ్బంది రెండువందలమంది వరకు తిరుమల శేషాచలంలోని తుంబురు తీర్థం,

## - మధ్యాహ్నానికి అదుపుచేసిన అటవీశాఖ

పాపవినాశనమ్ అడవిలోకి చేరుకున్నారు. పూర్తిగా పచ్చనిచెట్ల కొమ్మలు, కొమ్మల కారణంగా మంటలు ఎగసిపడ్డాయి. ఇదిలా ఉండగా 2014



ఈతమండలతో మంటలను అదుపుచేశారు. అప్పటికీ అడవంతా దట్టమైన పొగ అలము కుంది. శుక్రవారం మధ్యా హ్ననికి అడవిలో మంట లను అదుపుచేశారు. కొండల్లో లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో అగ్నిమాపక వాహనాలు కూడా చేరుకోలేని పరిస్థితి. టిటిడి అటవీశాఖ అధికారి వివేక్, అన్నమయ్యజిల్లా సబ్ డిఎఫ్ఓ సుబ్బరాజు ఆధ్వర్యంలో స్వయంగా రేంజ్ అధికారులు, సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. ఎండ తీవ్రంగా ఉండటం, ఎండిన ఆకులు, మార్చిలోనూ ఇదే తరహాలో తిరుమల అడవిలో కాకులకొండ, మామండూరు ప్రాంతాల్లో కార్చిచ్చు రగిలి వేలాది ఎకరాలు అటవీప్రాంతం దగ్ధమవడం, ఏకంగా పదిరోజులు ఈ మంటలను అదుపుచేయలేక చివరకు హెలికాప్టర్ల్‌ద్వారా నీటిని స్ప్రేచేసి మంటలు అదుపులోకి తీసుకువచ్చిన విషయం విదితమే.

టిటిడి అటవీపరిధిలో ఫైర్‌వాల్స్ పునరుద్దరణ జరగాలని, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపిస్తే వేగంగా వ్యాప్తికాకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని అటవీశాఖ వన్యప్రేమికులు కోరుతున్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com

శాఖా కార్యాలయం : జి.బి. ప్రైమ్, 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్ 4వ లేన్, గుంటూరు-5220021, లాండ్ మార్క్: హెల్ప్ హాస్పిటల్ ప్రక్కన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.ఎ యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.డి యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం. సి యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానినే" ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరించబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారం కాలమ్ నెం. ఎ యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం విక్రయానికి సంబంధించి M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేదీ (B) | స్వాధీనతా తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | బయానా (RP యొక్క10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్(H) | ఇన్స్‌పెక్షన్ తేదీ మరియు సమయం(I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| NHL/GNTR/0619/708301 & HOU/GNTR/0519/695362 బొడ్డు దేవదానం/జొన్నకూటి శ్రీలత B.O.: గుంటూరు | రూ. 5294925.9 14.06.2022 | భౌతిక స్వాధీనత | ఫ్లాట్ నెం. 301, 2వ అంతస్తు, భగవాన్‌టవర్స్, కొరిటిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, గుంటూరు, ఇండియా. | రూ. 2,881,000 | రూ. 288100 | 22.05. 2025 | రూ.10 వేలు | 14.05.2025 ఉ.11 గం.నుండి సా.5గం. కు | 23.05.2025 మ.02 గం.నుండి మ.03గం.కు | తెలియవు |
| HOU/GNTR/0619/711668 జడ భరత్ పరశురామ్ జడమేరి పాలినా/కృపా డెంటల్ క్లినిక్ B.O.: గుంటూరు | రూ. 4753424.00 11.01.2024 | భౌతిక స్వాధీనత | ప్రైమ్ ఆర్కేడ్, రెండవ అంతస్తు, 302 (3వ బ్లాక్), ప్రైమ్ ఆర్కేడ్, ఇ.నం.496 బ్లాక్ 5, గోరంట్ల గ్రామం, కొరిటిపాడు, నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034, ఇండియా. | రూ. 4613000 | రూ. 461300 | 10.06. 2025 | రూ.10 వేలు | 21.05.2025 ఉ.11 గం.నుండి సా.5గం. కు | 11.06.2025 మ.2 గం.నుండి మ.3గం.కు | తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు ** PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు మేలైన సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లుగానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.

(1). పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. (2). కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తి గల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని పర్యవేక్షించుకొనగలరు. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చేముందు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. (3). సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితో సహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమచేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ బిడ్డరు(లు) యొక్క పేరిట నిర్ధారించబడుతుంది. విక్రయ పరిగణన మొత్తం యొక్క మిగతా 75% మొత్తం కొనుగోలుదారునిచే విక్రయ నిర్ధారణ పత్రం యొక్క ఎక్‌నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమైతే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసీ చట్టం యొక్క ఏర్పాట్లు ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. (4). ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ www.bankeauction.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్/విజయ్ సుంద్రియాల్, మొబైల్ నంబర్: 9703801419/7428193765 టోల్‌ఫ్రీ నెం.- 1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com, PNBHFL యొక్క అధీకృత వ్యక్తి లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము : గుంటూరు, తేది : 03.05.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.



pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ.-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం: ప్లాట్ నం.39-3, 2వ అంతస్తు, ఎం.జి రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు/లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D మరియు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని ఉన్నారు. మరియు క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉందో అది అలా" ప్రాతిపదిక అమ్మివేయబడుతుంది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరించబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేదీ (B) | స్వాధీనతా యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | బయానా (RP యొక్క 10%)(F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్స్‌పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/ 0518/527820 & NHL/VJWD/ 0518/528836 పాండురంగవిటల్ కంబె / కంబె దుర్గా లక్ష్మి, క. పాండురంగవిటల్ గోల్డ్ వర్క్స్ B.O: విజయవాడ | రూ. 41,67,530.85 24.04.2023 తేదీ నాటికి | సింబాలిక్ | ఐటమ్ నం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు, సంగడిగుంట, దూదిపీర్ పంజా వీధి వద్ద ఉన్న ఇ.నం.21-8-44, బ్లాక్ నం.1, O/s వార్డ్ నం.13, కలిగిన TS నం.113, 114 & 115లో 50 చ.గజాలు కొలత భూమిపై ఆస్తి. సరిహద్దులిచే ఈ విధంగా: తూర్పు: ఐ. హరిగోపాల్ యొక్క ప్రహరీగోడ, 2వ ఐటమ్ జాయింట్ ఖాళీ దారి 18-9 అడుగులు, దక్షిణం: ఎం. సునీల మరియు ఇతరుల యొక్క ఆస్తి 24.0 అడుగులు, పడమర: టి. ఉమా మహేశ్వరరావు యొక్క ఆస్తి. ఈ ఐటమ్ యొక్క ప్రహరీగోడ 18-9 అడుగులు, ఉత్తరం: ఎల్. సాంబశివరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి. ఈ ఐటమ్ యొక్క ప్రహరీగోడ 24.06 అడుగులు, ఐటమ్ నం.2: 10.0 చ.గజాల కొలత జాయింట్ ఖాళీ బాట. మొత్తం విస్తీర్ణం యొక్క 221.3/9 చ.గజాలు లోనిది. తూర్పు: మునిసిపల్ రోడ్ 12-0 అడుగులు, దక్షిణం: కె. కోటేశ్వరరావు యొక్క ఆస్తి 112.03 అడుగులు, మళ్లీ తూర్పు: ఎం. సునీల మరియు ఇతరుల ఆస్తి 58.0 అడుగులు, మళ్లీ దక్షిణం: ఐటమ్ నం.1 యొక్క ఆస్తి 12.0 అడుగుల పైన. పడమర: ఐటమ్ నం.1 యొక్క ఆస్తి 67.0 అడుగుల పైన, ఉత్తరం: ఐ. హరిగోపాల్ మరియు ఇతరుల ఆస్తి 61.09 అడుగులు, మళ్లీ పడమర: ఐ. హరిగోపాల్ మరియు ఇతరుల ఆస్తి 3.06 అడుగులు, మళ్లీ ఉత్తరం: పి. శేషగిరి మరియు ఇతరుల ఆస్తి 61.09 అడుగులు. | రూ. 24,87,000 | రూ. 2,48,700 | 19.05.2025 | రూ. 10,000 | 12.05.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. మధ్య | 20.05.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. మధ్య | 'నిల్ / తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతుడైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో అట్టి వాని నిజాలను తామే స్వయంగా తెలుసుకోవలసి ఉంటుంది.

1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. 2) కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని సర్వేక్షించుకొనగలరు. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చేముందు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితోసహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ బిడ్డరు(లు) యొక్క పేరిట నిర్ధారించబడుతుంది. విక్రయ పరిగణన మొత్తం యొక్క మిగతా 75% మొత్తం కొనుగోలుదారునిచే విక్రయ నిర్ధారణ పత్రం యొక్క ఎక్‌నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమైతే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసీ చట్టం యొక్క ఏర్పాట్లు ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ www.bankeauction.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్ / విజయ్ సుంద్రియాల్ / మాధవ్, మొబైల్ నంబర్: 9703801419/7428193765/994856288, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, తేది: 02.05.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Eluru & Secunderabad-II |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Chittoor, Gidaluru, Gunturu & Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 07 | Chittoor, Eluru, Gunturu, Karimnagar, Secunderabad-I, Secunderabad-II & Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 03 | Giddalur, Kadapa & Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 12 | Anantapur, Eluru, Giddaluru, Golconda, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II & Sainikpuri |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 03 | Eluru, Giddalur & Kurnool |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 07 | Chittoor, Eluru, Giddalur, Kadapa, Kurnool, Khammam & Nellore |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 03 | Giddalur, Secunderabad-I & Sainikpuri |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 01 | Nellore |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Golconda & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Secunderabad-I, Secunderabad-II Vijayawada & Mahabubnagar |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 02 | Golconda & Sainikpuri |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Guntur, Kurnool, Nellore & Vijayawada |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 01 | Vijayawada |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**: For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **16 May 2025 (1800hours).** Any application received after **16 May 2025** will not be accepted. **Online applications will not be accepted. (4)** Interview Date, Timing & Venue : Date & Time of interview will be intimated to all Accepted applicant through email. (5) Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW.**

వార్త

ధనం లేకపోయినప్పటికీ ఏవో కోర్కెలు కలవాడు, సమర్థత లేనప్పటికీ కోపించేవాడు వీరిరువురూ తమను తామే నాశనం చేసుకుంటారు.

-జి.ఇలియట్

# పునరంకితం

ఆరు కోట్ల ఆంధ్రుల కలలు సహకారమైన వేళ అమరావతికి మంచి రోజులు వచ్చాయి. ఆ ప్రాంత రైతులు ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్నారు. ముక్కారు పంటలు పండే సుభిక్షమైన నేల ఎన్నో వాణిజ్య పంటలు పండుతూ పదేళ్ల క్రితం వరకు రైతుకు మంచి ఆదాయం తెచ్చిపెట్టింది. నవ్యాంధ్రను స్వర్ణాంధ్ర సంకల్పంతో 9ఏళ్లనాడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని మోడీ చేత శంకుస్థాపన చేయించారు. ఆ రోజు ప్రధాని దేశంలోని అన్ని నదుల నుండి పవిత్ర జలాలు, సుక్షేత్రాల మట్టినీ తీసుకొచ్చి సంకల్ప బలాన్ని అందించారు. ఎన్నో శుభసంకల్ప ప్రమాణాలతో నేల నింగీతుళ్ళిపడేలా కార్యక్రమాన్ని నిర్వహించినా, ఆ తర్వాత వచ్చిన పాలకులు మూడు రాజధానుల ప్రతిపాదన చేసి అమరావతి రైతురంగాన్నిఆందోళనలో ముంచారు. ఇటురైతుకు పంటలు పండించుకునే అవకాశమూ లేదు అలాఅని అంతకుముందు సంకల్పాలను నెరవేర్చనూ లేదు. ఏమైతేనే అమరావతిని అత్యంత వైభవ నగరంగా తీర్చిదిద్దాలన్న తపనతో ఆనాడు ప్రధాని మోడీ వేసిన శంకురాయిని పట్టించుకునేవారు లేకపోయారు. అమరావతి ప్రాంత యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో అమరావతి నిర్మాణం కోసం సుక్షేత్రాలనిచ్చినా తమ త్యాగఫలాన్ని ఊరికేపోరాదని 1631 రోజులు సుదీర్ఘకాలం నిరాహార దీక్షలు చేపట్టారు. ఆంధ్ర దేశప్రజలు అదృష్టం ఏమోకానీ మళ్ళీ అమరావతి కలలు నిజమయ్యే రోజు రానే వచ్చింది. శుక్రవారం సాయంత్రం ప్రధాని మోడీ అమరావతి సంకల్పానికి పునఃప్రతిష్టంగావించారు. అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైనవిగా భావిస్తున్న కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. చారిత్రక పరంపర, ప్రగతి కలిసి ప్రయాణిస్తోందని, అమరావతి స్వప్నం సాకారమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఇకపై కొత్త అమరావతిని, కొత్త ఆంధ్రప్రదేశ్‌ను చూడబోతున్నామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అమరావతి ఒక సమ్మిళిత శక్తిగాఉండడం స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి శుభ సంకేతంగా పేర్కొన్నారు. అమరావతికి ఇక ఎటువంటి ఆటంకం ఉండబోదని కేంద్రం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, వికసిత్ భారత్‌కు అమరావతే గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని ప్రధాని భరోసా ఇచ్చారు.ఇరుగు పొరుగు దాయాది దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న తరుణంలో కూడా అమరావతి సంకల్పాన్ని ప్రధాని పక్కన పెట్టలేదు. దేశ పురోగతి అనగానే అన్ని రంగాల అభివృద్ధిగా నమ్మే ప్రధాని మోడీ ఈ ఉదయం కేరళ రాష్ట్రంలోని విలింజమ్ ఎయిర్పోర్ట్‌ను ప్రారంభించారు. దాదాపు రూ.1.07 లక్షల కోట్ల పనులకు శుక్రవారం ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వాటిలో ఒక్క అమరావతిలోనే ప్రధాన రూ.49,040 కోట్ల విలువైన పనులకు ప్రారంభం శంకుస్థాపనలు చేశారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి టెస్టింగ్ రేంజ్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. సభావేదికపై నుంచి ఒకేసారి వర్చువల్ విధానంలో బటన్‌నొక్కి ప్రారంభించారు. జాతీయ రహదారులు రైల్వే విస్తరణ పనులు రూ.57వేల 962కోట్లతో చేపట్టారు. వీటిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం న్యాయమూర్తుల,పరిపాలన భవనాలు నిర్మిస్తారు. అంతే కాక 5200కుటుంబాలకు నివాస భవనాలు కూడా నిర్మించే ప్రతిపాదన ఉంది. వాటి నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాలు అన్నీ ఒకేసారి ఒకే వేగంతో పూర్తవుతాయని జనం విశ్వసిస్తున్నారు. తొలిసారి గతంలో 2015 అక్టోబర్ రెండో తేదీన ఉద్దండరాయునిపాలెంలో అమరావతి రాజధాని పనుల నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈసారి వెలగపూడిలో ఈ కార్యక్రమం చేపట్టటం విశేషం. ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మించాలని సంకల్పం నెరవేరితే ఆంధ్రప్రదేశ్అగ్రభాగాన ఉన్నట్లే. ఇప్పటికే రూ.30వేల కోట్ల పెట్టుబడులను అమరావతి నిర్మాణ కోసం ఆకర్షించారు. అమరావతి పుర్నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ద్వారా రూ.15 వేలకోట్లు ద్వారా అందింది.అప్పట్లో అమరావతి కోసం 58రోజుల్లోనే34,281 ఎకరాల భూసమీకరించారు. ఇవన్నీ ఇలా ఉండగా అమరావతికి అధీకృత గుర్తింపే లేదన్న విపక్ష ఆరోపణలను కొట్టిపారేస్తూ తాజాగా మరో ఆలోచన ఎవరికీ రానీయకుండా ఈసారి పాలకులు పకడ్బందీగా అమరావతిని శాశ్వతం చేస్తోంది. ఇక ఆంధ్రా జనానికి అమరావతిని దూరం చేసే ఏ ప్రయత్నానికి అవకాశం ఉండదు. సాక్షాత్తూ ప్రధాని నీళ్ల నిధులు ఇచ్చి పునఃప్రతిష్ట చేస్తున్న ఈ కార్యక్రమంలో అమరావతికి భూములిచ్చిన ఆయా గ్రామ సీమల రైతాంగం ఆకుపచ్చ కండువాలతో తండోపతండాలుగా వచ్చి సంఘీభావం ప్రకటించారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు వంటి చారిత్రిక రాజవంశాలు పాలించిన ఈ ప్రాంత చరిత్రలో నేటి పాలకుల చిత్తశుద్ధి కూడా చిరస్థాయిగా నిలిచిపోయింది. గుంటూరు కృష్ణా జిల్లాలోని 29 గ్రామాల రైతులు తన సారవంతమైన భూములను రాజధాని నగర నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారు. అది నిజంగా వాళ్ల చేసిన త్యాగమే. 18 ప్రధాన ప్రాజెక్టులకు రెండు రైల్వేలైన్లను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి విధ్వంసం నుంచి విజయాల బాట పడుతోందని ఆనందం వ్యక్తం చేసారు. మూడేళ్ల తర్వాత అమరావతి పూర్తి కాగానే ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ వచ్చి ప్రారంభిస్తారని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోని తొలి ప్రసిద్ధ రాజధానులలో అమరావతిని ఒకటిగా తీర్చిదిద్దాలన్న పాలకుల ఆకాంక్షలు తీరితే ఆంధ్రులను అదృష్టం వరించినట్లే!

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



మార్షల్

# ప్రజావాక్కు



## కుల గణనకు అధినాయక జయహే

కేంద్ర అధినాయకత్వం దేశవ్యాప్త కులగణనకు ఆమోదం తెలిపింది. చాలాఏళ్లుగా బీజేపీ మినహా మిగతా పక్షాలన్నీ కులగణన చేపట్టాలని కోరుతూ వస్తున్నాయి.అయితే అధికార పక్షం అందుకు వ్యతిరేకంకావడంతో అది కార్యరూపందాల్చలేదు.తమ రాష్ట్రవిభాగాలు అందుకు సరేఅన్నా, రాష్ట్రీయ స్వయం సేవక్ కూడా సానుకూలంగా మాట్లాడినా, కేంద్రంలో బీజేపీ అధినాయకత్వం మాత్రం ఇన్నాళ్లు ససేమిరా అంది. ఇప్పుడు అనూహ్యంగా కులగణన చేపట్టాలనికేబినెట్ నిర్ణయంతీసుకోవడంవిశేషం. రాబోయే జనగణన (సెన్సస్,జనాభా లెక్కలు) స్వాతంత్ర్యం అనంతరం జరగబోయే తొలి కులగణనగా ఉండబోతోంది. ఈ నిర్ణయం ద్వారా బీజేపీ, ప్రతీ ఎన్నికల్లో కులగణనకు హామీ ఇస్తున్న ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ చేతి నుండి బలమైన ఎన్నికల ఆయుధాన్ని తీసుకున్నట్టే.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## పెరుగుతున్న కులాల పిచ్చి

నాడు కులాలు తమతమ వృత్తులను బట్టి ఏర్పడ్డాయి. నేడు పరిస్థితులు మారడంతోపాటు ప్రజల మనస్తత్వాలు కూడా మారిపోయాయి.కులాలను స్వీకరించే సాంప్రదాయం మరుగునపడిపోయింది. దాంతో ఆనాటి ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను విశిష్టతలను విస్మరించి ఆధునిక వాదానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారు. నేడు వృత్తుల దృష్ట్యా కులాల ప్రాధాన్యత తగ్గిపోయినా, ఇంకాకులాలను వినియోగించుకోవడం ఆత్మవంచనే అవుతుంది.అలాంటప్పుడు కొందరు ఇంకా ఈ కులాలను పట్టుకొని వేళ్లాడుతున్నారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడం కోసం ఈ కులాలను వజ్రాయుధాలుగా వాడుకుంటున్నారు. కులాలపిచ్చిన రూపుమాపాలంటే, రాజకీయ పార్టీలు కులమతాలను తెరపైకి తీసుకురాకుండా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## చక్కదిద్దాలి

జాతీయ స్థాయిలో సగటున 12 శాతం చిన్నారులు బడి చదువులకు మధ్యలోనే దూరమవుతున్నారు. కారణాలేమిటో పాలకులు గ్రహించి, పరిస్థితులు చక్కదిద్దాలి. చదువులకు దూరమవుతున్న చిన్నారులు పాఠశాలకు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

-మా. శ్రీ.రాజు, పాల్వంచ

## అవినీతిని నిరోధించలేమా?

నీతి ఎక్కడున్నదో ఎంత వెదికినా కానరాదు.కాని అవినీతి ఎందెందు వెతికి చూసినా అందందే కలదు. ఈ రోజుల్లో అవినీతి మాత్రమే రాజ్యమేలుతోంది. ప్రభుత్వాధికారులు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసంచేస్తున్నారు. ఇటువంటి అవినీతి తిమింగలాలుఎన్నోవలలో చిక్కుకున్నకొద్దీ మళ్ళీమళ్ళీ దొరకుతున్నాయి. కాళేశ్వరం ఇంజినీర్ఇన్ చీఫ్‌హరిరామ్ అవినీతి బరువు 200 కోట్లని తేలింది. రెండు తెలుగురాష్ట్రాల లోనూ ఈయన ఆస్తులు కూడబెట్టారట. కాళేశ్వరం పాజెక్ట వ్యయంలో దాదాపు ఏభైవేల కోట్లవిలువైన పనులు ఈయన పర్యవేక్షణలోనే జరిగాయని ప్రభుత్వం గుర్తించింది. ఈమెగా ప్రాజెక్ట బీటలు వారిందంటే నాణ్యమైన పని జరగనట్టే కదా. ఇందులో కాంట్రాక్టర్లకు కూడా భాగస్వామ్యం లేనిదే ఇంత అవినీతికి తావుండదు కదా. పూర్వ ప్రధాని రాజీవ్‌గాంధీ ఓ మాటన్నారు.ప్రజల కోసం వినియోగించమని ఇచ్చే రూపాయిలో వారికి చేరేది పది పైసలు మాత్రమేనని అన్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## డాక్టరేట్ ఉద్యోగులు

గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయివరకు,అటెండర్ నుండి ఐఎఎస్ అధికారి వరకు, డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయాశాఖల పరిధిలోశాఖ అభివృద్ధికి సలహా సూచనలు స్వీకరించాలి. జిల్లావ్యాప్తంగా ఉన్న డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి ఆయా శాఖ పరిధిలో ఉన్నసమస్యలుఅధికారులకు తెలియజేసి పరిష్కరించే విధంగానిత్యం నివేదికలు తయారుచేయాలి. జిల్లా స్థాయి పర్యవేక్షణ చేయడానికిగాను వాహన సదుపాయాలు కల్పించాలి. ఆయాశాఖ పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అమలు విధానంపై అవగాహన చైతన్య కార్యక్రమాలను వీరి ద్వారా ప్రజలకు తెలియజేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ఉపాధి దొరకని గ్రామాలు

ఈ మధ్య కాలంలో పురపాలికల్లో ఎక్కువ గ్రామాలు విలీనం కావడంవల్ల ఉపాధిహామీ ఆపురపాలికల చుట్టూ పక్కల గ్రామాలలో ఉండడం లేదు. అయితే పట్టణాలలో కూడా పెద్ద నీటికుం టల ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ సెంటర్స్ ఫామ్ చేసి యువతకు అందులో శిక్షణ ఇస్తూనే రోజు వారి కూలి చెల్లించాలి.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వికలాంగమో వీరస్వర్గమో!

**దేశవ్యాప్తంగా వేలాదిమంది అసువులు బాస్తుండగా, కోట్లాదిమంది అంగవైకల్యంతో జీవనాధారంకోల్పోయి జీవచ్ఛ వాలుగా బతుకీడుస్తున్నారు. చేతికి అందివస్తున్న పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల గర్భశోకం, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారినపిల్లల పరిస్థితి వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆదాయమే లక్ష్యంగా కాకుండామానవతా దృక్పథంతో నడుం కట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపాలి. ప్రమాదాలకు కారకులైన డ్రైవర్ల లైసెన్సులను పాశ్చాత్య దేశాల్లోగా రద్దుచేయాలి. వారు జీవితంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే చట్టాన్నిసవరించాలి. త్రికరణశుద్ధిగా ఆ కోణంలో ప్రయత్నాలు జరగక్కపోతే వాహనాలు మృత్యు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

మానవుడి సుఖానికి, సంతోషానికి, అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలు మృత్యువుమార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాహనాలు తయారు చేస్తున్నారు. భద్రతకు మరెంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. అయినా దేశవ్యాప్తంగా ప్రమాదాలు ఏమాత్రం తగ్గడంలేదు. రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని పరిస్థితులు దాపురించాయి. అభద్రతా భావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు, ఏప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయో, వికలాంగులమవుతామోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు మరింత పటిష్టం చేస్తున్నా, జరిమానాలు భారీగా పెంచుతున్నా, ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ప్రమాదాల్లో మరణించిన వారికి సంబంధించిన సన్నిహితులు, బంధువులు, గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. మొన్న బుధవారం నెల్లూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కారు రోడ్డుపక్కనున్న పూరింట్లోకి దూసుకుపోవడంతో ఐదుగురు మెరికల్లాంటి వైద్యవిద్యార్థులతో పాటు ఆ ఇంట్లో నిద్రిస్తున్న ఒక వృద్ధుడు కూడా మృత్యువాతపడ్డాడు. నెల్లూరుజిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం ఈ విషాద సంఘటన చోటు చేసుకున్నది. ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న ఈ విద్యార్థి బృందం ఒక నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా కారు అదుపుతప్పి పక్కనున్న పూరింట్లోకి దూసుకువెళ్లింది.ఇంట్లో మంచంపై పడుకొని ఉన్న అరవైఐదేళ్ల వృద్ధుడిపైకి కారు దూసుకుపోవడంతో ఆయన అక్కడికక్కడే మరణించాడు. కారులో ఉన్న ఐదుగురు మెడికోలను గ్రామస్తుల సహాయంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఐదుగురు మరణించారు. మొన్న తెలంగాణలో ఒకే రోజు జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో పదకొండు మందికిపైగా మరణించారు. ఇందులో ఇద్దరు నర్సింగ్ విద్యార్థులున్నారు.అంతకు ముందు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అసువులుబాశారు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు ఈ రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది విక లాంగులుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతంనరకం అనుభవిస్తున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు, ఒక రోజుకాదు, రెండు రోజులు కాదు నిత్యం ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఇలా ప్రమాదాలకు గురై అసువుల బాస్తున్న వారిలో అధికశాతం ముప్పై, ముప్పైఐదేండ్ల లోపు యువకులే. దేశవ్యాప్తంగా 2001 నుండి 2020 వరకు తొంభైఆరు లక్షల, అరవై రెండు వేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవై మూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడ్డట్టు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైన వారి సంఖ్యకోట్లలో ఉంది. రోడ్లపై ఏర్పడిన గుంతలు కారణంగా గతనాలుగేళ్లలో దాదాపు ఇరవైతొమ్మిదివేలకుపైగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స

## ఒక్క మాట

అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదులుతున్నవారు వేల సంఖ్యలో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండు వందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యువు మార్గాలై మానవాళిని కబళిస్తుంటే ఈ ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడు న్నదనే ప్రశ్నలకు జవాబు అందరికి తెలిసినా ఆ కోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. సమావేశాలకు, సమీక్షలకు కొదవలేకపోయినా ఆచరణకు వచ్చేసరికి ప్రశ్నార్థకంగా మారిపోతున్నది. రోడ్డు భద్రతా వారోత్సవాలు ఘనంగానే నిర్వహించుకుంటుంటారు. ఒకపక్క ఈ కార్యక్రమాలు జరుగుతుంటేనే మరొక పక్క ప్రమాదాలు యధేచ్ఛగా జరుగుతుంటాయి. చట్టంలో కూడా మార్పులు తీసుకువస్తున్నారు. నిబం ధనలను అతిక్రమించినవారిపై భారీ జరిమానాలు విధిస్తు న్నారు. అంతేకాదు ప్రమాదాలకు గల కారణాలు, కారకులు ఎవరు అనే విషయంలో అధ్యయనం చేసేందుకు నిపుణుల కమిటీని కూడా నియమించారు. ఎంతో మంది నిపుణులుఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్షేత్రస్థాయిలోఅధ్యయనాలు చేసి నివేదిక రూపొందించారు. ఆ నివేదికలను అటకెక్కించారు. ఎవరు ఎలా పోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా ఎన్ని లక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనే విమర్శలను కొట్టివేయలేం. ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టని ప్రభుత్వం నిర్లక్ష్యంగానో, మద్యం మత్తులోనో వాహనాలు నడిపి అమాయకులను బలితీసుకుంటున్నా, జరిమానాలు వసూలు చేయాలని లక్ష్యాలుగా నిర్ణయించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడి, ముబ్బడిగా పెంచడమే నిర్దేశంగా ప్రభుత్వం అడుగులు వేయాలనుకోవడం దురదృష్టకరం. నెలనెలా ఎన్ని కేసులుపెట్టాలో, ఎంత వసూలు చేయాలి? లక్ష్యాలు నిర్ణయిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాలు నింపుకుంటున్నారు. వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా కాలంచెల్లిన వాహనాలకుపర్మిట్లు, లైసెన్సులు ఇష్టానుసారంగా జారీ అవుతున్నాయి. అధిక శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదం వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. ఇక మద్యపానం కూడా ఈ ప్రమాదాలను పెంచుతున్నదనే విషయం జగమెరిగిన సత్యం. కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నది. మద్యాదాయమే మహాప్రసాదం అన్నట్లు పాలకులు జాతీయ రహదారిపైకూడా మద్యం విక్రయకేంద్రాలకు అనుమతులు ఇవ్వడం ఈ ప్రమాదాలకు మరింత ఊతం ఇస్తున్నాయి. మద్యంతో ఆదాయం వస్తుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇదిలావుంటే రోజురోజుకు వాహనాల సంఖ్య పెరిగిపోతున్నది. అందుకు తగినట్లుగా రోడ్లను విస్తరించలేకపోతున్నారు. ఏవో కమిటీలు, సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు అంటూ కాలం గడుపుతున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అంతెందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం మూడు దశాబ్దాల క్రితమే రోడ్ సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేసినా ఆ విభాగానికి నిధులు, విధులు అప్పగించకుండా మూలన కూర్చోబెట్టారు. చివరకు పరిస్థితి ఎలావచ్చిందంటే తమ మాట వినని, తమకు నచ్చని సీనియర్ అధికారులను అక్కడ పనిష్మెంట్ కింద పోస్టింగ్ఇచ్చి పనిలేకుండా కూర్చోబెట్టి నెలనెలా జీతభత్యాలు ఇస్తున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు రోడ్ సేఫ్టీ ఆథారిటీలు ఏర్పడ్డాయి.దీంతో ఆ ఆథారిటీ అలంకరప్రాయంగా నిలిచిపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆదాయం పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధాశక్తులు ప్రమాదాలు నివారించడంలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా నిత్యం రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. దేశవ్యాప్తంగా వేలాదిమంది అసువులు బాస్తుండగా, కోట్లాదిమంది అంగవైకల్యంతో జీవనాధారంకోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకీడుస్తున్నారు. చేతికి అందివస్తున్న పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల గర్భశోకం,తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారినపిల్లల పరిస్థితి వర్ణనాతీతం.ఇప్పటికైనా ఆదాయమే లక్ష్యంగా కాకుండామానవతా దృక్పథంతో నడుం కట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపాలి. ప్రమాదాలకు కారకులైన డ్రైవర్ల లైసెన్సులను పాశ్చాత్య దేశాల్లోగా రద్దుచేయాలి. వారు జీవితంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే చట్టాన్నిసవరించాలి. త్రికరణశుద్ధిగా ఆ కోణంలో ప్రయత్నాలు జరగక్కపోతే వాహనాలు మృత్యు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. వేలాది మంది జీవితాలు అర్థాంతరంగా ముగియక తప్పదు. ●

# పత్రికా మర్యాదలతోనే స్వేచ్ఛకు నెలవు

రామ కిష్టయ్య సంగన భట్ల

జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరుపుకుంటాము. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి 1993లో అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీన పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు. భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణపడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకోవడం తెలిసిందే. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటంలేదు. ప్రకటనలే పత్రికలను గటెక్కిస్తాయనడంలో సందేహంలేదు. వార్తా ప్రచురణ, ప్రసారం లాభదాయకమా కాదా? అన్నది అటుంచితే ఎందుకోకానీ నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయనే అపప్రద ఉంది. అలాంటి వాటికి భావప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్కమాట కూడా రాయలేని నిస్సహాయత నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సివస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరిప్రయోజనాలను ఇంకొకరు కాపాడుకుంటున్నారు. లేదా వారే వీరవుతున్నారు. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకుపోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నాయన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టు కట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనావార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్నగోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమైకూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసంచేస్తున్నారు. నిజమైనవార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ విషయంలో జనం కూడా గందరగోళానికి గురవుతున్నారు.మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్‌కౌన్సిల్ ఏర్పడింది. ఆరోజును జాతీయ పత్రికాదినంగా పాటిస్తూ 1997నుంచి ప్రెస్‌కౌన్సిల్ ప్రతిఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్‌కౌన్సిళ్లు ఉన్నాయి.అయితే భారతదేశకౌన్సిల్‌కు ఉన్న ప్రత్యే కత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించేఅవకాశంలభించడమే. స్వేచ్ఛాయుత,జవాబుదారీమీడియా కోసం జనం పరితపిస్తున్నారు.మీడియా సంస్థలనూ సరైనదారిలో పెట్టే సంకల్పంతో ప్రెస్‌కౌన్సిల్ ముందుకు సాగాలని కోరుకుందాం. ●

# కులగణన బడుగు జనహితమే!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ బిసిల విషయంలో మేమునగం, మాకునగం అనే నినాదంఎండమావిగానే నిలిచింది. ఓబీసీల సంక్షేమం కోసం పాటు పడినపాలకులు బహుఅరుదు. అలాంటి వారిలో వీపీ సింగ్, బిపి. మండల్, కరుణానిధి, కర్పూరి ఠాకూర్, ఆ తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి సరసన నిలుస్తారు. అనేక ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఊదరగొట్టి 50శాతం పైగా ఉన్న బిసి జనాభాకు కులగణన చేయని కారణంగా ఏరంగంలో కూడా న్యాయం జరగలేదు. రాష్ట్రప్రభుత్వం చారిత్రాత్మకంగా తెచ్చిన రిజర్వేషన్ల బిల్లు మోడీ కోర్టులో వేయడం, దేశంలో కులగణన దిశగా 80 కోట్ల ప్రజలు మొగ్గడం, రాహుల్ నాయకత్వంలోనిఇండియా కూటమి దూకుడుగా వ్యవహరించడంవల్ల అపవాదు మూటగట్టుకుంటామనే భయంతో ఎన్డీఏ ప్రభుత్వం కులగణనకు పచ్చజెండా ఊపడం చరిత్రలో లిఖించదగ్గరోజు. దేశంలో రెండు పార్టీలు ఓబీసీలను ఇన్నాళ్లు నయవంచనకు గురిచేసినారనేది బడుగుల ఆర్థిక విధ్వంసానికి కారణమనే భావించాలి. బ్రిటిష్ కాలంలో 1931లో జరిగిన కులగణన దిక్కు అయింది. తర్వాత 1951లో నిర్వహించిన కులగణనను అంటరానిదిగా ముట్టుకోలేదు. ఈరోజు ప్రధానిగా బీసీ మోడీ ఉండడం వల్లనే తన వర్గానికి జరిగిన అన్యాయాన్ని ఆలస్యంగా అయిన గుర్తించడం వల్ల కాంగ్రెస్ ఆశలు ఆవిరి అయ్యే ప్రమాదం ఉంది. అయితే కులగణనతోనే జబ్బలు చేర్చుకుంటే సరిపోదు, సామాజిక న్యాయం జరగాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధి కూడా అవసరం. ఓబీసీల తిరుగుబాటు చవిచూడక ముందే పార్లమెంట్‌లో రిజర్వేషన్ల బిల్లు రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవశ్యకత ఉంది. నాడు బీసీ కమిషన్‌కు 123వ రాజ్యాంగసవరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదింప చేసి రాజ్యాంగ హోదా కల్పించింది. అయితే ఇప్పుడు వచ్చే ముప్పును పసిగట్టి ముందస్తు చర్యలకు అడుగులు వేసిందనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఉమ్మడి పాలనలో గడిచిన 77సంవత్సరాల కాలంలో ఓబీసీల అభివృద్ధికి ఏ ప్రభుత్వం పాటు పడలేదు.నాడు వీపీ సింగ్ ప్రభుత్వం ఉండడం మూలాన 27శాతం విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు నోచుకుంది. నేటికీ మన సమాజంలో అనేక కులాలు ఇంకా పాలితులుగానే ఉండడం మన వెనుకబాటు తనానికి సూచిస్తున్నది. దీంతో రాజ్యాధికారం అనే భావ నను ఏ మాత్రం అనుభవించకుండా ఐదేండ్లకోసారి ఓటేసే ఓటర్లుగా మాత్రమే బతుకుతున్న జనాభాకు కులగణన ఊపిరిపోసింది. స్థానికసంస్థల ఎన్నికలకు బీసీల సామాజిక అంశమేముఖ్య అజెండాగా పోయేందుకు కాంగ్రెస్ పార్టీతోపాటు భారతీయ జనతాపార్టీ, బారాస పార్టీలు కొంగజపం కాకుండా విద్య,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల అమలుకోసం,సమన్యాయం కోసం పార్లమెంటులో రిజర్వేషన్ల బిల్లు ఆమోదించే విధంగా మేల్కొంటే అన్ని పార్టీలు బట్టకడతాయంటే అతిశయోక్తి కాదు. విద్య, ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి అన్నిపార్టీలు ఎలాం టి అరమరికాలు లేకుండా కృషి చేయవలసిన పరిస్థితులు ఏర్పడినాయి.



దేశంలో కులగణన అంశంనాయకులకు నిద్రపోనివ్వడం లేదంటే అతిశయోక్తి కాదు. కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టింది కానీ, లెక్కలు బయటపెట్టలేదు.ఎన్నికల ముందు రాహుల్ హామీ ఇచ్చిన మాదిరిగానే అసెంబ్లీలో తీర్మానం చేసి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కులగణన రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శలకు తావిచ్చింది. అందులో పిహెచ్‌డికి సరిపోయే 53 ప్రశ్నావళికి బడుగులు స్పందించలేదు.తదుపరి అవకాశం ఇచ్చినా ఆదరణకు నోచుకోలేదు.కేంద్రంచేపట్టనున్న కులగణనలో స్పష్టంగా ఒక పేజీకి మించకుండాసామాజిక, విద్య, ఉద్యోగ అంశాలపై దృష్టిసారిస్తే 100శాతం ఫలితాలు రాబట్టవచ్చుననే భావం ఏర్పడింది. ఈనేపథ్యం లో అనేక విషయాలు జవాబు లేని ప్రశ్నలుగా మనముందుంటున్నాయి. కుటుంబాలవారీగా ఆదాయ గణన ఒకశాస్త్రీయ పద్ధతిలో జరగనప్పుడు అర్హత గల పేద కుటుంబాలను ఎలాగుర్తిస్తారు? నిజానికి అందరికి ఆమోదయోగ్యమైన విధంగా దశాబ్దాలుగా శాస్త్రీయంగా పేదలను గుర్తించే అధ్యయనం జరుగలేదు.అలాంటప్పుడు దుడ్డు ఉన్నోడిదే బర్రె అన్నమాదిరిగా ఇలాంటి పథకాలుతప్పుదారి పట్టడం మామూలే. ప్రభుత్వాలకు సైతం అమలు చేయడం సమస్య గా మారుతుంది. ఇంకా చెప్పాలంటే మన దేశంలో వ్యక్తిగతంగా వార్షికాదాయం లెక్కించడం మరిక్లిష్టతరమైనది. పనికి తగ్గ వేతనం లేదు.స్వయం ఉపాధి మీద ఆధారపడి జీవిస్తున్న సగటు ప్రజల వార్షికాదాయం లెక్కించడం సాధ్యమయ్యే పనికాదు. అందుకే కులగణన సమస్యాత్మకంగా మారింది.దేశంలో కులగణనకు తెలంగాణ, బీహార్ ,కర్ణాటక ఆదర్శంగా నిలిచాయని,అందులో కాంగ్రెస్‌పాలిస్తున్న రాష్ట్రాలు ముందడుగు వేయడంతో ఆలస్యంఅమృతం విషం అన్న నానుడి గుర్తుకొచ్చి బీజేపీ నిర్ణయం తీసుకోవడం తప్పలేదు. సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిమితి దాటడానికి రాజమార్గంఏర్పడ్డది. ఏదిఏమైనా రాహుల్ఇచ్చిన కులగణన హామీతో బెంబేలెత్తి పచ్చజెండా ఊపడం ముదావహం. ●

అమరావతి వార్త

## రాష్ట్ర ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చేలా
# రాజధాని

-రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మా సిద్ధాంతం..
-మోదీ నాయకత్వం భారత్ ఆవిష్కృతం... ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది..
-పహల్గాం దాడి ఘటనతో మోదీలో ఆవేదన చూశాను.
-సిఎం చంద్రబాబునాయుడు

గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి

దేశం కోసం ప్రధాని తీసుకునే అన్ని నిర్ణయాలకు మద్దతుగా ఉంటాం. అమరావతి పనుల పునఃప్రారంభానికి ఇక్కడికి వచ్చిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారికి రాష్ట్ర ప్రజల తరుపున స్వాగతం తెలుపుతున్నాను. ముందుగా మీకు ఇక్కడ ఒక విషయం చెప్పాలి. గతంలో ఎప్పుడు మోదీ గారిని కలిసినా చాలా ఆహ్లాదకరంగా భేటీ జరిగేది. కానీ మొన్నటి మా ఢిల్లీ భేటీ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం పహల్గాం దాడి ఘటన. తొలిసారి ఆయనలో అంత బాధ చూశాను. ఉగ్రవాదుల దాడిలో నా దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు అనే ఆవేదన మోదీ గారిలో చూశాను. అందుకే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల తరుపున చెపుతున్నాను...ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి ప్రధాని మోదీ గారు, కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మేం మద్దతుగా ఉంటాం.




**రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి :** 2014లో రాజధాని లేని పరిస్థితుల్లో మనం పాలన ప్రారంభించాం. అమరలింగేశ్వర స్వామి ఆలయం కొలువైన పుణ్యభూమిగా, శాతవాహనుల రాజధానిగా, భౌద్దుల ఆధ్యాత్మిక కేంద్రంగా, కృష్ణమ్మ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఎంపిక చేశాం. అమరావతి కేవలం ఒక నగరం కాదు... 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్. ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, ఆకాంక్షలకు ప్రతి రూపం. ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారు. అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే .తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసింది. నాటి ప్రభుత్వ దమనకాండ పై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారు. ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయి. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుంది. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించాం. నేడు మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులను రీ స్టార్ట్ చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తాం. 2015లో ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు...మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం...రేపు మీరే మళ్లీ ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాం. ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నాం. వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

**వరల్డ్ క్లాస్ క్యాపిటల్ :** బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ గారు పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం. ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం. ప్రపంచ స్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్ గా ఉండబోతోంది. మోదీ గారు సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం. అన్నీ వయాడక్ట్ పద్ధతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధాని. ఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం. బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ మన సిద్ధాంతం రాజధాని మాత్రమే కాదు... 26 జిల్లాల్లో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం.

>> 8



## ప్రధానమంత్రి మోదీచే
# అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం


**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి :** అమరావతి రాజధాని పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పునఃనిర్మాపనులను ప్రారంభించారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయం వెనుక వైపున ఏర్పాటు చేసిన సభా వేదిక నుండి



58 వేల కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన అమరావతి భూమిపై నిలబడి తాను కేవలం ఒక నగరాన్ని మాత్రమే కాకుండా ఒక కల నిజమవుతుందని,ఒక కొత్త అమరావతి ఒక కొత్త ఆంధ్రను చూస్తున్నానని పేర్కొన్నారు. "అమరావతి అనేది సంప్రదాయం మరియు పురోగతి కలిసి నడిచే భూమి, దాని బౌద్ధ వారసత్వం యొక్క శాంతి మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే శక్తి రెండింటినీ స్వీకరిస్తుంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.నేడు అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు జరిగాయని ఈ ప్రాజెక్టులు కేవలం కాంక్రీట్ నిర్మాణాల గురించి మాత్రమే కాదు ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు మరియు భారతదేశం యొక్క అభివృద్ధి దృక్పథానికి బలమైన పునాది అని అన్నారు.ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవాన్ వీరభద్రుడు భగవాన్ అమరలింగేశ్వరుడు మరియు తిరుపతి బాలాజీలను ప్రార్థించారు.అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రధాని మోడి ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.దేవతల రాజధాని అమరావతి పేరు ఆంధ్రప్రదేశ్ రాజధాని కావడం సంతోషదాయకమని పేర్కొన్నారు.భారతదేశం అభివృద్ధి వైపు పయనించే మార్గాన్ని బలోపేతం చేసే ఖిస్వర్ణ ఆంధ్రఖి సృష్టికి సానుకూల సంకేతం అని నొక్కి చెప్పారు. అమరావతి ఖిస్వర్ణ ఆంధ్రఖి దార్శనికతకు శక్తినిస్తుందని, దీనిని పురోగతి మరియు పరివర్తనకు కేంద్రంగా మారుస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. "అమరావతి కేవలం ఒక నగరం కాదు అది ఒక శక్తి, అది ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక రాష్ట్రంగా మార్చే బలం మరియు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చే శక్తి" అని మోదీ తెలుగులో అన్నారు.ఆంధ్రప్రదేశ్ యువత కలలు సాకారం అయ్యే నగరంగా అమరావతిని ఊహించుకుంటూ,రాబోయే సంవత్సరాల్లో,సమాచార సాంకేతికత,కృత్రిమ మేధస్సు, గ్రీన్ ఎనర్జీ,క్లీన్ ఇండస్ట్రీ,విద్య మరియు ఆరోగ్య సంరక్షణలో అమరావతి అగ్రగామి నగరంగా అవతరిస్తుందని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ రంగాలలో వృద్ధిని వేగవంతం చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు.హరిత శక్తి,స్వచ్ఛ పరిశ్రమలు, విద్య,వైద్య కేంద్రంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు సియం కృషి చేస్తున్నారన్నారు.టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు.నేను గుజరాత్ సీఎం అయినప్పుడు హైదరాబాద్ లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో అధికారులను పంపి తెలుసుకున్నానని గుర్తు చేశారు.ఎన్టీఆర్ వికసిత్ ఎపికై కలలు గన్నారని ఆయన కలల్ని నిజం చేయాలని చెప్పారు. వికసిత్ భారత్ కు ఏపీ గ్రోత్ ఇంజిన్ గా ఎదగాలని ప్రధాని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. ఒకప్పుడు ఏపీ తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేదనిఇప్పుడు ఒక్క ఏపీకే రూ.9 వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చామని చెప్పారు. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు,అండర్ పాస్ లు నిర్మించామని అన్నారు.అదే విధంగా ఏపీకి వందే భారత్,అమృత్ భారత్ రైళ్ళు కేటాయించామని తెలిపారు.పలు అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే పేదలు,యువత అభివృద్ధి చెందాలని ప్రధాని మోడి పేర్కొన్నారు.వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారని తెలిపారు. దేశంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ప్రతీ ఎకరానికి నిరుచ్చేందుకు పోలవరం త్వరగా పూర్తయ్యే లా కేంద్రం సాయం అందిస్తుందని తెలిపారుదేశంలో రక్షణ రంగాన్ని ఎంతో బలోపేతం చేస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చెప్పారు.నాగాయలంకలో మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ ఏర్పాటు కావడం రక్షణ రంగం బలోపేతం అవుతుందన్నారు.శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని తెలిపారు.భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడానని చెప్పారు. విశాఖలో ఏక్తా మాల్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వచ్చే జూన్ 21న ఏపీ ప్రజలతో కలిసి యోగా డేలో పాల్గొంటానని మోడి తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా యోగాకు ప్రత్యేక గుర్తింపు ఉందని వచ్చే 50 రోజులు ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలని అన్నారు. ప్రపంచ రికార్డు సృష్టించేలా ఏపీలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని ఇదే వేగం కొనసాగాలని ఆకాంక్షించారు. చివరగా భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.ఈసమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్,నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్,భూపతిరాజు శ్రీనివాస వర్మ,ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రులు నారా లోకేష్,పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, తాడికొండ ఎంఎల్ఎ టి.శ్రావణ్ కుమార్,సిఎస్ కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్త,పలువురు రాష్ట్ర మంత్రులు,ఎంపి,ఎంఎల్సి, ఎంఎల్ఏలు,అధికారులు, రాజధాని సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.










సభావేదిక వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి స్వాగతం పలికిన మంత్రులు నారా లోకేష్ , నారాయణ , సత్యకుమార్ , కొల్లు రవీంద్ర , నాదెండ్ల మనోహర్ గా, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు , శ్రీనివాసవర్మ , పెమ్మసాని చంద్రశేఖర్ , కూటమి ఎమ్మెల్యేలు, నేతలు.

## చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు

-ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు
-ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్!
-ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రతికోరికను మోడీజీ తీరుస్తున్నారు
-కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్దాల కల సాకారం
-నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం
-అమరావతి రీస్టార్ట్ సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

గుంటూరు ప్రభాతవార్త, ప్రతినిధి



రాష్ట్రంలో 201924 నడుమ విధ్వంస పాలన నడిచింది, చంద్రబాబు గారిపై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం గడిపేసారని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది. 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నమో. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

>> 8

## ప్రపంచంలోనే అద్భుత నగరంగా
# అమరావతి
### డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్



గుంటూరు,మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:

అమరావతి పున: ప్రారంభం సందర్భంగా 34 వేల ఎకరాలిచ్చి 29వేల పైచిలుకు రైతులు గత అయిదేళ్లుగా నలిగిపోయి రోడ్లపైకి వచ్చి పోలీసు లాఠీదెబ్బలు తిని, 2వేల పైచిలుకు ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలు తమ బాధలు తెలుసునా? మహిళా రైతులు తనను అడిగారని అనిఅన్నారని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మీ బాధులు ప్రధానికి తెలుసునని రాష్ట్రానికి అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని వారికి మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజున అమరావతి పున:నిర్మాణ పనులు ప్రధాని చేతులమీదుగా జరిగిందని, ఇది ఆదిశంకరాచార్య 1230వ జయంతి సందర్భంగా జరగటం ఆనందాన్ని కలగజేస్తుందని అన్నారు. మనందరం. అయిదు కోట్ల మంది ప్రజలకు సంబంధించిన ఇల్లు ఇది అని అన్నారు. ప్రధాని మోడీ మనందరికీ రాజధాని అనే ఇల్లు నిర్మించటానికి ప్రజల బాధ్యత తీసుకుని దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ అమరావతి పున:ప్రారంభానికి ప్రధాని విచ్చేయటం ఆనందంగా ఉందన్నారు. దివిసీమ తుఫాన్ వచ్చిఅందరి ఆశల్ని తుడిసిపెట్టేసినట్టుగా గత ప్రభుత్వం రాష్ట్రాన్ని, అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టేసిందన్నారు.

>> 8

# అమరావతి పునర్నిర్మాణం నవ్యాంధ్ర ప్రగతికి సరికొత్త ప్రయాణం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త: రాష్ట్రానికి తలమానికమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభఘట్టం,తెలుగు ప్రజలకు కనీవినీ ఎరుగని గొప్ప సంబరంగా నిలిచిందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మోదీ ప్రారంభించే పున:నిర్మాణం నవ్యాంధ్ర ప్రగతికి ఎంతగానో దోహదపడే సరికొత్త ప్రయాణం కానున్నదని అన్నారు. రాజధానిలో నిన్నటి నుంచి ప్రారంభమైన పనులు జోరు, రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, పెట్టుబడుల జోరును పెంచుతుందనే చెప్పాలని అన్నారు. ఆంధ్రమాత గర్వించేలా, భరతమాత పులకించేలా ప్రజారాజధాని నిర్మాణం జోరుగా సాగనున్నదని అన్నారు. గత పాలకుల దుష్ట,స్వార్ధ రాజకీయాలకు బలైన ప్రజా రాజధాని అమరావతి కూటమి ప్రభుత్వ రాకతో ఊపిరి పీల్చుకొని బతికి బంగారు బాటను పట్టిందన్నారు. శ్మశానమని ఎడారని, కేవలం ఒక వర్గానికే పరిమితమని వైసిపి ప్రభుత్వం అమరావతిపై చిమ్మిన విద్వేషం నిర్మాణ పనులలో చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదని అన్నారు. వైసిపి దొంగలు చివరకు నిర్మాణ సామాగ్రిని,రోడ్లను కూడా తవ్వేసి అమ్ముకునేంతలా దిగజారారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రారంభించిన అమరావతి పనులు కొనసాగిస్తే తనకు ఒరిగేది ఏమీ ఉండదనే సంకుచిత బుద్ధితో జగన్మోహన్‌రెడ్డి మూడు ముక్కలాట ఆడి ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశాడని అన్నారు. చంద్రబాబు పిలుపుతో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులను నిర్దాక్షిణ్యంగా హింసించారన్నారు. ఆడబిడ్డలనే కనికరం లేకుండా రాజధాని మహిళల పట్ల వారి ఆత్మాభిమానాలను మంటగలిపేల ప్రవర్తించడం దురదృష్టకరమని అన్నారు. తన పేటియం బ్యాచ్‌తో సామాజిక మాధ్యమాలలో వారిపై విషప్రచారం చేయించాడని దుయ్యబట్టారు. జగన్ దౌర్జన్యాలు, దాష్టికాలు దమనకాండను తట్టుకొని మొక్కవోని దీక్షతో 1631 రోజులపాటు రైతులు, మహిళలు చేసిన పోరాటం దేశానికే స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నిద్రాహారాలు లేకుండా ఆనాడు రైతులు, మహిళలు చేసిన పోరాటం వల్లే అమరావతి పున:నిర్మాణ వేడుకకు సిద్ధమైందని అన్నారు. ప్రధాని మోదీ సాక్షిగా జరిగే రాజధాని బహిరంగసభ అమరావతి రైతుల ఆనందభాష్పాలు,



భావోద్వేగాలతో పులకించిందని అన్నారు. అమరావతి ఎడారి, శ్మశానమన్నవారు సిగ్గుతో తలలు దించుకొని రాజధానితో తిరగటాన్ని అందరూ చూస్తారని అన్నారు. రూ49వేల కోట్ల రాజధాని నిర్మాణ పనులకు అమరావతి సభ వేదికగా నిలవడం, నిజంగా ప్రజలు గర్వించదగిన క్షణమని, అదే వేదిక పైనుంచి ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభంతోపాటు శ్రీకారం చుట్టడం ఆనందిచాల్సిన విషయమని అన్నారు. ఇప్పటికే కేంద్రం అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంక్, ఎడిబిలతో సంప్రదించి రూ 15వేల కోట్లు రుణం మంజూరు చేయించిందన్నారు. హడ్కోద్వారా మరో రూ 11వేల కోట్లు అందేలా చేసిందన్నారు. ఆ నిధులతో కూటమి ప్రభుత్వం ముఖ్యమైన పనులను పరుగులు పెట్టించనున్నదని తెలిపారు. నేడు మోదీ ప్రారంభించే పనులతో పాటు భవిష్యత్‌లో జరగాల్సిన పనులన్నీ త్వరగా పూర్తిఅయి కూటమి ప్రభుత్వం అనుకున్నట్లుగా మూడేళ్లలో రాజధాని రూపురేఖలు ఒక కొలిక్కి రావాలన్నదే ప్రజలందరి ఆకాంక్ష అని, రాజధాని లేని రాష్ట్రమని ఎగతాళిచేసిన వారి నోళ్లు మూతపడేలా ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తుందని అన్నారు. నవ్యాంధ్రకు తలమానికంగా ప్రపంచస్థాయి ఆవిష్కరణలు అంకురాలకు నిలయంగా రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే గొప్ప కేంద్రంగా అమరావతిని నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం సత్సంకల్పమని, ప్రజల ఆదరాభిమానాలు, దేవుని అనుగ్రహంతో అనుకున్న అమరావతి నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఆ ప్రాంతంలోనే అమరావతిని ఎడారి అని, శ్మశానమని,భ్రమరావతని పిచ్చి ప్రేలాపనలు పేలిన వారు సిగ్గుతో తలలు దించుకొని నడవడాన్ని ప్రజలందరూ చూడాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

## మండలంలో ఈదురుగాలులతో వర్షం

రొంపిచర్ల, మే 2 ప్రభాతవార్త : మండలంలో శుక్రవారం ఈదురుగాలులతో వర్షం కురిసింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. బలంగా ఈదురు గాలులు వీయడంతో కొన్ని గ్రామాలలో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. మండల కేంద్రమైన రొంపిచర్లలోని బిసి



కాలనీలో చెట్ల కొమ్మలు విరిగి ఆటోపై పడటంతో ఆటో పూర్తిగా దెబ్బతింది. ఈ వర్షాలకు పొలాలలోని కల్లాల్లో ఆర బోసిన మిర్చి, మొక్కజొన్న తడవకుండా రైతులు టార్ప లిన్ పట్టలను కప్పి పంటలను కాపాడుకునే ప్రయ త్నం చేశారు. అధికంగా కాస్తున్న ఎండలతో, వర్షంతో కొంత ఉపశమనాన్ని రైతులు పొందారు. కొందరు వర్షం వలన కోతకు వచ్చిన దాళ్వా వరిపంట దెబ్బతిందని తెలియజేశారు.

## 4న అవగాహనలో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గత 15సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం షుగర్,బిపిల నుండి బయటపడటం ఎలా? అన్న అంశంపై సభ ఏర్పాటుచేశారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మే4 ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాల యంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ మధుమేహ నిపుణులు డాక్టర్ వి.వి.రామ్ కుమార్ ప్రదానవక్తగా పాల్గొంటారన్నారు.

## ఈశాన్య ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** పట్టణంలోని 9వ వార్డులో వేంచేసియున్న శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయస్వామి దేవసాన దశమ వార్షికోత్సవ సందర్భంగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆలయకమిటి సభ్యులు ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. ఈమేరకు శుక్రవారం ప్రత్తిపాటి హజరై దేవస్ధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి



స్వామివారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆర్చకులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, పుటిగంపు వెంకటేశ్వరరావు, మండవ వెంకట్రావు, ఒంటిపులి వెంకట్ మరియు వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం పై బాలికలకు వేసవి శిక్షణ

**నరసరావుపేట, మే2 ప్రభాతవార్త :** ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రశాంతి, శైలజాలు మాట్లాడారు. స్ధానిక క్రిష్టియన్‌పాలెంలో, మండలంలోని ములకలూరు గ్రామంలో శుక్రవారం కిశోరి వికాసం పై బాలికలకు వేసవిలో ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ స్దాయిలో యుక్త వయస్సు బాలికల కొరకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు.



అదే విధంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను తెలియజేస్తామన్నారు. బాలికల విద్యతో ఆ కుటుంబాలకు వెలుగులు నింపుతాయని అధికారులు తెలియజేశారు. ప్రతి గ్రామంలో, పట్టణంలోని వార్డుల్లో 2వతేదీ నుండి ప్రారంభమయ్యే భేటీ బచావో...భేటీ పడావో కార్యక్రమం జూన్ 10వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఎంఎస్‌కెలు, ఏఎన్ఎంలు, ఎంపిహెచ్‌డబ్ల్యూ, విఓలు కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు ప్రశాంతి, శైలజాలు తెలియజేశారు.

## సిపిఎం నాయకులు అరెస్టు

**సత్తెనపల్లి, మే 2 ప్రభాతవార్త :** రాజధాని ప్రాంతంలో మోడీ పర్యటన నేపథ్యంలో సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ సభ్యులు అవ్వారు ప్రసాద్‌రావు, మండల కార్యదర్శి, ముప్పాళ్ళ మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణలను శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. సిపిఎం నాయకుల హౌస్ అరెస్ట్‌లను ఖండిస్తూ సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు



విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోడీ సభకు వెళ్ళనివ్వకుండా సిపిఎం నాయకులను అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే నాయకులను అక్రమంగా నిర్బంధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ఎం.హరిపోతురాజు, జడ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,ఇరువురికి గాయాలు

రాజుపాలెం, మే 2 ప్రభాతవార్త : మండలంలోని చౌటపాపాయపాలెం హైవే పై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వరికోత మిషన్ వెళ్తుండగా వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనం, దాని వెనుక లారీ ఢీకొన్నాయి. వరికోత మిషన్ వెనుక ఉన్న ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, వరికోత మిషన్ డ్రైవర్ వట్రియేలు, రాయప్పన్ మణిమారన్‌లు తీవ్రంగా పడ్డారు.



జరిగిన ప్రమాదంపై రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని పోస్ట్‌మార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## న్యాయమూర్తికి సత్కారం

**సత్తెనపల్లి, మే 2 ప్రభాతవార్త :** స్ధానిక రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా రెండవ అదనపు సివిల్ జడ్జిగా సుజన్‌కుమార్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి



అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గసభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## బెదిరింపు కేసులో జైలు, జరిమానా

**నరసరావుపేట క్రైం, మే 2 ప్రభాతవార్త :** మద్యం మత్తులో భార్య, అత్తమామలను ధూషించి, దాడి చేసి బెదిరించడంతో అనంతకోటిరెడ్డి అనే వ్యక్తికి ఒక నెల జైలుశిక్ష, రూ.1000లు జరిమానాను న్యాయమూర్తి విధించారు. భార్య అత్తమామలను బెదిరించినట్లు నిందితుడు అనంతకోటిరెడ్డి నేరాన్ని అంగీకరించడంతో స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఆవుల సలోమి తీర్పునిచ్చారు. 2024 మే 7వతేదీన పట్టణంలోని రామిరెడ్డిపేటకు చెందిన కోటిరెడ్డి మద్యం సేవించి ఈ దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో నిందితుడిని హాజరుపరిచారు.

## ప్రధాని, ముఖ్యమంత్రి సభకు తరలివెళ్ళిన కూటమి నాయకులు

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో అమరావతిలో శుక్రవారం నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల సభకు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు తరలివెళ్ళారు. పార్టీ శ్రేణులు




తరలివెళ్ళేందుకు ఏర్పాటు చేసిన వాహనాలకు జెండా ఊపి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ అమరావతి రాజధానిని అభివృద్ధి చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రానికి అండగా నిలుస్తున్న ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా వచ్చి పునర్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం సంతోషమన్నారు. రాష్ట్రానికి అమరావతి ఏర్పాటుతో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఊతమిచ్చేవిధంగా కేంద్రం నిధులను అందజేస్తుందన్నారు. రాజధాని పునర్ నిర్మాణంతో పాటు రాష్ట్రంలో రోడ్లు, రైల్వే, పారిశ్రామిక, మౌలికరంగ ప్రాజెక్టల శంఖుస్థాపన జాతికి అంకితం చేసేందుకు మోడీ రావడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని రైతుల కుటుంబాలు వేల సంఖ్యలో సభకు రావడం జరిగిందన్నారు. అదే విధంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు సభను విజయవంతం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## రాజధాని పునఃనిర్మాణ సభకు తరలివెళ్లిన నాయకులు


**బాపట్ల,మే02,ప్రభాతవార్త:** రాజధాని పునఃనిర్మాణం మాత్రమే కాదు ఆంధ్రుల కలల పునరావిష్కరణ అని బాపట్ల శాసన సభ్యులు



వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గం నుండి బయలు దేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసి భోజనాలని బస్సులలోకి తానే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో కూటమి ప్రభుత్వం రాకతో చీకట్లు పోయి వెలుగులు వచ్చాయ నమ్మి ఇచ్చిన భూమి సద్వినియోగం అవుతోందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుతోందని ఇప్పటివరకు రాజధాని లేని మనకు ప్రపంచ స్థాయి నగరం సిద్ధం అవుతోందన్నారు. ఇక మీద ఆంధ్రులు గర్వంగా, సగర్వంగా గుండెల మీద చేయి వేసుకుని మా రాజధాని అమరావతి అని చెప్పుకునే రోజు వచ్చిందని అన్నారు.నవయుగ ఆంధ్రప్రదేశ్‌కు నవ శకానికి నాంది పలుకుతూ, అమరావతి మరోసారి వెలుగులోకి వస్తోందని అన్నారు.కూటమి పాలనలో ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీకగా, అభివృద్ధి కాంక్షలకు మార్గదర్శకంగా అమరావతి మళ్లీ శక్తిని సంతరించుకుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గిరి సంకల్పం తో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి,దేశానికే తలమానికంగా తళుక్కుమంటూ ముందుకు సాగుతోంది అనడం లో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, అభివృద్ధి శంఖనాదానికి మేమూ తోడుగా నిలుస్తాంమని అన్నారు.ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ కి హార్దిక స్వాగతం తెలియచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి,నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**మాచర్ల, మే 2, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ, ఎంసీపీఐ, ఎంసీపీఐయూ నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున కర్మికులు, ఆ సంఘాల నాయకులతో కొమెర వీరాస్వామి భవన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్కు సెంటర్లో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగా



ఎన్నో కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడాల్సి న ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసేలా, చట్ట సవరణలకు పాల్పడుతున్నారన్నారు. మోడీ పాలనలో కార్మికులకు సంక్షేమం కరవైందన్నారు. ఎంతో ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న చట్టాలు, హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఏకం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, ఎంసీపీఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్, ఎంసీపీఐయూ డివిజన్ నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాజుల చెన్నయ్య, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, చిన్న రామయోగి, బ్రహ్మాచారి, వీరాచారి, మంజుల లక్ష్మయ్య, చంద్రకళ, సురేష్, ఆనందరావు, అన్నమ్మ, సంపూర్ణ, మరియమ్మ, కుమారి, అంజి, మౌలాలి, కోటేశ్వరరావు, బత్తిన వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, సుధాకర్, పుల్లారావు, రామదాసు, కొండలు, శ్రీను, అంజి, ఉప్పుతోళ్ల దుర్గారావు, మల్లి, రామాంజీ, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించేవారికి 5శాతం రాయితీ

మాచర్ల, మే 2 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక సంఘ పరిధిలో ఇంటిపన్నులకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇంటి పన్నులు, ఖాళీ స్థలాలపై ఏకమొత్తంలో పన్నులు చెల్లించిన వారికి 5శాతం రాయితీ కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. మాచర్ల పట్టణంలో ఆస్తిపన్ను రూ.8.32 కోట్లకు ఏప్రిల్ నెలలో 1.70 కోట్లు చెల్లించి రాయితీ పొందారన్నారు. పురపాలక పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అమరావతికి తరలివెళ్లిన నేతలు

పిడుగురాళ్ల, మే 2 (ప్రభాతవార్త): రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలికేందుకు శుక్రవారం కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అమరావతికి భారీగా తరలివెళ్లారు. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల 8వ వార్డు ఇన్‌చార్జి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, 10వ వార్డు ఇన్‌చార్జిలు చాతరసుపల్లి శ్రీను, సయ్యద్ ఇర్షాద్, షేక్ మౌలాలి, సచివాలయ వెంకట్, ధనలక్ష్మి, కృష్ణవేణిల ఆధ్వర్యాన 8, 10 వార్డుల ప్రజలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో



కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, మెప్మా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

**అల్పాహారంను పరిశీలించిన అధికారులు, నేతలు**

అమరావతిలో జరగనున్న ప్రధాని మోదీ సభకు వెళ్లే వారి కోసం పిడుగురాళ్ల పట్టణంలో అల్పాహారం తయారు చేశారు. ఈ అల్పాహారాన్ని పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ శ్రీధర్, డీఈ శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు షేక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మే 5 న పాలపర్రులో మృత వీరుల స్మారక సభ

**పెదనందిపాడు మే 2 (ప్రభాతవార్త) :** మే 5 వ తేదీ ఉదయం 9 గం.లకు మండలం లోని పాలపర్రు లో. పాత బాపట్ల తాలూకా మృత వీరుల స్మారక సభ ఏర్పాటు చేసినట్లు సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు శుక్రవారం తెలిపారు.భూమికోసం భుక్తికోసం పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన మృత వీరులకు ప్రతి సంవత్సరం పాలపర్రులో స్మారక సభ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇది ఆనవాయితీగా వస్తుందన్నారు. మృత వీరులలో పాలపర్రుకు చెందిన 8 మంది యువకులున్నారు. మిగిలిన 6 గురు పాత బాపట్ల తాలూకాలోని బల్లుకానుడివారిపాలెం ,కనగాల,వేటపాలెం,పందిళ్ళపల్లి,మాచవరం,బాపట్ల




గ్రామాలకు చెందిన యువకులు ఉన్నారని రమేష్ తెలిపారు. నైజాం నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్పూర్తితో 1947 50 మధ్య కాలంలో ఆంధ్ర ప్రాంతం లోని యువకులు అనేక ప్రాంతాలలో కూలి రేట్లు పెంపు కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, పెత్తందారీకి వ్యతిరేకంగా సమ సమాజ స్తాపనే ధ్యేయంగా హక్కుల సాధన కోసం కదలి ఉధృతంగా పోరాటాలు చేశారని తెలిపారు.ఈ పోరాటాలను అణచివేసేందుకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు కమ్యూనిస్టు లపై నిషేధం విధించి నిర్బంధకాండ కొనసాగించింది.ఆనాటి ప్రభుత్వ పోలీసు కాల్పులలో పాలపర్రుకు చెందిన 8 మంది, పాతబాపట్ల తాలూకా లోని 6 గురు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పాలపర్రులో మే నెలలో మృతవీరుల స్మారక సభ సి.పి.ఎం.పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు. ఈనెల 5వ తేదీన జరగనుఈ్న సభలో. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ముఖ్య అతిధిగా పాల్గొంటారు. కమ్యూనిస్టు అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా రమేష్ బాబు కోరారు...

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**పెదనందిపాడు మే 2 (ప్రభాతవార్త):** విద్యార్థులలోసృజనాత్మకతను పెంపొందించు కోవడానికి వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడుతున్నాయని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం లో.నిర్వహిస్తున్న పిల్లల వేసవి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సందర్శించిన మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు నీతి కథలు, పద్యాలు, పాటలు, ఆటలు, చిత్రలేఖనం, డ్రాయింగ్ లాంటి సృజనాత్మక కృత్యాలు మరియు క్యారమ్స్ , చెస్ , స్కిప్పింగ్ లాంటి గేమ్స్ పై శిక్షణ ఇవ్వడం



హర్షనియమన్నారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ జంపని రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మోహనరావు మాట్లాడుతూ నీతి కథలు, పద్యాల వలన విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని, డ్రాయింగ్, చిత్రలేఖనం వంటి కృత్యాలు వలన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చునని పేర్కొన్నారు. పాటలు, ఆటలు వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. పుస్తక పఠనం వలన మేధాశక్తి పెరుగుతుందని, ప్రజలందరూ పుస్తక పఠనం అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పుస్తక పఠనం, నీతి కథలు, పద్యాలు చదివారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుల సంఘ నాయకులు గారపాటి రమేష్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనలో మే డే వేడుకలు

**గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ప్రజా ఉద్యమ గేయాలను గాయనీ గాయకులు ఆలాపించారు.కార్యక్రమాన్ని సీనియర్ ఇంజనీర్,విశ్లేషకులు ఎన్.సదాశివం ప్రారంభించి మాట్లాడుతూ ఓ మహోత్తర పోరాటం పురుడు పోసుకున్న రోజు, 8గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజే మేడే అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నేటికీ దోపిడి కి గురువుతున్న శ్రామికులకు,కార్మికులకు మేడే వెలుగు దికూ ్స చిగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం,సాహితీవేత్త ప్రసాదరావు,తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో కవితలను రాజశేఖర్,ప్రసాద్‌లు ఆలాపించారు.

## కవి బుర్రి కుమార్‌రాజుకు ప్రశంసా పత్రం

**గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా శ్రీశ్రీ కళా వేదిక ఉపాధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం కార్యదర్శి,కవి బుర్రి కుమార్ రాజు ఆంధ్రసారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ కెసిరాజు (గజల్ శ్రీనివాస్) అధ్యక్షతన పహల్గాం అమర జ్యోతి అంతర్జాల కవి సమ్మేళనంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహించిన అమరులకు అశృతర్పణం కవి సమ్మేళనంలో పాల్గొని దేశభక్తి,దేశ సమగ్రత,ఐకమత్యం అనే అంశాలపై చక్కని కవితను వినిపించి,ప్రతిభను ప్రదర్శించినందుకు అభినందన ప్రశంసాపత్రం లభించిందని ఈ సందర్భంగా కవి మిత్రులు ఎస్.ఎం.సుభాని,నానా,బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,జానీభాషా,జమదగ్ని తదితరులు అభినందనలు తెలిపారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం,మే02,ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఇందిరానగర్లో ఒక నిరు పేద మహిళలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ



సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్ధిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, షేక్ బహుదూర్ బాష,షేక్ జిలాని,షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సాయం

**కర్లపాలెం,మే02,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం జెడ్‌పిహెచ్ఎస్ చింతాయపాలెం హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమమును 2003 -2008 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీపి ఆనాటి పూర్వ జ్ఞాపకాల స్మృతులను నెమర వేసుకున్నారు,స్నేహ భావంతో అందరితో ఆత్మీయతగా కలిసి



జీవించాలని తెలియజేశారు,నేటి విద్యార్థులను ఉద్దేశించి అట్టడుగు దిగువ స్థాయి నుంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే చదువు వల్లే సాధ్యమవుతుందని విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు,విద్యార్థి స్థాయి నుంచి ఉన్నతమైన విలువలతో జీవించాలని కోరారు, ఉన్నతమైన ఆలోచనలు చేయాలని మరియు కష్టపడి మనస్తత్వాన్ని కలిగి ఉండాలని ప్రతి విషయాన్ని పాజిటివ్గా తీసుకోవాలని, తల్లిదండ్రులను, గురువులను సమాజాన్ని ప్రేమించాలని అంకితభావంతో జీవించాలని కోరారు,ప్రలోభాలకు లొంగకూడదని వాటిని నియంత్రించుకునే శక్తిని పొందాలని తెలియజేశారు,230 మంది విద్యార్థులకు ఫ్యాడ్లు, 3 బుక్స్ పెట్టుకునే ర్యాక్స్, 5 గ్రీన్ బోర్డులు అందించారు,ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థులకు అండగా చదువులో ముందుకెళ్లడానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు

## ప్రజల హృదయాల్లో చెరగని నేత కోడెల : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మే2,(ప్రభాతవార్త):** తెదేపా నేత దివంగత మాజీ స్పీకర్, మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు తెలుగు ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



కొనియాడారు. కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా నర్సరావుపేట లింగంగుంట రోడ్డు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కోడెల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చీఫ్‌విప్ జీ.వీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయి నేతగా కోడెల ప్రస్థానం యువ నేతలకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. వైద్యునిగా, రాజకీయ నాయకునిగా ప్రజలకు కోడెల చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. తెదేపాలో కోడెల బలమైన నేతగా స్థానం సంపాదించుకున్నారని అటువంటి కోడెల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, కోడెల శివరాం, ఎమ్మెల్యే అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రధాని సభకు భారీగా తరలివెళ్ళిన ప్రజలు



**నిజాంపట్నం, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులకు శంఖుస్థాపనకు విచ్చేయుచున్న ప్రధాని నరేంద్రమోడీ సభకు శుక్రవారం మండలం నుంచి భారీగా ప్రజలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగాలంటే కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండకుండా ఉండాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు అమరావతిని నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. రాజధాని నిర్మాణం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నికలు



**రేపల్లె(నిజాంపట్నం), మే 2, ప్రభాతవార్త:** మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నూతన కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కుసుమకుమారి, పి నాగాంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని గౌరవాధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా బేతపూడి కోటేశ్వరమ్మ, తుపాకుల శ్యామల, కార్యదర్శిగా పడమట అనూరాధ, సహాయ కార్యదర్శులుగా మండే శాంతకుమారి,ఒలివేటి దుర్గాభవానీ, కోశాధికారిగా యర్రంశెట్టి రాజ్యలక్ష్మీతోపాటు మరో 9 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారని ఆయన తెలియజేశారు.

## లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌కు నమోదు చేసుకోవాలి

**రేపల్లె(నిజాంపట్నం), మే 2, ప్రభాతవార్త:** పురపాలక సంఘ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసేందుకు అర్హత కలిగిన వారు ఎల్‌టిపి(లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్)గా నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వీయ ధృవీకరణపత్రంతో ప్లాన్లు దాఖలు చేసి ఆన్‌లైన్ విధానంలో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసేందుకు బిఈ, డిప్లొమా, సివిల్ ఇంజనీరింగ్‌లో అర్హత కలిగిన అభ్యర్థులు ఎల్‌టిపిలుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేటి నుంచి శ్రీ వాసవీమాత జయంతి వేడుకలు



**నిజాంపట్నం, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలో వేంచేసియున్న శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఈనెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని నిజాంపట్నం వాసవీ సేవా సంఘం తెలిపారు. భక్తులు అమ్మవారి జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు

**గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం మీటింగ్‌హాల్లో 4వ రోజు ఉదయం 8నుంచి 11గంటల వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ తరగతుల్లో విద్యార్థులు కథలు చదవడం,కథలు వినడం,మ్యాథ్స్ క్లాస్,స్పోకెన్ ఇంగ్లీష్,దేశభక్తి గీతాలు నిర్వహించారు.జూన్ 6వ తేదీ వరకు



వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించబడతాయని,విద్యార్థులు రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం,గ్రామర్,స్పోకెన్ ఇంగ్లీషు,డ్రాయింగ్ పెయింటింగ్ పప్పెట్ మేకింగ్,పేపర్ క్రాఫ్ట్ నేర్చుకోవాలని కోరుకుంటున్నాము.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు ప్రతిఒక్కరూ తమ పిల్లలను క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు పంపాల్సిందిగా తెలిపారు.4వ రోజు 45మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉప గ్రంథపాలకులు కె.రూప్స్ లక్ష్మి,లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎస్.నాగిరెడ్డి, శాంతిభాయి,వంశీకృష్ణ,గ్రంథాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చరిత్రాత్మక ఘట్టానికి
## గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుండి బయల్దేరిన ప్రజలు

**గుంటూరుకార్పొరేషన్,మే2,ప్రభాతవార్త:** ఆంధ్రుల కల రాజధాని అమరావతి పునః నిర్మాణం చరిత్రాత్మక ఘట్టానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుండి వేలాది మంది ప్రజలు బస్సుల్లో బయల్దేరి



వెళ్లారు. తొలుత నల్ల చెరువు రోడ్డులో బస్సులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 400 బస్సుల్లో 25 వేల మంది ప్రజలతో 26 డివిజన్ల నుండి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన సమయంలో ప్రజలందరూ ఈ రాష్ట్రాన్ని గాడిన పెట్టే సత్తా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నమ్మి గెలిపించారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణానికి పూనుకొని సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, సీడ్ యాక్సిస్ రోడ్లు, కేంద్ర విద్యా సంస్థలను తీసుకొచ్చి అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. ఒక దుర్మార్గుడు రాజధాని రైతులను అణచివేసి, రాజధానిని చంపేసే కుట్రకు పాల్పడిన జగన్ రెడ్డిని ప్రజలు బంగాళాఖాతంలో విసిరేశారన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి పునః నిర్మాణాలకు రూ.50వేల కోట్లతో నరేంద్ర మోదీ సహకారంతో రాబోయే 3 సంవత్సరాలలో పూర్తయ్యి ప్రపంచ ముందు నగరంగా నిలబడబోతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి,ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతికి తరలిన తెలుగు తమ్ముళ్లు

**రెంటచింతల, మే 2 ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల సందర్భంగా అమరావతిలో శుక్రవారం దేశ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరంగ సభలో పాల్గొనడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రెంటచింతల నుంచి 10 బస్సుల్లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు ఉదయం తరలివెళ్లారు. బస్సులకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పసర్లపాడు అబ్బిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అధునాతన ఆంధ్రప్రదేశ్‌కు పేదక శక్తిగా అమరావతి నగర నిర్మాణం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న దృష్ట్యా ఇందుకు అందరూ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్ళిన వారు తగిన జాగ్రత్తలు తీసుకుని తిరిగి క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సరోజినీదేవి, తెదేపా నేతలు, బోడపాటి రామకృష్ణ, ఎర్ర నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలివెళ్లిన నేతలు

**గురజాల, మే 2 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలకు గురజాల పట్టణ, మండల పరిధి నుంచి కూటమి నేతలు భారీగా తరలివెళ్లారు. బస్సులు, ప్రైవేటు వాహనాల్లో వందలాదిగా కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అమరావతికి వెళ్లారు. అమరావతి తరలివెళ్లిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్ముగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, నేలపల్లి బొల్లయ్య, శరమాల హనుమంతురావు, నవులూరి శ్రీరామమూర్తి, పోటు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనిరూపణ సాక్షి శ్రీ భావనారాయణస్వామి

- -ఈ నెల 4తేది నుండి బ్రహ్మోత్సవాలు
- -బ్రహ్మోత్సవాలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి
- -వేలాదిగా భక్తులు తరలి రావాలి
- -అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి

పొన్నూరు, మే 2,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందినది పొన్నూరు శ్రీ భావనారాయణస్వామి క్షేత్ర రాజం. పొన్నూరు పట్టణం గుంటూరుకు 30కి.మీ.దూరంలో ఉంది. భగవంతుడు సత్యనిరూపణకు సాక్షీభూతుడు కాగలడన్న విషయం నిరూపించేంది పొన్నూరు భావనారాయణస్వామి క్షేత్రం. హరిహర విభేదాలకు ముందుగానే వెలసిన ప్రాచీన క్షేత్రాలలో ఇదొకటి. రాజరాజ నరేంద్రుని పుత్రుడయిన కుళోత్తుంగ చోళుని మన్నన పొందిన క్షేత్రమిది.

పూర్వం అత్రిమహర్షి కాశీక్షేత్రంలో వసిస్తూ శ్రీమన్నారాయణుని గూర్చి తప మొనరించగా నారాయణుడు ప్రత్యక్షమై మనోవాంఛితాలు తెలుపమన్నాడట. మహర్షి సంతోషించి సపరివారంగా స్వామిని ఈ స్థలంలోనే ఉండవలసిందని కోరాడట. స్వామి దీనికి ఇష్టపడి వత్సా! మన్వంతరమ్ములారుగడచిన పిమ్మట ఒకానొక భక్తునికి సాక్ష్యమీయడానికి స్వర్ణపురి(పొన్నూరు)కి విజయంచేసి, కల్పాంత పర్యంతం నివసిస్తాను. నీవు మహర్షులతోగూడి అందే నిలువుము అని ఆజ్ఞాపించి అర్చావిగ్రహమైన కాశీక్షేత్రంలో విరాజిల్లినాడట. పిమ్మట కొంత కాలానికి సంతానంలేదని బాధపడుచున్న కేశవయ్య అనే గృహస్థుడు తన మేనల్లుడయిన గూనిగోవిందుని వెంటబెట్టుకొని దివ్యక్షేత్రాలు సందర్శిస్తూ కాశీపురం చేరాడు. విశ్వేశ్వరాది దైవాలను సందర్శించి, సంస్తుతించి, చిట్టచివరకు భావనారాయణుని దేవాలయం ప్రవేశించి, తన సంతానహీనతకు విచారించసాగాడు. అప్పుడు గూనిగోవిందుడు మామా! నీకొక ఆడపిల్ల కలిగితే నాకిచ్చి వివాహం చేస్తానని మాట ఇస్తే నీకు బదులుగా నేనీ దేవుని ప్రార్థిస్తాను అన్నాడు. దానికేమి నాకు సంతానం కలిగితే నీకీయక మరొకరికిస్తానా? భావనారాయణుని సమక్షంలో నీవనినటులే వివాహం జరిపించెదను అని కేశవయ్య మాట ఇచ్చాడు.

స్వల్పకాలంలోనే గోవిందుని ప్రార్థనవల్ల, దైవానుగ్రహం వల్ల కేశవయ్యకు ఒక బాలికామణి కలిగింది. లేక లేక కలిగిన సంతానం చూచి కేశవయ్య వికృతాకారుడైన గూనిగోవిందునికి ఇవ్వడానికి మనసొప్పక మరొక సంబంధం వెతకసాగాడు. ఈ సంగతి తెలిసిన గూనిగోవిందుడు మేనమామను సమీపించి నాకు కళ్యాణయోగం ఉండుటచేతనే నీకీ ఆడపిల్ల కలిగింది. శ్రీ భావనారాయణుని సన్నిధానంలో చేసిన వాగ్దానం మరచావా? వికృతాకారుడనని ముందు తెలియదా? నేడిట్టి అసత్యానికి పాల్పడితివా? అన్నాడు. దైవభీతి ఉన్న నిట్టనిలువున బిడ్డ గొంతు కోయడానికి అంగీకరింపక కేశవయ్య కొంచెం విచారించి అల్లుని జూచి భావనారాయణుని సాక్ష్యమిప్పిస్తే అటులనే నీకిచ్చి కన్యాదానం చేస్తాను అన్నాడు.

భాగవతాగ్రగణ్యుడయిన గోవిందుడు అంతట కాశీపురానికిపోయి, స్వామి సన్నిధానంలో జరిగిన కథ చెప్పి భక్తితో సేవ చేస్తుండగా అచ్చట అత్రిమహాముని ఈ భక్తివర్యుని చూచి విషయం ఆమూలాగ్రం గ్రహించి ఆనందంతో భగవంతునిగాంచి భక్తవత్సలా! ఆపదుద్ధారణ నన్ను వీడి ఈ భక్తునితో వెళ్ళిన నా గతి ఏమీ అని వాపోసాగినాడు. భావజ్ఞుడగు భావనారాయణుడు వత్సా! నేనుమాత్రం నిన్ను వీడి ఒంటరిగా వెళ్ళనగునా? ఈ పేరు లేని పెద్దమ్రానులతో ఈ విశ్వనాథునితో, ఈ నదీమతల్లి అయిన తుంగభద్రతో నీవును నావెంట రావలసినదే అని ఆజ్ఞాపించాడు.

గూనిగోవిందుడు తన వివాహ నిమిత్తమై బయలుదేరుడని వినయంతో మరల తెలుపుకొన్నాడు. భక్తా! గోవిందా! నీవుమాత్రం వెనుదిరగక అట్లే వెళ్ళవలసినది. మేము నీ వెంటే వచ్చెదము. అని శ్రీ భావనారాయణస్వామి పలికాడు.

తరువాత వారణాసిని వీడి, వారణాసిని గూడి గోష్ఠీవనం (పొన్నూరు) చేరరాగా గోవిందుడు సత్యసంకల్పుడైన శౌరి సంకల్పం అనుసరించి వస్తున్నాడా? లేదా? అని అనుమానం కలిగి వెనుదిరిగి చూచాడు. స్వామి సుస్థిరుడై అచ్చోటనే అర్చారూపం పొందాడు. గోష్ఠీవనానికి వచ్చిన సాక్షిదేవుని సంగతి తెలుసుకున్న వాడై మామ కేశవయ్య ఆశ్చర్యం సంతోషాలతో భయంతోనూ ఆలుబిడ్డలను వెంటబెట్టుకొని బంధువులతో కూడి హుటాహుటిన వచ్చి పరంధాముని దివ్యపదారవిందాలు దర్శించి అనేక విధాలుగా నుతించాడు. స్వామి గోవిందునికి వికృత రూపం పోగొట్టి చక్కని అంగసౌష్టవం చేకూర్చినాడు. ఇలా సౌందర్యవంతుడైన గోవిందునికి, కేశవయ్య కుమార్తె అక్కలక్ష్మికిని అతివైభవంగా వివాహం జరిగింది. స్వామివారు సాక్ష్యానికై వేంచేయడం వల్ల ఆనాటి నుంచి సాక్షి శ్రీ భావనారాయణస్వామి అని ప్రఖ్యాతి కలిగింది.


ప్రపంచం జలప్రళమయినపుడు బ్రహ్మ దేవుడిచ్చటనే నిలిచి తపోయోగ్యమైన స్థలం ఇదే అని నిశ్చయించుకొని తపమొనర్చడం వల్ల తపోవనమని, బ్రహ్మ విష్ణువులు సంభాషించుకొనడం చేత గోష్ఠీవనమని, సకల సంపత్ సమృద్ధమగుటచే స్వర్ణపురి అని అదే తెలుగులో పొన్నూరు అని ఈ మహాక్షేత్రానికి పేర్లు వచ్చాయి.

**ఆవరణలోని దేవాలయాలు:** శ్రీ భావనారాయణస్వామి వారితో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి కలిసి కాశీనుంచి వచ్చినట్లు స్థలపురాణంలో ఉండడం వల్ల శ్రీ స్వామివారికి ఉత్తర దిశన విశ్వేశ్వరాలయం ఉన్నది. గోష్ఠీమండపం చుట్టూ తిరుచుట్టుమాలిక, గోష్ఠి మండపానికి ఉత్తరాన శ్రీ చెన్నకేశవస్వామివారిని స్థానికులు ప్రతిష్ఠించారు. వీరికి తూర్పువైపున ఆలయంలోపల శ్రీరామానుజులు సమేతంగా సన్నిద్ధరాళ్వారులున్నారు. ముఖమండపంలో జయ విజయులు, వీరప్రక్క బ్రహ్మ, క్షేత్రపాలకులు, అక్కలక్ష్మిగూనిగోవింద విగ్రహాలున్నాయి. ముఖమండపానికి ముందు గరుడుడు దద్దళము కలదు. ధ్రువమూర్తికి తూర్పున ఆంజనేయస్వామివారి దేవాలయం, ప్రత్యేక ముఖమండపాలున్నాయి. దీని వెనుక బ్రహ్మ సరోవరం, గోష్ఠీవనము అనే పూలతోట, తూర్పున తుంగభద్ర వున్నాయి. కాశీవిశ్వేశ్వరాలయానికి పశ్చిమదిశన శ్రీకాశీ విశాలాక్షి, శ్రీ స్వామివారికి దక్షిణ దిశన శ్రీ నృసింహస్వామి, పడమర దిక్కున శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి దేవాలయాలున్నాయి.

**వాహన సంపద:** శ్రీ భావనారాయణస్వామి ఆలయానికి పశ్చిమ దిశగా వాహనశాల ఉంది. అందులో గజ, అశ్వ, యాలి, సింహ, హంస, శేష, పొన్న, గరుడ, రాజాధిరాజ వాహనములు, కీలు గుర్రము, వందటన్నుల బరువుగల రథము ఉన్నాయి. వాయవ్య దిశన దేవస్థాన మూల పురుషులు శ్రీ రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుని విగ్రహం ప్రాత కళ్యాణమండపంలో ప్రతిష్ఠించారు. ఈశాన్య దిక్కున నూతన కళ్యాణ మండప నిర్మాణం గత రెండు సంవత్సరాల క్రితం జరిగింది. 1969లో 69 అడుగుల ఎత్తుగల చంద్ర గోపుర నిర్మాణం జరిగింది.



**చారిత్రాత్మక అంశం:** అవుకు మండలాధిపతి అయిన నంద్యాల నారపరాజు శ్రీ భావనారాయణస్వామి ఆలయం నిర్మాణం మొనరించారు. ఆయనకు ముందు కుళోత్తుంగ చోళదేవమహారాజు క్రీస్తు శకం 1119 వైశాఖ మాసంలో జరుగు స్వామివారి కళ్యాణోత్సవానికి, అర్చన భోగాలకు, అంగరంగ భోగాలకు పొరటూరు, కొండముది,బాదలపాడు, మున్నూరు, ములుకుదురు ఈ అయిదు గ్రామాలు ఇచ్చినట్లు ఆలయ ప్రాంగణంలోని శిలాశాసనం వల్ల తెలియుచున్నది. గుంటువల్లి ముత్తురాజయ్య క్రీస్తు శకం 1555లో కొన్ని యీనాములనిచ్చారు. తదనంతరం రాచూరి జమీందారులగు మాణిక్యారావు, జగ్గన్నారావు 1772లో దేవాలయానికి ప్రాకారాదులు నిర్మించారు. వీరి అనంతరం రాజభావయ్య, మాణిక్యారాయణింగారు క్రీస్తు శకం 1804లో రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయనింగారికి సర్వహక్కులతో ఇచ్చారు. నేడు శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరిగే భోగాలన్నీ వారు ఏర్పాటు చేసినవే.



**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి:** అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరుగుతాయి. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. దేవాలయానికి రంగులు వేయడం. చలువ పందిళ్ళు తదితరాలన్నీ పూర్తయ్యాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారి ప్రతి రోజు వివిధ వాహనాలపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిస్తారు. అందుకు సంబంధించిన వాహనాలను కూడా సిద్ధం చేయడం జరిగింది.



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయం వద్ద త్రాగునీరు తదితర ఏర్పాట్లు చేశాం. ఉత్సవాల సందర్భంగా అవసరమైన అర్చకులను, సిబ్బందిని వివిధ దేవాలయాల వద్ద నుంచి డిప్యూటేషన్‌పై తెప్పిస్తున్నాము. నారాయణం శ్రీనివాస కోదండరామ భట్టాచార్యులు(రాంబాబు) యాజీకత్వంలో ఉత్సవాలు జరుగుతాయి.

## విజ్ఞాన్స్ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు

పొన్నూరు, మే 2,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు అధికారికంగా తన బాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పీఎంవీ రావు విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గడిచిన 26సంవత్సరాలుగా పనిచేస్తూ విశేషమైన సేవలను అందించారు. అంతేకాకుండా విద్యా రంగంలో



సుదీర్ఘ అనుభవం కలిగి, ఆధునీకరణ, పరిపాలనలో పారదర్శకత, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యాలతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. యూనివర్సిటీలో అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ కార్యకలాపాలను సమన్వయం చేసుకొని సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థుల కోసం నూతన పథకాలు రూపొందించడం, సౌకర్యాలను మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు నాన్ టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది నియామకం, శిక్షణ పనితీరును పర్యవేక్షిస్తానన్నారు. అవసరమైన అకడమిక్, నాన్ అకడమిక్ రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా తరలి వెళ్ళిన నాయకులు కార్యకర్తలు

**పొన్నూరు, మే 2,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభోత్సవం సభకు పొన్నూరు నియోజకవర్గంలో నుంచి భారీగా కూటమి నాయకులు తరలి వెళ్ళారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి బస్సులు బయలు దేరాయి.



నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సభకు తరలి వెళ్ళారు. ఇటీవల ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించి అమరావతి పున:నిర్మాణ సభకు పొన్నూరు నియోజకవర్గ వేలాదిగా తరలి వెళ్ళాలని పిలుపునిచ్చారు. దీంతో నరేంద్రకుమార్ పిలుపు అందుకున్న ప్రతి కార్యకర్త, నాయకులు జనసమీకరణ చేయడంలో కృతకృత్యులయ్యారు. పొన్నూరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసి బస్సులు, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులు పెద్ద ఎత్తున వచ్చాయి. ప్రతి బస్సుకు పలువురు నాయకులను ఇన్‌చార్జిలుగా నిర్వహించారు. జనాన్ని సమీకరణ చేయడంలో నాయకులు షేక్ బాజిసాహెబ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, అహ్మద్‌ఖాన్, దాసరి విజయ్ కుమార్, బలరాం, కత్తుల రవికిరణ్, జాగర్లమూడి సుధీర్, చలమశెట్టి సీతరామయ్య, మాదల వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, యరసాని శ్రీరామమూర్తి, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు తదితరులు ఆయా బస్సులకు నాయకత్వం వహించారు.

## మండల విద్యాశాఖాధికారిగా విజయభాస్కర్

**పొన్నూరు, మే 2,ప్రభాతవార్త:** పొన్నూరు మండల విద్యాశాఖాధికారి-2గా కొల్లి విజయభాస్కర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన కాకుమాను మండల విద్యాశాఖాధికారి-2గా పనిచేస్తూ పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవంతో మండల విద్యాశాఖాధికారిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు. ఉపాధ్యాయులందరినీ కలుపుకుని మంచి ఫలితాలు రాబట్టి ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలను పక్కాగా అమలు చేస్తానన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు విజయభాస్కర్‌కు అభినందనలు తెలిపారు.

## అమరావతికి వినుకొండ నుంచి భారీగా తరలివెళ్లిన ప్రజలు

**వినుకొండ,మే2,ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ రాక అమరావతి పున: ప్రారంభోత్సవ



కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపు మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు వేలాదిగా సభకు వెళ్లారు. 107 బస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు అధికంగా ఉండటంతో నాయకులు స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని మరి ప్రజలు తీసుకువెళ్లారు. దాదాపుగా 50వేల మందికి పైగా వెళ్లారు.సభకు వెళ్ళే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా టిఫెన్, భోజనం, మంచినీరు, మజ్జిగ బస్సుల వద్దే ఏర్పాటు చేశారు. నాయకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.

## భక్తిశ్రద్ధలతో శంకర జయంతి వేడుకలు



**పొన్నూరు, మే 2,ప్రభాతవార్త:** పట్టణంలోని శంకరమఠంలో శుక్రవారం శంకర జయంతి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పులిపాక సత్యసాయి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఘనంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ జయ శంకర....హరహర శంకర అనే నినాదాలు చేశారు. పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి, ఎఆర్‌కెఎస్టీ సాయి. జానపాటి ప్రసాద్, రేటూరి చక్రధరరావు, డిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న వృషభ రాజముల ప్రదర్శనలు


**పొన్నూరు, మే 2,ప్రభాతవార్త:** నానాటికి తగ్గిపోతున్న పశు సంపదను పరిరక్షించేందుకే జాతీయస్థాయి వృషభరాజముల ప్రదర్శనలను



నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి క్వారీ శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న వృషభ రాజముల ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ మా తండ్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి పశుసంపదను కాపాడేందుకు, రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు రైతుల సహకారంతో సంగం డెయిరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంగం డెయిరీని సమర్థవంతంగా నిర్వహించడం వల్లే వీరయ్య చౌదరి క్షీరవిప్లవ ప్రధాతగా పేరుగాంచారన్నారు. వీరయ్య చౌదరి స్ఫూర్తితోనే సంగం డెయిరీని వేల కోట్ల టర్నోవర్ దిశగా తీసుకెళ్ళడం జరిగిందన్నారు. సంగం డెయిరీ ఇంతటి ఘనతను సాధించిందంటే ఈ ప్రాంత రైతన్నలు కృషి ఎంతో ఉందన్నారు. ఒంగోలు జాతి పశుసంపదను కాపాడేందుకు, రైతుల్లో పశువుల పట్ల చైతన్యం తెచ్చేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో అనేక ప్రాంతాల నుంచి రైతులు వారి వద్ద వున్న గిత్తలను తోలుకొచ్చి పోటీల్లో పాల్గొంటూ వారి వంతు పాత్ర పోషిస్తున్నారు. ఈ పోటీలు ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతాయన్నారు. పోటీలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పశుపోషకులు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంగం డెయిరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి ఆహ్వాన నాటిక పోటీలు

**పొన్నూరు, మే 2,ప్రభాతవార్త:** పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఆహ్వాన నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులు నాయుడు తెలిపారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళావేదికపై ఈ ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 7వ తేదీన రాత్రి 7.30గంటలకు విడాకులు కావాలి అనే నాటిక, 8.40గంటలకు సభా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొంటారన్నారు. రాత్రి 9.45గంటలకు కిడ్నాప్ అనే నాటిక ప్రదర్శన జరుగుతుందన్నారు. 8వ తేదీన 7.30గంటలకు చిగురు మేఘం నాటిక, 8.40గంటలకు సభా కార్యక్రమం ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబుతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. రాత్రి 9.30గంటలకు బ్రహ్మ స్వరూపం నాటిక, 10.30గంటలకు కన్నెగంటి హనుమంతు బుర్రకథ జరుగుతాయన్నారు. 9వ తేదీన రాత్రి 7.30గంటలకు అసత్యం నాటిక, 8.30గంటలకు వృద్ధ కళాకారుల సత్కార సభ, రాత్రి 9.15గంటలకు దేవరాగం నాటిక, రాత్రి 10.15గంటలకు 27వ మైలురాయి నాటిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 10వ తేదీన రాత్రి 7.30గంటలకు జనరల్ బోగీలు, రాత్రి 9గంటలకు కమనీయం నాటిక, అనంతరం బహుమతి ప్రధానోత్సవం జరుగుతాయన్నారు. కరపత్రాల ఆవిష్కరణ సభలో ఆకుల సాంబశివరావు, నన్నపనేని రఘునాథ్, దేశిబాబు, కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ నందు కిషోర్ వికాస కార్యక్రమం

**వినుకొండ,మే2,ప్రభాతవార్త:** మండలంలోని వితంరాజుపల్లి అంగన్‌వాడీ సెంటర్ నందు కిషోర్ వికాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఎం. అనురాధ, సూపర్‌వైజర్ ఎం. నాగరాజు కుమారి తదితరులు పాల్గొన్నారు. భేటీ బచావో, భేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికల కార్యక్రమం అంగన్‌వాడీ సెంటర్ల నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బాలిక విద్య, చట్టాలు, పౌష్టికాహారం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై బాలికలకు అవగాహన కలి ్పంచడం చైతన్యవంతులను చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం. అనురాధ, ఎస్.కె బేగం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా

# రాజధాని

5వపేజీ తరువాయి

201419 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం. నాలెడ్జ్, ఫైనాన్షియల్ క్యాపిటల్ విశా కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు మొదలు అయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం రూ. 11,440 కోట్లు ప్యాకేజ్ ప్రకటించింది. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. రూ.1.43 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నాం. రాయలసీమకు దశ మారుతోంది: వెనుకబడిన రాయలసీమపై మరింత ఫోకస్ పెట్టాం. కేంద్ర మద్దతు కోరుతున్నాం. సీమలో డిఫెన్స్ సంస్థలు, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రధాని సాయం కోరుతున్నాం. లేపాక్షి ఓర్వకల్ కారిడార్ లో ఏరోస్పేస్, ఆటోమొబైల్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకువస్తాం.రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ వస్తుంది. తిరుపతిని అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తరిస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌లకు ఇప్పటికే కేంద్రం నిధులు కేటాయించింది. రాష్ట్ర ప్రజల కోసం ప్రణాళికతో పనిచేస్తున్నాం. మీ సహకారం, సాయంతో స్వర్ణాంధ్ర సాధిస్తాం. విశాఖలో వినిపిన్ ప్రాజెక్టుకు మీరు శంకుస్థాపన చేశారు...నేడు అమరావతి పనులను ప్రారంభించారు. రేపు రాయలసీమ లో వచ్చే ప్రాజెక్టులను కూడా మీ చేతుల మీదుగా మొదలుపెట్టాలని మేం కోరుతున్నాం. రాష్ట్రం పట్ల మీరు చూపే ఆదరణకు మరో మారు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## ప్రపంచంలోనే అద్భుత నగరంగా అమరావతి

5వపేజీ తరువాయి

అమరావతి అంటే పరదాలు, సెక్షన్30,144 వంటి వాటిని గుర్తుకుతెచ్చేలా పనిచేశారన్నారు. ధర్మం కోసం నిలబడితే ..అధర్మమే నిలబడేలా చేస్తుంది అనేలా..అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ఈ ధర్మయుద్ధంలో విజయం సాధించారని చెప్పారు.రైతులు తమ భూములను త్యాగం చేసిన ఫలితంగా ఈ రోజున అమరావతి ఆవిర్భవించిందన్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగాముందుకు వచ్చి తమ భూముల్ని పొలాల్ని ప్రభుత్వానికి ఇచ్చిన అమరావతి రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. గత ఐదేళ్లలో రాజధాని నిర్మాణం నిలిచిపోయి. రాజధాని తరలిపోతుందనే సమయంలో రోడ్డెక్కడు వచ్చి అయిదు కోట్ల మంది ప్రజల తరఫున రైతులు, మహిళలు , విద్యార్థులు చేసిన పోరాటం, పడిన అవమానాలు, గాయాలు, ప్రతి ఒక్కటీ మా మనస్సుల్లో ఉందన్నారు. ఆరోజు దివ్యాంగులపై కూడా లాఠీ దెబ్బలు నా గుండెల్లో సజీవంగా ఉన్నాయని, వాటిని మర్చిపోలేదన్నారు. ప్రజలు, రైతులు, మహిళల త్యాగాలను మర్చిపోలేదన్నారు. బాధ్యతగా అమరావతి నిర్మాణం జరిగేలా శాయశక్తులా ఈ కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని డిప్యూటీ సిఎం పవన్ తెలిపారు.అమరావతి రైతుల త్యాగాలను హృదయపూర్వకంగా స్మరించుకుంటూ వారి ప్రతినిధులుగా, ఇక్కడకు విచ్చేసిన రైతులకు నా నమస్కారాలు అని తెలిపారు.అమరావతి కోసం జరిగిన పోరాటంలో మహిళా రైతుల పాత్ర అనిర్వచనీయమని అన్నారు. వారు చూపిన సాహసం అందరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఇక్కడ రైతులు అమరావతికి భూములను మాత్రమే ఇవ్వలేదని రాష్ట్ర భవిష్యత్తు నిల్పిందే ఆశలు, విశ్వాసాన్ని ఇచ్చారన్నారు. కానీ గత ఐదేళ్లలోగత ప్రభుత్వం ఆ త్యాగాన్ని అవమానించిందన్నారు. అమరావతి మళ్లీ ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుందని వేదికనుంచి హామీనిస్తున్నానని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన కారణంగా, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాధ్యతాయుతంగా దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. కేవలం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా గత ప్రభుత్వం రాష్ట్రం కేంద్రం నుంచి పొందాల్సిన నిధులు నష్టపోయిందన్నారు. కానీ ఈ ప్రభుత్వం పరస్పర సహకారంతో పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు, రైల్వే, పారిశ్రామిక రక్షణకు సంబంధించి ఈరోజున అమరావతి మాత్రమే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. రాయలసీమలో గుంతకల్లు హైవే, గోరంట్ల హైవే కార్యక్రమాలతోపాటు ఉత్తరాంధ్రలో పనులకు ఈ రోజున శంకుస్థాపన , ప్రారంభోత్సవం చేసిన ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. అవనిగడ్డ ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీకి అనుగుణంగా నాగాయలంకలో మిస్సైల్ టెస్ట్‌రేంజ్‌కు ప్రధానిచే శంకుస్థాపన జరగటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేకించి అమరావతి గురించి ఒక వ్యక్తిని స్మరించుకోవాలన్నారు. రాళ్లల్లో రప్పల్లో ఒక మహానగరాన్ని చూసిన వ్యక్తి.. ఒక 20 సంవత్సరాలు ముందుకెళ్లి చూసిన వ్యక్తి అలాంటి నాయకుడి వెన్నంటి ఉండి ముఖ్యమంత్రి ఉండాలని మనందరం ఆశించిన విధంగా ఆయన ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఆయన సైబరాబాద్ అనే సిటీని ఎలా నిర్మించారో ఎంత అద్భుతంగా మలిచారో అమరావతి అనే ఈ రాజధానిని కూడా ఆయన అపారమైన అనుభవంతో ఇది అద్భుతమైన మహానగరంగా దేశంలోనే కాదు ప్రపంచంలోనే నిలుస్తుందన్నారు. ప్రత్యేకించి ప్రధానిని లోతుగా అర్థం చేసుకోవాలన్నారు. దేశం మొత్తం యుద్ధం వైపు వెళుతున్న సమయంలో కూడా బాధని గుండెల్లో దాచుకుని, అమరావతి రైతుల త్యాగాలను మరచిపోకుండా ప్రధాని మోదీ ఇవాళ ఇక్కడకు రావటం పట్ల ఆయన్ని గౌరవించుకోవాలన్నారు. భవానీ మాత ఆశీస్సులతో ఆయనకు మరింత శక్తి ఉండాలని అన్నారు.


## చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు

5వపేజీ తరువాయి

వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!పాకిస్థాన్ గీత దాటింది.. అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీ లో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది.పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.కులగణన సంచలనాత్మక నిర్ణయంకేంద్రం కుల గణన చేయాలని తీసుకున్ నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీ జీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోడీ జీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.జెట్ స్పీడ్ తో అభివృద్ధి వికేంద్రీకరప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లా లో సిబిజి ప్లాంట్స్ ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబు గారికి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్ గా తయారు చేసాం, గోదావరి జిల్లాల్లో ఆక్వా ను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చాం. ఇప్పుడు ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీజీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసి గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నమో, మరో పక్క మన చంద్రబాబు గారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు, పవనన్న. ఇక మనకు తిరుగు లేదు. 20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే 8 లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. 1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లి కి రాబోతుంది. 97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లా కు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతపురం కు రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశం కు రిలయన్స్ సిబిజి. ఉత్తరాంధ్ర కు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## తరతరాలు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తాం

### ప్రజారాజధాని పునఃప్రారంభం మనందరి అదృష్టం: మంత్రి నారాయణ



**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** పదేళ్ల క్రితం అమరావతి రాజధానికి ప్రధాని నరేంద్రమోడీ చేతులమీదుగానే పురుడుపోసుకుందని మంత్రి నారాయణ అన్నారు. మళ్లీ పదేళ్ల తర్వాత అమరావతి రాజధాని పునప్రారంభం పనులు కూడా ప్రధాని మోడీ చేతులమీదుగానే జరగటం మన అదృష్టమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో ఈ ప్రాంతంలోని 29 గ్రామాల్లోని 29,373 మంది రైతులు కేవలం 58 రోజుల్లోనే కేవలం ఒక్కటంటే ఒక్క సమస్య కూడా లేకుండా 34వేల ఎకరాల భూమిని అమరావతికి త్యాగం చేయటం దేశచరిత్రలోనే ప్రథమం అని అన్నారు. రైతులు చేసిన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన రైతులందరికీ మరోసారి నా నాపాదాభివందనాలు అని అన్నారు.ప్రపంచంలోనే టాప్ 5 రాజధానుల్లో అమరావతిని రాజధానిగా నిర్మించాలనే లక్ష్యంతో 2014-19లోనే రూ. 41వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించినట్టు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాజధాని పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తిచేస్తామని కూటమి పార్టీల తరపున ఎన్నికల ముందుచెప్పటం జరిగిందన్నారు. ప్రధాని ఆశీస్సులతో సిఎం చంద్రబాబు సారథ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణం పనులుపూర్తిచేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని, తరతరాలు గర్వపడేలా ప్రజారాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## పల్నాటి పులిగా పేరుగాంచిన డాక్టర్ 'కోడెల': మంత్రి లోకేష్ నివాళి

గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి సీనియర్ నేత, నవ్యాంధ్ర తొలి శాసన సభ స్పీకర్, మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. వైద్యునిగా, తిరుగులేని నాయకుడిగా ఆయన ప్రజలకు విశేష సేవలందించారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి పల్నాటి పులిగా పేరుగడించారని పేర్కొన్నారు. టిడిపికి డాక్టర్ కోడెల చేసిన సేవలు మరువలేనివని , ఆయన చేసిన మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచే ఉన్నారని తెలిపారు. ఆ ప్రజానేత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## ఏఎన్యూలో యూపిఎస్సీ ప్రిలిమ్స్‌మోడల్ పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 2,ప్రభాతవార్త :** వర్సిటీలో యుపిఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సంబంధించి ప్రిలిమ్స్ పరీక్షలకు మోడల్ టెస్టులను కనెక్ట్ నాలెడ్జి సెంటర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జీ విసి ఆచార్య గంగాధరరావు తెలిపారు.కనెక్ట్ సంస్థ ప్రతినిధులు రూపొందించిన బ్రోచర్‌ను శుక్రవారం విసి ఆవిష్కరించారు.యూపిఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ ఉచిత మోడల్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రిలిమ్స్ పరీక్ష రాసే విధానం,ఆఫ్‌లైన్ పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలి,పరీక్షల్లో ఎటువంటి మెళకువలు పెంపొందించుకోవాలి అనే విషయాలను కనెక్ట్ సంస్థ తెలియజేయనుందని పేర్కొన్నారు.ప్రిలిమ్స్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విసి సూచించారు.విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ విభాగాన్ని సందర్శించి సమాచారం తీసుకోవాలని పేర్కొన్నారు.

## ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు





**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి :** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.









## రైతుల త్యాగంతోనే ఏర్పాటు : మంత్రి లోకేష్



**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి :** 'అమరావతి న.మో. నమః' అంటూ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ముందుగా పెహల్గామ్ ఉగ్రవాదుల దాడుల్లో మృతిచెందినవారికి నివాళుల్పిస్తున్నానని అన్నారు. పాకిస్తాన్ గీత దాటింటి.అమాయకులను చంపిందని, చాలా తప్పుచేసిందని అన్నారు. వంద పాకిస్థాన్‌లు వచ్చినా..భారత దేశ నేలపై మొలిచిన గడ్డికూడా పీకలేరు అని వ్యాఖ్యానించారు. వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే ఒక్క మిసైల్ మనదగ్గరుందని, ఏ మిసైల్ ఏంటో తెలుసా..న.మో. ప్రధాని మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదని అన్నారు. న.మో. కొట్టేదెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగటం ఖాయం అని అన్నారు. కేంద్రం ఇవాళ కులగణన చేయాలని నిర్ణయం తీసుకుందని,. ఇది ఒక సంచలనం అని అన్నారు. రాష్ట్రం కోరిన అన్ని కోరికలను ప్రధాని మోడీ తీరుస్తున్నారని చెప్పారు. మనం ఒకసారి గతం గుర్తుచేసుకోవాలన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని అన్నారు. కానీ మన సిబిఎన్‌కు సంక్షోభాలు కొత్తకాదన్నారు. ఒక పక్కన సంక్షేమం మరోపక్కన అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. అందరి ఆమోదంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని గుర్తుచేశారు. రైతులు చేసిన త్యాగం వల్ల ఈ అమరావతి ఏర్పడిందన్నారు. ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ నినాదంతో మన ప్రభుత్వం ముందుకెళ్లిందన్నారు. రాయలసీమలో ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్ హబ్‌గా తయారుచేయటం జరిగిందన్నారు. గోదావరి జిల్లాల్లో పెద్దఎత్తున ఆక్వారంగాన్ని ప్రోత్సహించటం జరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో ఐటి కంపెనీలను కూడా ఆనాడు తీసుకొచ్చామన్నారు. కానీ 2019 నుంచి 24 వరకు విధ్వంస పాలనను చూశామన్నారు. సిబిఎన్‌పై ఉన్న వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపేయాలని చూశారని అన్నారు. ఒక్క ఇటుక కూడా పెట్టకుండా మూడు రాజధానులు అంటూ.. అయిదు సంవత్సరాలు గడిపేశారన్నారు. 8 ఏళ్ల పిల్లోడి నుంచి 80 ఏళ్ల వృద్ధుడి వరకు జై అమరావతి అంటూ జెండా పట్టుకుని రోడ్డుపైకి ధర్నాలు, పోరాటాలు చేయటం చూశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారన్నారు. మహిళా రైతులన పోలీసు బూటులతో తన్నించారని, ఎన్ని అరాచనాలు చేసినా అమరావతి రైతులు 'తగ్గేదేలే' అని అన్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. 1,631 రోజులపాటు అమరావతి ఉద్యమం సాగిందన్నారు. 2,070మంది రైతులు చనిపోయారన్నారు. సుమారుగా 3వేల మంది రైతులపైన ఆనాటి ప్రభుత్వం దొంగ కేసులు పెట్టిందన్నారు. ఇక అమరావతి అన్‌స్టాపబుల్ అని అన్నారు.

### వచ్చే ఏడాది జవనరి 1న అమరావతిలో

## క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం

**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలగా ఉన్న సిఎం చంద్రబాబునాయుడు, 2026 జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటమ్ కంప్యూటింగ్ కార్యకలాపాలను ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసంలో ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), లార్సన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టి) సంస్థలతో ఎంఓయు కుదుర్చుకుంది. దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్, నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబిఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 కూనయబిక్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటమ్ సిస్టమ్ 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.






**ఎపికి చారిత్రాత్మక రోజు:**

ఎంఓయు సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ, 1990లో దేశంలో ఐటి విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందన్నారు. ఇపుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబిఎం, టిసిఎస్, ఎల్అండ్‌టితో జరిగిన ఒప్పందం ఇవాళ ఆంధ్రప్రదేశ్‌కే కాదు, దేశానికి కూడా చారిత్రాత్మకం అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్తఅంశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవటం ముఖ్యమని అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటమ్ కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనుకున్నట్టు సిఎం చంద్రబాబు తెలిపారు. సిలికాన్ వ్యాలీ తరహాలోనే క్వాంటమ్ వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబిఎం, టిసిఎస్ సంస్థల ప్రతినిధులక సిఎం సూచించారను. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్అండ్‌టికి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సిఎం సూచించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టిసారిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామని తెలిపారు.

**క్వాంటమ్ ప్రయాణానికి కీలక మలుపు:**

భారతదేశంలో ఐబిఎం క్వాంటమ్ సిస్టమ్-2 స్థాపన, దేశ క్వాంటమ్ ప్రయాణానికి కీలక మలుపు కానుందని , ఎపి ప్రభుత్వం టిసిఎస్‌తో కలిసి పనిచేయటం వల్ల క్వాంటమ్ అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబిఎం క్వాంటమ్ వైస్‌ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటమ్, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిస్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టిసిఎస్ సిటిఓ డాక్టర్ హారిక్ విన్ అన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో టిసిఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని, టిసిఎస్ ప్రతినిధులు వి.రాజన్న, సివి శ్రీధర్ గుర్తుచేశారు. క్వాంటమ్ వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. సిఓఐఎన్ నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధిచేకూరుతుందని వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటమ్ విప్లవమని, ఈవి బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబిఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చటం ద్వారా, పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనగా ఉంది.





### ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన తర్పు,పశ్చిమ ఎమ్మెల్యేలు

**గుంటూరుతూర్పు,మే2,ప్రభాతవార్త:**

గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రధాని మోదీకి ఘనంగా వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడ్కోలు పలికారు.ప్రధానికి వీడ్కోలు పలికిన వారిలో మంత్రులు, ఎంపీలతోపాటు గుంటూరు ఈస్ట్ వెస్ట్ ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవిలకు మోదీకి వీడ్కోలు పలికే అవకాశం లభించింది.

3-5Pg5exJ.qxd:3-5Pg5exJ.qxd 01/01/01 9:14 AM Page 1



# సుంకాల విషయంలో నిజాయితీయే ముఖ్యం

## డొనాల్డ్ ట్రంప్ చర్చల ప్రతిపాదనపై చైనా



బీజింగ్, మే 2: అమెరికా, చైనాల మధ్య పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం నెలకొన్న విషయం తెలిసిందే. టారిఫ్‌లపై విస్తృతస్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. తాజాగా ఈ విషయంపై బీజింగ్ స్పందిస్తూ.. వాషింగ్టన్ ఇటీవల తీసుకున్న వాణిజ్య విధాన నిర్ణయాలు, సుంకాల తగ్గింపు విషయమై అగ్రరాజ్యంతో చర్చలు జరపాలా? వద్దా అని యోచి స్తున్నట్లు వెల్లడించింది. 'టారిఫ్ సమస్యలపై బీజింగ్‌తో చర్చలు జరపాలనే ఆశను వ్యక్తంచేస్తూ అమెరికా సంబంధిత వర్గాల ద్వారా అనేకసార్లు సందేశాలను పంపింది. దీంతో చర్చల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకో వాలనే విషయాన్ని అధికారులతో సంప్రదించి ఓ అంచనాకు వస్తాము' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే తమపై టారిఫ్ విధిస్తూ వాణిజ్య యుద్ధాన్ని అమెరికా ఏకపక్షంగా ప్రారంభించిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి అన్నారు. ఇప్పుడు ఆ దేశం తమతో చర్చలు జరపాలంటే తమతో నిజాయితీగా ఉండాలని తెలిపారు. బీజింగ్‌తో వ్యవహరిస్తున్న తప్పుడు పద్ధతులను సరిదిద్దుకొని తమపై విధించిన ఏకపక్ష సుంకాలను ఎత్తివేయడానికి చర్చలు తీసుకోవాలన్నారు. అప్పుడే అమెరికాతో బీజింగ్ సానుకూల చర్చలు చేపడుతుందని తెలిపారు. మరోవైపు చైనానే టారిఫ్‌లపై చర్చల కోసం తీవ్రస్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధ వారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కుదు ర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. 'చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకో నున్నాం. అదే మంచిది' అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్‌హాల్ కార్యక్రమంలో వెల్లడించారు. దాదాపు వారం రోజుల క్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా చైనా బహిరంగంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ 'ఇరుదేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడం లేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు' అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమే అని చెప్పడం విశేషం. అయితే తాము చేసిన కొత్త వాణిజ్య ఒప్పందాల గురించి తమతో చర్చించడానికి 75 కంటే ఎక్కువ దేశాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని వైట్‌హౌస్ పేర్కొంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చైనాపై టారిఫ్‌ల కొరడా విసురుతున్న ట్రంప్ బీజింగ్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాన్ని 145 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్‌లు ప్రకటించింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# శశిథరూర్‌తో నాఫోటో చూసి కాంగ్రెస్‌కు నిద్రపట్టదు

## తిరువనంతపురంలో ప్రధాని మోడీ ఛలోక్తులు



తిరువనంతపురం, మే 2: దేశాభివృద్ధిలో ఓడరేవులద్వారా వాణిజ్యం ఇపుడు కీలకం అవుతున్నదని కేరళలోని ఒక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. శశిథరూర్‌తో కలిసి ఉన్న ఫోటో చాలామందికి నిద్రలేకుండా చేస్తుందని కాంగ్రెస్‌ను ఉద్దేశించి శశిథరూర్, విజయన్ ముందే మోదీ వ్యాఖ్యానించారు. ఈ రోజు శశి థరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ కార్యక్రమం కొందమందికి నిద్రలేని రాత్రిని మిగులుస్తుంది. సందేశం ఎక్కడి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది అని మోదీ చమత్కరించారు. అంతకు ముందు గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని శశి థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యంగా నడుస్తున్నప్పటికీ సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజక వర్గానికి వచ్చిన ప్రధాని మోదీని సాదరంగా స్వాగతించా అని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే, కాంగ్రెస్ అధినాయకత్వంతో ఎంపీ శశి థరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు విని పిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ మధ్య ఓ కేంద్రమంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ థరూర్ మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. గడిచిన 10 ఏళ్లలో భారత ఓడరేవుల సామర్థ్యం రెట్టింపు అయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. పోర్టుల సామర్థ్యం గణనీయంగా మెరుగు పడిందని వివరించారు. నావికుల సంఖ్యలో ప్రపంచంలోని తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్న ప్రధాని, టర్నరౌండ్ సమయం 30శాతం తగ్గిందని తెలిపారు. ఇంతకుముందు 75 శాతం భారత షిప్‌మెంట్ కార్యకలాపాలు విదేశీ ఓడరేవులలో నిర్వహించడం వల్ల దేశం చాలా ఆదాయాన్ని నష్టపోయిందని తెలిపారు. తిరువనంతపురంలో రూ. 8వేల867 కోట్లతో నిర్మించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవును పినరయి విజయన్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ సమక్షంలో మోదీ ప్రారంభించారు. అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌ల కోసం భారతదేశానికి ఈ ఓడరేవు కీలకమవుతుందని ప్రధాని తెలిపారు. దేశాభివృద్ధిలో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. జి20 శిఖరాగ్ర సమావేశంలోనే మేము భారత్‌మధ్యప్రాచ్యంయూరప్ కారిడార్‌పై అనేక పెద్దదేశాలతో ఒప్పందాలు చేసుకున్నాము. ఓడరేవులకు సంబంధించి కేరళ చాలా ముఖ్య స్థానంలో ఉంది. విజింజం ఓడరేవు నుంచి కేరళ కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం పొందబోతోంది. మన దేశంలోని సముద్ర రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని మోడీ అన్నారు.

# ఉగ్రవాదుల అంతానికి భారత్‌కు సహకరించండి

## పాక్‌కు యుఎస్ వైస్‌ప్రెసిడెంట్ జెడి వాన్స్ సూచన

వాషింగ్టన్, మే 2: పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దాడి విషయంలో భారత్ ప్రతిస్పందన ప్రాంతీయ సంఘర్షణలకు దారి తీయకుండా ఉండాలని కోరారు. అంతేగాక, ఉగ్ర వేటలో న్యూఢిల్లీకి పాక్ సహకరించాలని పిలుపునిచ్చారు. 'పర్యాటకులపై ఉగ్రదాడిపై ఘటన తీవ్ర దిగ్భ్రాంతికరం. అయితే, దీనికి భారత్ ప్రతిస్పందించడం సరైనదే. అయితే, అది విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయని విధంగా ఉంటుందని మేం విశ్వసిస్తున్నాం. ఇక, పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తున్నాం. కొన్నిసార్లు పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో భారత్ చేస్తున్న ప్రయత్నాలకు వారు సహకరించాలి' అని జెడి వాన్స్ ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు.



జెడి వాన్స్ సతీసమేతంగా భారత పర్యటనలో ఉన్న సమయంలోనే పహల్గాం ఉగ్రదాడి ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఈ దాడిని వాన్స్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేసే పోరాటంలో అమెరికా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన భరోసానిచ్చారు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా పలు అగ్రరాజ్య నేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు మద్దతుగా నిలిచారు. ఇదిలా ఉండగా.. భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతూనే ఉంది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు పాల్పడింది. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో దాయాది బలగాలు కాల్పులకు తెగబడ్డాయి. వీటిని భారత ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దుల్లో పాక్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం వరుసగా ఇది ఎనిమిదో సారి కావడం గమనార్హం. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# ఐదో తరగతి స్టూడెంట్‌తో టీచర్ జంప్,అరెస్టు

సూరత్, మే 2: నాలుగు రోజుల క్రితం 11 ఏళ్ల విద్యార్థితో పారిపోయిన మహిళా ఉపాధ్యాయురాలిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఉన్న పూనాగం ప్రాంతం నుంచి ఐదో తరగతి విద్యార్థితో పారిపోయిన సదరు ఉపాధ్యాయురాలిని రాజస్థాన్ సరిహద్దులోని షామ్లాజీ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థితో కలిసి బస్సులో వెళ్తుండగా అరెస్టు చేశారు. మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా వారు ఉన్న స్థలాన్ని పోలీసులు గుర్తించారు. బాధిత విద్యార్థిని అతడి కుటుంబానికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీచర్, విద్యార్థి కలిసి వడోదర, అహ్మదాబాద్, జైపుర్, దిల్లీ, బృందావన్ వంటి వివిధ ప్రదేశాల్లో తిరిగారు. వారిద్దరు దాదాపు 2,200 కిలోమీటర్ల మేర ప్రయాణించారు. ఈ ప్రయాణం చేసే క్రమంలో బాలుడిని సదరు ఉపాధ్యాయురాలు శారీరకంగా వేధించిందని పోలీసులు తెలిపారు. ఉపాధ్యాయురాలు తన వాంగ్మూలంలోనూ విద్యార్థిని శారీరకంగా వేధించినట్లు అంగీకరించిందని సూరత్ సిటీ డీసీపీ భగీరథ్ గర్వి చెప్పారు. ప్రయాణించే క్రమంలో ఉపాధ్యాయురాలు, టీచర్ కలిసి రెండుహోటళ్లలో రాత్రి బస చేశారని చెప్పారు. దీంతో ఆమెపై పోక్సో చట్టం, భారత న్యాయ సంహితలోని సెక్షన్ 127 కింద కేసు నమోదు చేశామన్నారు. ఇద్దరికీ వైద్య పరీక్షలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సూరత్ నుంచి పారిపోయే క్రమంలో రైలు ఎక్కేముందు టీచర్ తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసిందన్నారు. ఆ టీచర్‌కు చెందిన రెండో మొబైల్‌ను ట్రాక్‌చేయగా లొకేషన్ వివరాలు తెలిశాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ టీచర్ సూరత్‌లోని పూనాగం ప్రాంతంలో ఉన్న ఒక హిందీ మీడియం పాఠశాలలో పనిచేసేది. ఈ క్రమంలోనే ఒక విద్యార్థికి ఆమె చేరువైంది. సదరు



విద్యార్థికి మూడు సంవత్సరాల పాటు ప్రైవేట్ ట్యూషన్ కూడా చెప్పింది. దీంతో ఇద్దరి మధ్య సంబంధం మరింత పెరిగిందని వెల్లడైంది. ఏప్రిల్ 25న మధ్యాహ్నం ఐదో తరగతి విద్యార్థి తన ఇంటి బయట ఆడుకుంటూ అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించగా అసలు విషయం బయటపడింది. ఈ విద్యార్థి అదృశ్యం కావడానికి కొన్ని క్షణాల ముందు, తనకు ట్యూషన్ చెప్పే ఉపాధ్యాయురాలితో మాట్లాడినట్లు వెల్లడైంది. దీనిపై అదే రోజున సూరత్‌లోని పూనా పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదైంది. సూరత్ రైల్వే స్టేషన్‌లో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు ప్రాథమిక ఆధారంగా సేకరించారు. మహిళా టీచర్, బాలుడు కలిసి అక్కడే రైలు ఎక్కినట్లు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డయింది. బుక్ మై ట్రిప్ యాప్ ద్వారా ఉపాధ్యాయురాలు టూర్‌కు సంబంధించిన బుకింగ్స్ అన్నీ చేసినట్లు తేలింది.

# ఐదేళ్లలో 119 మంది వైద్యవిద్యార్థుల ఆత్మహత్య



న్యూఢిల్లీ, మే 2: దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 119 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో 64 మంది ఎంబీబీఎస్ అండర్ గ్రాడ్యుయేట్లు, 55 మంది పీజీ మెడికల్ విద్యార్థులు. అలాగే గత ఐదేళ్లలో 1,116 మంది వైద్య విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేశారు. వీరిలో 160 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 956 మంది పీజీ విద్యార్థులు. యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) నుంచి సమాచార హక్కు (ఆర్టీఐ) ద్వారా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఈ సమాచారాన్ని సేకరించింది. యువ వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు, వైద్య విద్యను మధ్యలోనే వదిలేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, 2018 నుంచి 2022 వరకు 64 మంది ఎంబీబీఎస్, 58 మంది పీజీ విద్యార్థులు సూసైడ్ చేసుకున్నట్లు గత ఆర్టీఐ డాటా ద్వారా వెల్లడైంది. అలాగే 2020-2022 మధ్య 531 వైద్య కాలేజీల్లో సుమారు 68 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్ఎంసీ గతంలో నివేదించింది. మరోవైపు యువ వైద్యులపై విద్య, పరీక్షల ఒత్తిడి, తగినంత విశ్రాంతి లేకపోవడం, ప్రతికూల పని వాతావరణం, పని భారం, ఎక్కువ అంచనాలు, తీవ్రమైన మానసిక ఒత్తిడి వంటివి ఆత్మహత్యలు, డ్రాపవుట్‌కు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో పని గంటలు తగ్గించడం, వైద్య విద్యార్థులను పర్యవేక్షించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని సీనియర్ వైద్యులు సూచించారు. కాగా, మెడికల్ కాలేజీల నిర్వహణ, నిర్లక్ష్యంపై ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులు సుమారు 1680 ఫిర్యాదులు చేసినట్లుఈ సమాచారం ద్వారా వెలుగులోకి వచ్చింది. దీంతో మెడికల్ కాలేజీల్లో వేధింపులు, ర్యాగింగ్‌ను నిరోధించాల్సిన అవసరాన్ని ఇది స్పష్టం చేస్తున్నదని సీనియర్ డాక్టర్లు వెల్లడించారు.

# ఒడిశా కిట్‌లో విద్యార్థిని అనుమానాస్పద మృతి

కటక్, మే 2: ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని ప్రతిష్ఠాత్మక కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (కిట్)లో మరో విషాదం చోటుచేసుకుంది. యూనివర్సిటీకి చెందిన బాలికల హాస్టల్ గదిలో నేపాల్ విద్యార్థిని గురువారం సాయంత్రం విగతజీవిగా కనిపించింది. మూడు నెలల వ్యవధిలో ఇదే క్యాంపస్‌లో నేపాల్ విద్యార్థిని మృతి చెందడం ఇది రెండోసారి కావడంతో తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసుల కథనం ప్రకారం మృతురాలు కంప్యూటర్ సైన్స్ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె స్వస్థలం నేపాల్ రాజధాని కత్మాండుకు సుమారు 135 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీర్‌గంజ్. గురువారం రాత్రి 8 గంటల సమయంలో బాలికల హాస్టల్‌లోని తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న స్థితిలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే యూనివర్సిటీ అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. భువనేశ్వర్‌కటక్ పోలీస్ కమిషనర్ సురేష్ దేవ్‌దత్తా సింగ్ మాట్లాడుతూ, 'కిట్ యూనివర్సిటీలో నేపాల్‌కు చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు మాకు సమాచారం అందింది. మేం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించాం. శాస్త్రీయ బృందం వచ్చి అవసరమైన ఆధారాలు సేకరించింది. సమగ్ర విచారణ జరుపుతాం. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాం. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎయిమ్స్‌కు తరలించాం' అని తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల స్పష్టమైన కారణాలు తెలుస్తాయని, ప్రస్తుతానికి దీనిని అనుమానాస్పద మృతి గా పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో కిట్ యూనివర్సిటీలో నేపాల్



విద్యార్థిని మరణించడం ఇది రెండోసారి. ఫిబ్రవరి 16న బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న ప్రకృతి లమ్సాల్ అనే నేపాల్ విద్యార్థిని కూడా ఇదే విధంగా హాస్టల్ గదిలో విగతజీవిగా కనిపించింది. ఆ సమయంలో సహచర విద్యార్థి ఒకరు తనను లైంగికంగా వేధించారని యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆఫీస్ కు ఫిర్యాదు చేసినట్టు తర్వాత వెలుగులోకి వచ్చింది. అయితే, యూనివర్సిటీ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోలేదని, ఇది 'తీవ్ర నిర్లక్ష్యం' అని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ వ్యాఖ్యానించింది. విద్యార్థి సంఘాలు, పౌర సమాజం తీవ్రంగా స్పందించడంతో, ఆమె మరణించిన మరుసటి రోజే నిందితుడిని అరెస్టు చేశారు. బీజేడీ నేత, మాజీ ఎంపీ అచ్యుత సమంత స్థాపించి, నిర్వహిస్తున్న ఈ యూనివర్సిటీపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్బా ఈ ఘటనపై స్పందించారు. నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు భారత ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, ఢిల్లీలోని నేపాల్ రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల ద్వారా దౌత్యపరమైన చర్యలు ప్రారంభించినట్టు సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా తెలిపారు. 'ప్రిసా సాహ మరణం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని ఆమె పేర్కొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్‌కు నోటీసులు

న్యూఢిల్లీ, మే 2: నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. ఛార్జిషీట్‌కు సంబంధించిన కేసును విచారించడానికి నిందితులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా ఇతర నిందితులు కోర్టుకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు. నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక. యంగ్ ఇండియన్ లిమిటెడ్ వైఐఎల్ ద్వారా ఏజేఎల్‌కుచెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.50లక్షలకు సోనియా, రాహుల్‌గాంధీ కొనుగోలు చేశారని ఈడీ అభియోగాలు మోపింది. వైఐఎల్‌లో రాహుల్‌కు 38శాతం,



సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీచేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ.

# రెండునెలలపాటు ఆహారం నిల్వచేసుకోండి

## పీవోకే యంత్రాంగం ప్రజలకు సూచనలు



ఇస్లామాబాద్, మే 2: పహల్గాం ఉగ్రదాడితో భారత్ పాకిస్థాన్‌లమధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగారూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనంచేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వచేసుకోవాలంటూ స్థానికులను పీవోకే యంత్రాంగం అప్రమత్తంచేసింది. రెండునెలలకు సరిపగా ఆహారం నిల్వచేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాలప్రజలకు సూచనలు చేసామని చౌద్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటుచేసింది. ఆహారం ఔషధాలు ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండాచూసుకునేందుకు ఈమొత్తం కేటాయించినట్లు ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీవోకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్ ఆప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగించే ప్రదేశంగానే పీవోకేను పాక్‌చూస్తోంది. పీవోకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ లేకపోతోంది. దివాలా అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు సతమతంచేస్తున్నాయి. ఈపరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూల వాదం పెరుగుతోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపి లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ కాశ్మీర్ వివాదం రూపుమాపాలంటే ఆక్రమిత కాశ్మీర్‌ను పూర్తిగా భారత్ స్వాధీనంచేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం అన్నారు. ఉగ్రవాదులను శిక్షించేందుకు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత్ కఠినంగా జవాబివ్వాలనికోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలాక్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేసారు. కశ్మీర్ వివాదంలో ఈఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేసారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్న ధీమా వ్యక్తం చేసారు.

# నాక్కూడా బెదరింపుకాల్స్ వస్తున్నాయ్..

## కర్ణాటక సీఎం సిద్దరామయ్య

బెంగళూరు, మే 2: తనకు కూడా బెదిరింపు కాల్స్‌వస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు చెప్పారు. స్పీకర్ యుటి ఖాదర్‌కు బెదిరింపు కాల్ వచ్చిందంటూ విలేకరుల ప్రశ్నకు సీఎం ఈ విధంగా స్పందించారు. నాకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఏం చేయాలి పోలీసులకు సమాచారం ఇచ్చాము. బెదిరింపు కాల్స్ చేస్తున్న వారిని కనుగొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాని సీఎం సిద్ధరామయ్య విలేకరులతో అన్నారు. అంతేకాదు, మంగళూరులో జరిగిన రౌడీషీటర్ సుహాస్ శెట్టి హత్య ఘటన నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు



చేయాలని పోలీసులను ఆదేశించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మంగళూరులో రౌడీ షీటర్ సుహాస్ శెట్టి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఐదుగురు వ్యక్తులు కొడవల్లు, కత్తులతో నడిరోడ్డుపై నరికి చంపేశారు. ఈ ఘటనతో మంగళూరులో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలు గుమిగూడడాన్ని నిషేధించారు. ఊరేగింపులు, నినాదాలు చేయడం,ఆయుధాలను పట్టుకెళ్లడాన్ని నిషేధించారు. సుహాస్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అయితే ఆమర్డర్ వెనుక ఉన్నకారణం ఇంకా తెలియరాలేదు.

# కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ మృతి

## ఆమె లేని లోటు కాంగ్రెస్ పూడ్చుకోవడం కష్టం: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్

హైదరాబాద్,మే 2,ప్రభాతవార్త: రాజస్థాన్‌కి చెందిన కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గిరిజా వ్యాస్ (79) గురువారం సాయంత్రం మృతి చెందారు. గత మార్చి 31న ఆమె నివాసంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తుండగా దురదృష్టవశాత్తూ ఆమె చీరకు మంటలు అంటుకున్నాయి. మంటల్లో తీవ్రంగా గాయపడిన గిరిజా వ్యాస్‌ను అత్యవసరంగా అహ్మదాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి ఆమె చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా కాలిన గాయాల ప్రభావంతో ఆమె ప్రాణాలను కోల్పోయారు. ఆమె పివి నరసింహారావు మంత్రివర్గంలో కేంద్రమంత్రిగా సేవలందించారు. మహిళల హక్కుల కోసం, సామాజిక న్యాయ స్థిరీకరణ కోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఆమె నిఖార్సైన నాయకత్వం, పార్లమెంటరీ విధానాలపై ఉన్న లోతైన అవగాహన రాజకీయ వర్గాల్లో విశేష గౌరవాన్ని పొందింది. గిరిజా వ్యాస్ రచయితగా కూడా ప్రసిద్ధి చెందారు, ఆమె రచనల ద్వారా సమాజంలో అభివృద్ధి, మార్పు సాధ్యమని నమ్మకం కలిగించారు. రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సమర్ధవంతంగా పనిచేసిన నాయకత్వం కలిగిన గిరిజవ్యాస్ మరణం కాంగ్రెస్ కటుబానికి తీరని లోటని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ మరణం బాధాకరం డాక్టర్ గిరిజా వ్యాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని అన్నారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె 1991, 1996, 1999లో ఉదయపూర్ నుంచి హ్యాట్రిక్ విజయాలతో లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తుచేసుకొన్నారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ హయాంలో ఆమె కేంద్ర మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. రాజస్థాన్ కాంగ్రెస్ చీఫ్‌గా పనిచేసి కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు దోహదపడ్డారని కొనియాడారు.

# దేశరాజధానిలో వర్షబీభత్సం

న్యూఢిల్లీ మే 2: దేశ రాజధాని దిల్లీలో వర్షం బీభత్సం సృష్టించింది. శుక్రవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రోజువారీ పనులకు ఆటంకం కలిగింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలయమం అయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం కారణంగా దిల్లీలో విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సుమారు 100 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో 3 విమానాలను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. రెండు విమానాలను జైపుర్‌కు, ఒకటి అహ్మదాబాద్‌కు దారి మళ్లించినట్లు తెలిపారు. ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో కూడా విమాన సేవలకు అంతరాయం కలిగిందని ఎయిర్ ఇండియా వెల్లడించింది.రానున్న కొన్ని గంటల్లో దిల్లీలో ఉరుములు మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాజధాని ప్రాంతానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటివరకూ నలుగురు మృతి చెందినట్లు తేలింది. బలమైన ఈ దురుగాలులతో దిల్లీలో చెట్లు నేలకొరిగాయి. ద్వారకలోని ఖర్ఖరి



కెనాల్ గ్రామంలోని పొలంలో నిర్మించిన ట్యూబ్‌వెల్ గదిపై చెట్లు విరిగి పడిన ఘటనలో నలుగురు మృతిచెందారు. ఒకరు గాయపడ్డారు. మృతులను 26 ఏళ్ల జ్యోతి, ఆమె ముగ్గురు పిల్లలుగా గుర్తించారు. ఆమె భర్త అజయ్ స్వల్ప గాయాలతో బయట పడినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

# వైసిపి కార్యకర్తలకు జెసి ప్రభాకర్ రెడ్డి వార్నింగ్

**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో వైసీపీ కార్యకర్తలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి కార్యకర్తలతో సమావేశం సందర్భంగా వైసీపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసి వ్యాఖ్యలు చేయడం చర్చినీయాంశంగా మారింది. తాడపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించవచ్చని, ఐదు వాహనాలకు మించకుండా వాహనాల్లో తిరగవచ్చని రాష్ట్ర హైకోర్టు గురువారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి వైసీపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి పెద్దవడుగురులో ఏమన్నాడంటే... మా వాళ్లకు చెప్తున్నాను వాళ్ల వాళ్లకు చెబుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. రాజకీయంగా దూరమైన పెద్దవడుగూరులో అందరూ నా వాళ్లే. నాకు, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి సరిపోదు. నేను అంటే ఆయన సరిపోదు. ఆయన అంటే నాకు సరిపోదు. శనివారము, ఆదివారము మోటార్ సైకిల్ పై మాజీ ఎమ్మెల్యే వస్తాడని చెప్పుకుంటున్నారు. ఎట్లా రాణిస్తారు డిన్నర్ ఎందుకు ఇస్తారు, కొంతమంది కీ తిప్పి డిన్నర్లకు సిద్ధం చేస్తున్నారు. పెద్దవడుగూరు మండలంలోకి తిప్పి డిన్నర్లు ఇప్పించే వారు సూర్యనారాయణ రెడ్డి, గౌడు, శరభారెడ్డి, రామచంద్ర లాంటి వారు ఉన్నారు.. ముందు వాళ్లు డిన్నర్ ఇచ్చి చూడాలని జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు.

# బెట్టింగ్‌కు పాల్పడుతున్న 11 మంది అరెస్టు

## రూ.14.02 లక్షలు స్వాధీనం, ఒక కారు, ల్యాప్‌టాప్, మొబైల్స్ సీజ్: ఎస్‌పి వకుల్ జిందల్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందల్

**విజయనగరం, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపురం గ్రామ శివారు మామిడి తోటలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శివరాంపురం గ్రామ శివారులోని మామిడితోటలో క్రికెట బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారణ చేయగా, బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయిందని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ముషిడిపల్లి దివాకర్ ప్రధాన నిందితుడని, ఆయన క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ నగదు సంపాదించాలనే లక్ష్యంతో బెంగళూరుకు చెందిన నిరంజన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి రాధే ఎక్చేంజ్ అనే బెట్టింగ్ యాప్ అడ్మిన్ తీసుకుని యువతను ఆకర్షించేందుకు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం జిల్లాల్లో కమీషన్ ఇస్తూ ఒక్కో ప్రాంతానికి ఒక్కో ఏజెంట్‌ను నియమించుకున్నాడని తెలిపారు. దివాకర్ పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన గుండాల నవీన్, ఈదుబిల్లి సంతోషలతో కలిసి నేషనల్ ఎక్చేంజ్ అనే మరో బెట్టింగ్ యాప్ అడ్మిన్ ఐడి తీసుకున్నట్లుగా విచారణలో వెల్లడయిందని అన్నారు ఈ కేసులో ప్రధాన నిందితుడు ముషిడిపల్లి దివాకర్‌తో పాటు అంబటి రామ్మోహన్, మహంతి గణేష్, సామిరెడ్డి వాసు, కొట్టంగి మోహనరావు, మూడడ్ల పైడిరాజు, తాటి శంకరరావు, గేదెల శ్రీనివాస్, శీరపు నారాయణరావు, తెర్లి మోహన్‌రావు లను అరెస్టు చేసినట్లు వివరించారు. వీరి వద్ద నుంచి 14 లక్షల 2 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఒక కారు, ఒక ల్యాప్‌టాప్, 13 మొబైల్ ఫోన్‌లను సీజ్ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిరంజన్‌రెడ్డి, ఈదురపల్లి సంతోష్ , కార్తీక్, నవీన్ ల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు ముషిడిపలి దివాకర్ తన ఏజెంట్లకు 3 శాతం కమీషన్ ఇవ్వడంతో పాటు పోగొట్టుకున్న వ్యక్తుల నగదులో 50 శాతం సొమ్మును ఏజెంట్లకు ఇచ్చి , వారిని బెట్టింగ్‌యాప్ ప్రమోట్ చేసేందుకు ప్రోత్సహించేవాడని ఎస్‌పి వకుల్ జిందల్ వివరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ల జోలికి యువత పోవద్దని ఆయన సూచించారు. ఈ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేయడంలో కీలకంగా పనిచేసిన బొబ్బిలి డిఎస్‌పి భవ్యారెడ్డి, బొబ్బిలి సిఐ కె.సతీష్‌కుమార్, ఎస్ఐ ఆర్.రమేష్, కానిస్టేబుళ్లు ఎన్ సత్యనారాయణ, పి.సతీష్‌కుమార్, కె.ఎర్రంనాయుడు, పి.అప్పారావులను ఎస్‌పి అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి భవ్యరెడ్డి, సిఐలు కె.సతీష్‌కుమార్, ఎస్‌బి సిఐలు ఎవి లీలారావు, ఆర్‌విఆర్‌కె చౌదరి, ఎస్ఐ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్‌కు అదే అక్కసు : యామినీ శర్మ

**విజయవాడ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ సహకారంతో కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి సహా రాష్ట్రం మొత్తం సమగ్రంగా అభివృద్ధి చెందనుందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ పేర్కొన్నారు. పిఎం మోడీ శుక్రవారం రూ.లక్ష కోట్ల విలువైన ప్రాజెక్ట్ పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన కోసం అమరావతి వస్తున్నారు. గత ఐదేళ్ళలో జగన్ పాలనలో రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమం మీద కూడ ఆయన అక్కసు వెళ్ళగక్కుతున్నారు అని ఒక ప్రకటనలో మండిపడ్డారు.



ప్రధాని మోడీకి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# కులగణన నిర్ణయంపై హర్షం

**విజయవాడ, మే 2, ప్రభాతవార్త :** జనగణనతో పాటు కులగణన చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయం తీసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం హర్షం వ్యక్తం చేసింది. విజయవాడలో సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘ రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానితో పాటు ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదు దశాబ్దాలుగా తాము చేస్తున్న ఉద్యమం ఫలించిందన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా డా ఎన్ మారేష్ మాట్లాడుతూ విజయవాడ, విశాఖ, తిరుపతిల్లో సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో సంఘ నేతలు యార్లగడ్డ సందీప్, ఎల్లబాబు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లవ్ జీహాదీకి పాల్పడితే నిందితులకు స్టెరిలైజేషన్!

## బిజెపి ఎంపి అలోక్‌శర్మ సంచలన వ్యాఖ్యలు

**భోపాల్, మే 2:** హిందూ విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్న 'లవ్ జీహాద్' అకృత్యాలపై భోపాల్ బిజెపి ఎంపి అలోక్‌శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'లవ్ జీహాద్' నిందితులకు సంతానోత్పత్తి కలుగకుండా శస్త్రచికిత్స జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన విడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

# వడగాడ్పులపై ఏపి,తెలంగాణకు ఎన్‌హెచ్‌ఆర్‌సి లేఖ

## - దుర్బల వర్గాల రక్షణకు చర్యలు తీసుకోవాలని 11 రాష్ట్రాలకు ఆదేశం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** వడగాలుల నుండి నిరుపేదలు, ఎండలో పనిచేసే కార్మికులు, వృద్ధులు, పిల్లలు, ఇల్లులేని వారిని రక్షించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్ ఆర్‌సి) ఏపీ, తెలంగాణ సహా మొత్తం 11 రాష్ట్రాలను కోరింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్కండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శులకు లేఖలు రాసింది. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం 2018 నుండి 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా వడగాలులకు 3,798 మంది చనిపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు ముందస్తుగా అప్రమత్తం కావాలంది. ఎండవేడిమి కారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలు, అందుకందించే చికిత్సకు సంబంధించిన ప్రొటోకాల్స్ విషయంలో ప్రామాణిక నిబంధనలనున అమలు చేయాలి. జాతీయ ప్రకృతి వైపరీత్య నిర్వహణ ప్రాధికార సంస్థ జారీ చేసిన ప్రామాణిక నిర్వహణ నిబంధనలు(ఎన్‌ఓసి)లకు అనుగుణంగా దుర్బల వర్గాలను వడగాలుల నుండి రక్షించడానికి తీసుకున్న ముందస్తు చర్యలపై కార్యాచరణ నివేదికను సమర్పించాలని అని కేంద్రం ఆదేశించింది.

# చంద్రబాబు,పవన్ ప్రత్యేక శ్రద్ధతో క్షిపణి పరీక్ష కేంద్రం : బుద్ధప్రసాద్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లలమోదలో ఏర్పాటు చేయనున్న క్షిపణి పరీక్ష కేంద్రంతో ఈ ప్రాంత ఆర్థిక పరిస్థితులు గణనీయంగా మెరుగవుతాయని అవనిగడ్డ ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గురువారం అవనిగడ్డ లోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి మైలురాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసి ఈ ప్రాజెక్ట్‌ను సాధించారని, వారికి కృతజ్ఞతలని బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. సుమారు రూ.20వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ క్షిపణి పరీక్షా కేంద్రాన్ని

డీఆర్‌డీఓ నిర్మించనుందని చెప్పారు. క్షిపణి కేంద్రం పనులకు వర్చువల్‌గా శంఖుస్థాపన చేయడంతో పాటు, అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధాని మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రాజధాని పున:ప్రారంభోత్సవం ప్రాంగణంలో 'ఐరన్'శిల్పాలు


**విజయవాడ,మే 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి పున:ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత హంగామా సాగింది. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి ప్రజలు రాజధాని ప్రాంతానికి చేరుకున్నారు. సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుద్ధుడు, కాలచక్రం, ఎన్టీఆర్, ప్రధాని నరేంద్రమోడీ విగ్రహాలతో పాటు మేక్ ఇన్ ఇండియా లోగో ఆకట్టుకుంటున్నాయి. దీంతో పాటు 'అమరావతి'అక్షరాలను రూపొందించారు. వీటిని ఐరన్ స్క్రాప్‌తో శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు తీర్చిదిద్దారు. అమరావతి పున:ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంలో అనేక కళాత్మక దృశ్యాల సందర్శించారు. అమరావతి గత చరిత్ర వివరించే అనేక అంశాలు ఏర్పాటు చేసారు.

# మండే ఎండలతో వేసవి సెలవులు పొడిగింపు

చెన్నై, మే 2: దేశంలో ఎండలు మండిపోతుండటంతో వేసవి సెలవులను పొడిగించేందుకు కొన్ని రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే దేశంలోని రాష్ట్రాలు విద్యా సంస్థలకు వేసవి సెలవులను ప్రకటించాయి. ఈ ఏడాది ఎండలు, వడగాలులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వేసవి సేలవులను పొడిగించే యోచనలో ఉన్నట్లు గురువారం తమిళనాడు పాఠశాల విద్యా శాఖ మంత్రి అన్బిల్ మహేష్ పేర్కొన్నారు. తమిళనాడులో వేసవి సెలవుల తర్వాత జూన్ 2న చాలా పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సెలవులను పొడిగించే విషయంపై ముఖ్యమంత్రిని కూడా సంప్రదిస్తామని ఆయన అన్నారు. మంత్రి ప్రకటనతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మేడే సందర్భంగా అన్బిల్ మహేష్ తిరుచ్చిలోని టీవీఎస్ టోల్‌గేట్ వద్ద కరుణానిధి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. తమిళనాడులో ఎండలు మండిపోతున్నాయి. ఈ వేడి మరింత పెరుగుతుందని వాతావరణ కేంద్రం కూడా హెచ్చరించింది. వేడి ఎక్కువగా ఉంటే పాఠశాలల ప్రారంభం వాయిదా పడవచ్చు. ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, డ్రాపౌట్స్‌పై కూడా మంత్రి కీలక కామెంట్స్ చేశారు. తమిళనాడు ప్రస్తుతం స్కూల్ డ్రాపౌట్ లేని రాష్ట్రమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో ఆ డ్రాపౌట్ రేటును పెంచడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఎవరినీ ఫెయిల్ చేయకూడదనే విధానాన్ని తాము అనుసరిస్తున్నట్లు చెప్పారు. కానీ జాతీయ విద్యా విధానంలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉన్నాయి. దీని వల్ల పిల్లల డ్రాపౌట్ రేటు పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు.

# తెల్లవారుఝామున ఈదురు గాలులు - పిడుగుల విధ్వంసం

## - జగ్గయ్యపేటలో ప్రకృతి బీభత్సం - నష్టాలను పరిశీలించి సహాయక చర్యలకు ఆదేశించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మే 2, ప్రభాతవార్త :** వేసవి వడగాల్పులతో ఆలస్యంగా నిద్రలోకి జారుతున్న ప్రజానీకం ఒక్కసారిగా ప్రాణభయంతో ఉక్కిరి బిక్కిరైంది. హఠాత్తుగా కన్నెర్రజేసిన ప్రకృతి బీభత్సం నష్టాలను మిగిల్చి కరుమరుగైపోయింది. ఇంటి కప్పులు లేచిపోయి, చెట్ల కొమ్మలు విరిగి ఇండ్లను ధ్వంసం చేస్తూ, నిద్రిస్తున్న వారిని గాయాలపాల్జేయటం, పిడుగు పాటుతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దగ్ధం కావటం, విద్యుత్ సరఫరా 8 గంటలపాటు నిలిచిపోవటం, మామిడి తోటల్లో రాలిపడిన కాయలు, దెబ్బతిన్న పలు రకాల పంటలు వెరసి భయానక పరిస్థితులతో ప్రజలు భీతావహులయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుఝామున ఈదురు గాలులతో మొదలైన వర్షం ఉరుములు-మెరుపులు-పిడుగుల విధ్వంసం సృష్టించింది. కరెంటు స్తంబాలు కూలిపోవటం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవటం, జగ్గయ్యపేట మండల పరిధిలోని పలు గ్రామాలతోపాటు వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలోని గ్రామాల్లో కూడా మామిడి తోటలు పూర్తిగా కాయలు రాలిపోయి రైతుల కంట కన్నీటిని నింపాయి. రేకుల ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు నిద్ర నుండి లేచేలోపుగానే ఇంటికప్పుగా వున్న రేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. నిద్రిస్తున్న వారి మంచాలపై చెట్ల కొమ్మలు విరిగిపడటంతో క్షతగాత్రులైన వారిని ప్రభుత్వవైద్యశాలకు తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. జగ్గయ్యపేట శివారులోని కోదాడ రోడ్‌లో నిరుద్యోగ యువత ఏర్పాటుచేసుకున్న క్రికెట్ శిక్షణా శిబిరంలోని సామగ్రి కూలిపోయింది. దాదాపు రూ.10 లక్షల మేరకు వీరికి నష్టం వాటిల్లినట్లు యువత ఫిర్యాదు చేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ధూళిపాళ లక్ష్మణరావు పలు ప్రాంతాలు పర్యటించి విద్యుత్ పునరుద్ధరించి సకాలంలో కరెంటు సరఫరా చెయ్యాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించేందుకు తన వంతు కృషిచేస్తానని ఎంఎల్ఏ రాజగోపాల్ హామీ ఇచ్చారు. సిపిఎం నాయకులు కూడా ఈదురు గాలులకు నష్టపోయిన రైతులను, ప్రజలను కలుసుకుని ఈమేరకు బాధితులకు న్యాయం చెయ్యాలని కోరారు.

# ఎస్సీ హోదా కోల్పోతుందని హైకోర్టు ఇచ్చిన తీర్పు దురదృష్టకరం

**విజయవాడ.మే2,ప్రభాతవార్తప్రతినిధి:** దళితులు క్రిస్టియన్ మతంలోకి మారిన మరుక్షణం ఎస్సీ హోదా కోల్పోతుందని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఏ మతంలోకి మారినా దళితులు అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారని తెలిపారు. క్రిస్టియానిటీ కులాన్ని గుర్తించకపోయినా కుల వివక్ష కొనసాగుతున్నదని అనేక నివేదికలు వెల్లడించాయన్నారు. మన దేశంలో కులం మతంపై ఆధారపడిలేదని, వ్యవస్థీకృతమై ఉందని పేర్కొన్నారు. కులం పునాదుల్ని తొలగించడానికి అవసరమైన రాజకీయ, ఆర్థిక, సామాజిక చర్యల్ని తీసుకోవాలని కోరారు. కాబట్టి దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలన్నారు. అందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇక ప్రధాని చేసిన ప్రసంగం రాష్ట్రాభివృద్ధిపై ఏమాత్రం విశ్వాసం కలిగించేదిగా లేదని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లల్లో అమరావతి నిర్మాణానికి సహకరించానని చెప్పడం ఎంతటి దగానో ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. అమరావతిలో కేంద్రప్రభుత్వ కార్యాలయం ఒక్కదానిని కూడా నిర్మించలేదని విమర్శించారు. ఈ పదేళ్లల్లో పూర్తికాని అమరావతి నిర్మాణం మూడేళ్లల్లో పూర్తిచేయాలంటే కేంద్రం ఎంత నిధులు ఇస్తుందో చెప్పలేదని వెల్లడించారు. రాష్ట్రంలో రూ.60వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని చెప్పిన ప్రధాని రాజధాని నిర్మాణానికి ఎంత ఇస్తున్నారో చెప్పలేదని పేర్కొన్నారు. అప్పులు తెచ్చి రాజధాని నిర్మిస్తే ఆ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి మనకు హక్కుగా రావాల్సిన నిధుల్ని రాబట్టడానికి రాష్ట్రప్రభుత్వం అఖిలపక్షం వేయాలని కోరారు.

# పిల్లల కోసం ఆధార్ ప్రత్యేక శిబిరాలు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 5 నుండి 8 వరకు తిరిగి 12 నుండి 15 వరకు రెండు దశల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 0-6 ఏళ్ళ లోపు పిల్లల కోసం ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. చిన్నారుల జనన ధృవీకరణ ఒరిజనల్ పత్రాలను తల్లిదండ్రులు ప్రత్యేక శిబిరాల్లో చూపించి ఆధార్ నమోదు చేయించాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జనన ధృవీకరణ పత్రం పొందిన 1,07,358 మంది చిన్నారులు ఆధార్ నమోదు చేయించుకోవాల్సి ఉందని తెలిపారు. ఆధార్ ఇప్పటికే నమోదు చేయించుకుంటే అదే విషయాన్ని తెలియచేసి గ్రామ, వార్డు, సచివాలయాల్లోని రికార్డుల్లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచించారు.

# రాజధాని అమరావతి మీదుగా నిర్మిస్తున్న రైల్వే లైన్‌కు ఎర్రుపాలెం, నంబూరు సంబంధించి భూసేకరణ

**విజయవాడ.,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మీదుగా నిర్మిస్తున్న రైల్వే లైన్‌కు ఎర్రుపాలెం నుంచి నంబూరు సంబంధించి భూసేకరణ ప్రక్రియ శరవేగంగా చేయనున్నారు. ఇప్పటికే 12 గ్రామాల పరిధిలో పెగ్ మార్కింగ్ అంటే రైల్వే లైన్ వెంబడి వేసే మార్కింగ్‌ను అధికారులు పూర్తిచేశారు. తొలుత ఎన్టీఆర్ జిల్లా పరిధితోపాటు తెలంగాణలోని ఎర్రుపాలెం మండల పరిధిలో భూసేకరణ పూర్తిచేయనున్నారు. అనంతరం ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు 27 కిలో మీటర్ల మేర మొదటి దశ పనులు చేపట్టనున్నారు. మొత్తం 56.53 కిలో మీటర్ల మేర ఉన్న ఈ రైల్వే లైన్ కోసం 8 మండలాల్లోని 22 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నారు. ఈ జిల్లాల్లో ఎక్కువ భూములు సేకరణ: తెలంగాణలోని ఖమ్మం పరిధి ఎర్రుపాలెం మండలంలో 24.24 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లాలో 334.62 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 333.95 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 199.43 ఎకరాల భూములను సేకరిస్తున్నారు. అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిలో ప్రైవేటు భూములు 741.8 ఎకరాలు, ప్రభుత్వ భూములు 98.2 ఎకరాలు, ఇనాం భూములు 52.01 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఏయే మండలాల్లో భూసేకరణ కొలిక్కి వస్తే, వాటికి సంబంధించి డబ్బులను రైల్వేశాఖ త్వరలోనే డిపాజిట్ చేయనుంది. అమరావతి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతుండటంతో ఇంకా పెగ్ మార్కింగ్ జరగలేదు. రెవెన్యూ అధికారుల చర్చలు కొలిక్కి వచ్చిన తరువాత అక్కడ కూడా పెగ్ మార్కింగ్ పూర్తి చేయనున్నారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుకు కేంద్రం 2,047 కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. రైల్వే లైన్ వెళ్లే మండలాలు అందులోని గ్రామాలు తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, ఎర్రుపాలెం ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాధవరం, పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, నరసింహారావుపాలెం, చెన్నారావుపాలెం కంచికచర్ల మండలంలోని పరిటాల, గొట్టుముక్కల. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు. పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో ఎండ్రాయి, కర్లపూడి, వైకుంతపురం. తుళ్లూరు మండలంలోని మోతడక, వడ్డమాను. తాడికొండ మండలంలోని తాడికొండ, కంతేరు, పెదపరిమి పెదకాకాని మండలంలోని పెదకాకాని, కొప్పురావూరు. రైలులూను అందు బటులోకియ వస్తుంది.

# ఆలయ మాఢవీధుల్లో భూసమేత మలయప్ప,భాష్యకార్ల ఊరేగింపు



**తిరుమల,మే 2ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్రనక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమల ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం భాష్యకార్లను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని భాష్యకార్లసన్నిధిలో వైభవంగా అభిషేకం చేశారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి 7.30గంటల నుండి 9.30గంటల వరకు భాష్యకార్లసన్నిధిలో సాత్తుమొర నిర్వహించారు.

ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులతో సంబంధాలు నిజమే: భిలావల్ భుట్టో

**లాహోర్, మే 2:** ప్రపంచదేశాలను, అంతర్జాతీయ సంస్థలను నమ్మిస్తూ ఇన్ని రోజులు ఉగ్రవాదులకు తమకు సంబంధం లేదన్న పాకిస్థాన్ ఇప్పుడు స్వరం మార్చింది. ఉగ్రమూకలతో సంబంధాలు ఉన్నాయని బహిరంగాగానే ఒప్పుకుంటోంది. పాక్ అసలు నిజం ఇప్పుడు బయటపడుతోంది. పాకిస్థాన్ ఉగ్రమూకలను పోషించినట్లు,

దాదాపు 30 ఏళ్లుగా ఆ పని అమెరికా కోసం చేసినట్లు ఇటీవల ఆ దేశ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ వెల్లడించారు. తాజాగా పాక్ మాజీ విదేశాంగ మంత్రి కూడా అదే బాటలో నడిచారు. గతంలో ఉగ్రవాదులతో తమకు సంబంధాలు ఉండేవని నిజం ఒప్పుకున్నారు. దాని వల్ల దేశం చాలా కోల్పోయిందని చెప్పారు.

ఈ మేరకు ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో వెల్లడించారు. మా చరిత్రలో అదో దురదృష్టం రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ చెప్పిన దాని ప్రకారం, పాకిస్థాన్‌కు గతంలోఉగ్రవాదులతో సంబంధాలు ఉందనే విషయం రహస్యమని నేను భావించడం లేదు. దాని కారణంగా మనం, పాకిస్థాన్ బాధపడింది. మనం ఉగ్రవాదం, అతివాదాలను ఎదుర్కొన్నాం. కానీ మనం అనుభవించిన దాని ఫలితంగా, పాఠాలు కూడా నేర్చుకున్నాం. ఈ సమస్యను పరిష్కరించడానికి అంతర్గత సంస్కరణలు చేపట్టాం. పాకిస్థాన్ చరిత్ర చూసుకుంటే, అప్పుడు చేసిన తప్పు మనం ఇప్పుడు చేయడం లేదు. అది మన చరిత్రలో ఒక దురదృష్టకర భాగం అనేది నిజం అని అన్నారు. అయితే, ఇంతకుముందు గురువారం మీర్పుర్‌ఖాస్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన భుట్టో మరోసారి శాంతి వచనాలు వల్లెవేశారు.
పాకిస్థాన్ శాంతిని కోరుకుంటుందని, కానీ భారత్ తమను రెచ్చగొడితే యూద్ధానికి సిద్ధంగా ఉందని మేకపోతు గాంభీర్య ప్రదర్శించారు. పాకిస్తాన్ శాంతియుత దేశం, ఇస్లాం శాంతియుత మతం. మేము యుద్ధం కోరుకోము. కానీ ఎవరైనా మన సింధుపై దాడి చేస్తే,
వారు యుద్ధానికి సిద్ధంగా ఉండాలి. మేము యుద్ధ ధంకా మోగించము. కానీ రెచ్చగొడితే, పాకిస్థాన్ అంతా ఒక్కటై గర్జిస్తే మీరు తట్టుకోలేరు" అని భుట్టో భీరాలు పోయారు.

## నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలసి న గౌరవ వందనం చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ . జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి :** అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభానికి విచ్చేసిన గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ని మర్యాదపూర్వకంగా కలసి పోలీస్ గౌరవ వందనం చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ . జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.

## అమరావతికి గుంటూరు నుండి భారీగా తరలివెళ్లిన ప్రజలు



**గుంటూరుతూర్పు,మే2,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహా సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలుకుతున్న ఈ మహత్తర ఘట్టానికి మేము సైతం అంటూ గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి వందలాది బస్సుల్లో కదిలిన ప్రజానీకం..శుక్రవారం గుంటూరు ఆటోనగర్ లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ జండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల భవితకు భరోసా సంకేతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఇంచార్జి మేయర్ సజిల, కార్పొరేటర్లు వివిధ హోదాలో నాయకులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 77ను రద్దుచేయకుంటే ఐసెట్ పరీక్ష అడ్డుకుంటాం : ఏబివిపి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 2,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన జివో నెం 77ప్రైవేట్ కళాశాలలో పిజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థుల



పాలిట శాపంగా తయారైందని యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ హేమంత్‌రామ్ అన్నారు. ఎలక్షన్‌కి ముందు నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమ ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జివో నె 77రద్దుచేస్తామని యువగళం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావించారని ప్రభుత్వం వచ్చి 332 రోజులు గడిచినా ఇంకా జివో నెం 77 గురించి ప్రట్టించుకోకపోవడం వారికి విద్యార్థులు మీద ఉన్న చిత్తశుద్ది అర్థమవుతుంది.ఏపిలో మే 7న ఐసిఈటి ప్రవేశ పరీక్షలు జరగబోతున్నాయి.ఈ ఒక్క జివో నెం 77రద్దు చేయకుండా ఐసిఈటి పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబిఏ,ఎంసిఏ చదవాలనుకునే పేద విద్యార్థుల పరిస్థితి ఏంటని నేడు ప్రభుత్వాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిలదీస్తుందని ప్రశ్నించారు.ఐసెట్ పరీక్షలకు ముందే జీవో నెం.77ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రద్దుచేస్తున్నట్లు ప్రకటించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని ఉద్యమాలను చేయడానికి అయినా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెనకడుగు వేయ్యదని స్పష్టంచేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జివో నెం 77ను రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో యూనివర్సిటీ సెక్రటరీ వంశీ,లీలామోహన్,వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం

**బాపట్ల,మే02,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెరువు జమ్ములపాలెం గ్రామం శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి త్రిశక్తి దేవాలయంలో తిరునాళ్ళ మహోత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు జరుగుతాయని శ్రీ త్రిశక్తి దేవాలయ ఆహ్వాన సంఘం కమిటి సభ్యులు తెలిపారు.తిరునాళ్ళ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం తోరణ పాకు అలంకరణ, విఘ్నేశ్వర పూజ, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి శాంతి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.రాత్రికిగ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం అమ్మవార్లకు విశేష



పూజ, అర్చనలు, పూల అలంకరణ సాయంత్రం ఐదు గంటలకు కొల్లా వారి ఇంటి నుండి పసుపు కుంకుమ బళ్ళు గ్రామంలో ఊరేగింపు అమ్మవారికి సమర్పించనున్నారు.శనివారం సాయంత్రం కోడదరంగం కోలాట సమాజం పిల్లలచే కోలాట ప్రదర్శన నిర్వహించబడుతుందన్నారు. ఆదివారం ఉదయం అమ్మవారికి విశేష పూజలు, పూలతో అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పొంగళ్ళ నైవేద్యం, సాయంత్రం విద్యుత్ ప్రభ ఊరేగింపు, కనకతప్పట్లతో మేళ తాళాలతో విచిత్ర వేషధారణలతో విద్యుత్ వెలుగులతో గోవిందా గోవిందా అను నామస్మరణలతో సాగే అమ్మ ఇష్టమైన సిరులు కురిపించే విద్యుత్ ప్రభ మహిళలచే లాగించడం జరుగుతుందని శ్రీ త్రిశక్తి దేవాలయ ఆహ్వాన సంఘం కమిటి సభ్యులు తెలిపారు.

## నాదెండ్ల మండలం నుండి అమరావతి సభకు తరలివెళ్లిన కూటమి నాయకులు



**నాదెండ్ల,మే2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామం నుండి, చుట్టు ప్రక్కల గ్రామాలనుండి అమరావతి పునఃప్రారంభ పనులు ప్రారంభానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ సభ జరగనున్న అమరావతికి శుక్రవారం భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని అమీన్ సాహెబ్ పాలెం నుండి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, పూనాటి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, సుధీర్‌కుమార్ కొండగుంట జనార్దన్, కోమటినేని కోటేశ్వరరావు, మరియు 150మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మహిళలు, పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## కనీస వేతనాలు ఇవ్వాలని కలెక్టరేట్ వద్ద నిరసన

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :** కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు షేక్.శిలార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ మాత్రం అమలు చేయడం లేదన్నారు. ఔట్ సోర్సింగ్ డ్రైవర్లకు రూ.18,500లు చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సంస్థ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడితే ఆరోగ్య భీమా, ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. వారాంతపు, పండుగ సెలవులు, ఇంక్రిమెంట్లు, పిఎఫ్ ఇవ్వాలన్నారు. ఏదైనా కాలం గడుస్తున్నా కనీసం తమ సమస్యలు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ప్రధాని, ముఖ్యమంత్రి సభకు తరలివెళ్ళిన జనసేన నాయకులు

**నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం అమరావతికి తరలివెళ్ళారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలకు పార్టీ జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో రాజధాని పునర్ నిర్మాణానికి జనసేన శ్రేణులు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పాలన, ప్రజా సంక్షేమానికి మద్దతుగా నిలవడం గొప్ప విషయమన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషి మేరకు రాష్ట్రానికి వివిధ పథకాల ద్వారా లక్షల కోట్ల రూపాయల సహాయం అందుతుందన్నారు. అదే విధంగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైఎస్సార్‌సీపీని ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించారని గుర్తు చేశారు. చారిత్రాత్మక వేడుకకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడం సంతోషంగా ఉందని సయ్యద్ జిలానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.ఆఫ్రూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కుడి కాలువ ఆయకట్టు చివరి భూములకు నీరు ఇవ్వాలి : సిపిఐ

**నరసరావుపేట టౌన్, మే 2 ప్రభాతవార్త :** ఈ ఏడాది అయినా నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్యలతో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలువలలో పూడికతీతలు జరగకపోవడంతో నీరు ఎక్కడికక్కడ ఆగిపోతుందన్నారు. షట్టర్లు బాగు చేసే పరిస్థితి లేదన్నారు. జంగిల్ క్లియరెన్స్ ను తక్షణమే చేపట్టాలన్నారు. ఈ ఏడాది చివరి భూములకు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయాయని గుర్తు చేశారు. ఎన్నిమార్లు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వానికి పంటలు ఎండిపోతున్నాయని మొత్తుకున్నా పట్టించుకోలేదన్నారు.

# గర్వించదగ్గ ఘట్టం : కేంద్రమంత్రి పెమ్మసాని

**గుంటూరుతూర్పు,మే2,ప్రభాతవార్త :** "రాజధాని అమరావతి పునః ప్రారంభ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులతో కలిసి పాల్గొనడం ఒక గొప్ప గౌరవంగా, గర్వించదగ్గ ఘట్టంగా భావిస్తున్నాను." అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతిలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర విమానయాన శాఖ రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, , పురపాలక శాఖ మంత్రి నారాయణ తదితరులతో కలిసి పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ముఖ్యంగా గుంటూరు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. మోదీ మద్దతుతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కళ్యాణ్ నిరంతర కృషితో, అమరావతి ప్రపంచస్థాయిలో నిలవబో తున్న ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా అధికారులకు పెమ్మసాని అభినందనలు... అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వహణ నిమిత్తం గడిచిన 15 రోజులుగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ సభ నిర్వహణ కార్యక్రమాలను చేపట్టిన జిల్లా ఉన్నతాధికారులకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తోపాటు అతిరథ మహారథులైన నాయకులు పాల్గొన్నటువంటి ఈ కార్యక్రమంలో ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా, సంపూర్ణ శ్రద్ధసక్తులతో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టిన కలెక్టర్ నాగలక్ష్మికి, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజకి, ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటికి, ఎస్పీ సతీష్ కుమార్ కి తదితరులకు ఈ



సందర్భంగా పెమ్మసాని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,మే02,ప్రభాతవార్త:** అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అభినందనలు తెలిపారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోధీ అమరావతి



పునర్నిర్మాణ కార్యక్రమంకు విచ్చేయుచున్న సందర్భంగా జిల్లా నుంచి తరలి వెళ్తున్న ప్రజల కొరకు ఏర్పాటు చేసిన బస్సుల యొక్క కదలికలను తెలుసుకొనుటకు కలెక్టర్ కార్యాలయం వీక్షణ సమావేశం మందిరంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ రూమ్ లో బస్సు కదలికలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి 380 బస్సులను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అద్దంకి నియోజకవర్గం నుండి 71 బస్సులను ఏర్పాటు చేయడమైనది అందులో 3 వేల మంది, బాపట్ల నియోజకవర్గం నుండి 68 బస్సులలో 2750 మంది, రేపల్లె నియోజకవర్గం నుండి 58 బస్సులలో 2500 మంది, వేమురు నియోజకవర్గం నుండి 52 బస్సులలో 2250 మంది, పర్చూరు నియోజకవర్గం నుండి 72 బస్సులలో 3 వేల మంది, చీరాల నియోజకవర్గం నుండి 59 బస్సులలో 2500 మంది మొత్తం జిల్లా నుండి 16 వేల మంది అమరావతి పునర్ నిర్మాణ కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన తెలిపారు. బాపట్ల నియోజకవర్గం నుండి వెళ్లే బస్సులకు పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన భోజన స్టాల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి భోజనం ఏర్పాటును పరిశీలించారు. బస్సులోని ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించారా అని వారిని అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన నాలుగు భోజన స్టాల్స్ నుండి ప్రయాణికులందరికీ భోజనం అందించామన్నారు. కార్యక్రమం అనంతరము రాత్రి భోజన సదుపాయాలు కల్పించామని ఆయన అన్నారు. అన్ని బస్సులు వారి గమ్యస్థానానికి చేరేవరకు కమాండ్ కంట్రోల్ లోని సిబ్బంది ఆ బస్సులలోని అధికారులతో నిరంతరము పర్యవేక్షణలో ఉంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, కమాండ్ కంట్రోల్ నందు విధులు కేటాయించిన సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఘనంగా మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కోడెల జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు, జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,



యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కోడెల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి తెలుగుదేశంపార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలియజేశారు. అదే విధంగా అనేక పథకాలను రాష్ట్రంతో పాటు కేంద్రం నుండి సైతం తీసుకువచ్చారని తెలిపారు. శాసనసభ్యునిగా, మంత్రిగా, సభాపతిగా ఆదర్శంగా నిలిచారన్నారు. కోడెల చేసిన అభివృద్ధి నేటి ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకం అన్నారు. కోటప్పకొండ అంటే గుర్తుకు వచ్చేది కోడెల అని తెలిపారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో పోటీ చేసి విజయం సాధించడంతో పాటు ఆయా నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు కలకాలం గుర్తుంటాయన్నారు. అదే విధంగా మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా పాల్గొన్నారు.

## అమరావతి పునఃప్రారంభ వేడుకకు వెళ్లే బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** రాజధానిలో నేడు అంగరంగా వైభవంగా జరగనున్న అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభ వేడుకకు పట్టణంలోని అనేక కూడళ్ల నుండి ప్రజలను తీసుకెళుతున్న బస్సులను శుక్రవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ బస్‌లలో వెళ్లే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహారం,తాగునీరు అందించాలని మార్గమధ్యంలో బాగా నీడ ఉన్న చోట బస్సులను ఆపి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బస్సులలో వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. రాజధాని సభను విజయవంతం చేసి సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సభకు వెళ్లేవారికి ఇబ్బందులు లేకుండా బస్సులలో చేసిన ఏర్పాట్లను ప్రత్తిపాటి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, సిఐ రమేష్, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తూబాటి శ్రీహరి, వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిధుల కోసం అమరావతిలో హాలీవుడ్ సెట్టింగ్ : కాంగ్రెస్ ఇన్‌ఛార్జి

**మాచర్ల, మే 2, ప్రభాతవార్త:** అమరావతి, పోలవరం, విభజన హామీల నిధుల విడుదల కోసం అమరావతిలో హాలీవుడ్ సెట్టింగ్ చంద్రబాబు ఏర్పాటు చేసినట్లు మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీజేపీకి మెజారిటీ రాలేదు. వచ్చి ఉంటే అసలు మన రాష్ట్రం వైపు కూడా మోడీ చూసేవాడు కాదన్నారు. ఈ అవకాశాన్ని చంద్రబాబు సామ, దాన, బేధ, దండోపాయాల ద్వారా రాష్ట్రానికి నిధులను విడుదలకు ప్రయత్నిస్తున్నారన్నారు. 2014లో బీజేపీకి కేంద్రంలో మెజార్టీ రాబట్టే ఇలాంటి సభ అమరావతిలో పెట్టించి దారుణంగా మోసం చేశారన్నారు. 2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అన్నారు. కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు గాదె పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, షేక్ బాబు, నాజర్‌వలి పాల్గొన్నారు.

## రోడ్ల వెంట ఏర్పాటు చేసిన ప్లెక్సీలు తొలగించండి : మున్సిపల్ కమిషనర్

**మాచర్ల, మే 2 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో రోడ్ల వెంట ఏర్పాటు చేసిన పోస్టర్లు, బ్యానర్లు, ప్లెక్సీలు వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. వీటివల్ల ప్రజాభద్రత, ట్రాఫిక్, వాహన రద్దీ వంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఎవరైతే వాటిని ఏర్పాటు చేశారో వారే ప్లెక్సీలను, బ్యానర్లను, పోస్టర్లను తొలగించాలని లేకుంటే ఎలాంటి సమాచారం లేకుండానే మున్సిపల్ సిబ్బంది చేత వాటిని తొలగిస్తామని చెప్పారు.

## అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి కొల్లూరు నుండి తరలి వెళ్ళిన బస్సులు



**కొల్లూరు, మే 2 (ప్రభాతవార్త) :** కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శుక్రవారం మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాల మేరకు అమరావతి పునర్మిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమానికి కొల్లూరు మండలం నుండి బయలుదేరిన 50వాహనాలు వీటికి జెండా ఊపి ప్రారంభించిన వారిలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ కొల్లూరు ఎంపీడీవో ఎన్.నరసింహారావు, ఏపిఎం రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, మండల పరిధిలోని గ్రామాలు ప్రజలు తరలి వెళ్ళారు.

## భరతమాత అన్నప్రసాద వితరణ



**సత్తెనపల్లి, మే 2 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 689వ రోజు శుక్రవారం నిర్వహించారు. పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద కీర్తిశేషులు మాధురి ఆత్మకు శాంతికలగాలని వారి కుటుంబసభ్యులకు ఉచితంగా 140 మంది పేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు, వారి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రుచికరమైనటువంటి భోజనాన్ని తక్కువ ధరకు అందించిన కొండలుకు అభినందనలు తెలిపారు. అన్నప్రసాద కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాని సభకు భారీగా తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు



చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త: అమరావతి పునఃప్రారంభ పనులను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభిస్తున్న సందర్భంగా అమరావతిలో జరిగే సభకు బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలోబిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ సభకు వెళ్లే నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దడబడ పుల్లయ్య,అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పోతవరం సుభాని, పంచుమర్తి, పూర్ణచంద్రరావు, సుభాని, అన్నపురెడ్డి లక్ష్మణ్, నలమాల పేరయ్య, ధ్రువకుమార్, పఠాన్ నబీ తదితర నాయకులు తరలివెళ్లారు.

## ప్రధాని, ముఖ్యమంత్రి సభ విజయవంతం : నాగోతు శౌరయ్య

నకరికల్లు, మే 2 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల స్వప్నమైన అమరావతి నిర్మాణం బహిరంగ సభ శుక్రవారం విజయవంతమైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నకరికల్లు మండలం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధికి, ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న చేయూత గొప్పదని తెలియజేశారు. చరిత్రలో నిలిచే విధంగా అమరావతి సభ విజయవంతమైందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అమరావతి నుండే ప్రణాళికలు అమలవుతా యన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి రాజధాని అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వం



అమరావతిని నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమంతో పాటు అద్భుతమైనటువంటి అభివృద్ధిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసరమైనటువంటి మంత్రులు, న్యాయమూర్తుల బంగ్లాలు, ఐకానిక్ అసెంబ్లీ, ఐకానిక్ హైకోర్టు, ప్రిన్సిపాల్ సెక్రటరీలు, ఐఏఎస్ బంగ్లాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సచివాలయాల టవర్స్ అద్భుతంగా నిర్మించే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అమరావతి రాజధానికి అనుబంధంగా 11 కీలక ప్రాజెక్ట్‌లకు ప్రధాని నరేంద్రమోడీ శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. రూ.75 వేల కోట్ల పనుల ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వ ం సిద్ధం చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాజధానికి సంబంధించి వివిధ ప్రాంతాలతో అనుబంధంగా హైవే రోడ్లు, రైల్వేలైన్లు ఏర్పడటం వలన రాష్ట్ర ప్రగతి అద్భుతంగా ముందుకుపోతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య వివరించారు.

## అమరావతి పునఃప్రారంభ కార్యక్రమ సభకు వెళ్లే 20వేలమంది ప్రయాణీకులకు మంచినీరు, ఆహారపదార్ధాలు అందించిన రెవెన్యూ సిబ్బంది



**యడ్లపాడు,మే2,ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పునఃప్రారంభ కార్యక్రమానికి తరలివెళ్లే బస్సులలోని ప్రయాణీకులకు 16వ నెంబర్ జాతీయ రహదారిపై యడ్లపాడు వద్ద రెవెన్యూ సిబ్బంది ఆహారపదార్ధాలు అందచేశారు. షుమారు 20వేలమందికి పులిహోర, అరటిపండ్లు, మంచినీటి సీసాలు అందచేశారు. అంచనాలకు మించి బస్సులు రావడంతో మధ్యాహ్నం 2గంటల తరువాత ఆహారపదార్ధాల కొరత ఏర్పడింది. రాజధానిలో సభ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో బస్సుల్లోని వారికి ఆహారపదార్ధాలు అందించడానికి ఏర్పాట్లుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, మద్దూరి వీరారెడ్డి, కందిమళ్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ శివరామకృష్ణ శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

## కోడెల అభివృద్ధి ఫలితాలు నేటికి ప్రజలు అనుభవిస్తున్నారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే2,ప్రభాతవార్త:** పల్నాడు పులిగా ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప వ్యక్తి కోడేల శివప్రసాదరావు అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో దివంగత నేత కోడెల శివప్రసాద్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో, ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి కోడేల శివప్రసాద్ అని అన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో కోడెల చెరగని ముద్ర వేశారని, కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్,యంపి లావు శ్రీకృష్ణదేవ రాయలుతో కలసి కోడెల శివప్రసాద్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, కోడెల శివరాం, గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటటౌన్,మే2,ప్రభాతవార్త:** పట్టణంలోని 9వ వార్డులో వేంచేసియున్న శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయస్వామి దేవస్దాన ధశమ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలలో శుక్రవారం శాసనసమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మర్రి రాజశేఖర్‌కు స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి తీర్ధప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో యర్రం శ్రీనివాసరెడ్డి, దండు కృష్ణారెడ్డి, నగరికంటి శ్రీకాంత్, తియ్యగూర ఈశ్వర్‌రెడ్డి, తియ్యగూర నరేంద్రరెడ్డి, ఒంటిపులి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# డెన్‌లో డాన్‌గా ముంబై



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో ముంబై ఇండియన్స్ తొలిసారి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు దగ్గరవుతున్న కొద్దీ ముంబై ఇండియన్స్ తన తడాఖాతో పాయింట్స్ టేబుల్ టాప్‌లో తొడగొట్టింది. సీజన్ ఆరంభంలో అట్టడుగు స్థానాలతో పోటీపడిన ముంబై ఇండియన్స్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో కింగ్‌లా కూర్చుంది. మొదటి ఐదు మ్యాచ్‌లలో కేవలం ఒక్కటే గెలిచి హార్దిక్ సేన, ఆ తర్వాత వరుసగా ఆరు విజయాలతో ముంబై ఈజ్ బ్యాక్ అని చాటిచెప్పింది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన ముంబై ఇండియన్స్ ఏడు విజయాలతో టేబుల్ టాప్‌లో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే నెట్ రన్‌రేట్ ఎక్కువ ఉండటంతో ముంబై ఫస్ట్ ప్లేస్‌కి చేరుకుంది. వరుసగా ఆరు మ్యాచ్‌లలో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ 14 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఆర్సీబీకి కూడా 14 పాయింట్లు ఉన్నప్పటికీ నెట్ రన్‌రేట్ కారణంగా రెండో స్థానానికి వెళ్లాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో జట్లు ప్లేఆఫ్ బెర్త్ కోసం పోటీ పడుతున్నాయి. సీఎస్కే, రాజస్థాన్ టోర్నీ నుంచి

## కిందకి పడిపోయిన ఆర్సీబీ
## ప్లే ఆఫ్ బెర్త్ కోసం పోటీ
## మాజీ ఛాంపియన్లు ఎలిమినేట్స్

ఎలిమినేట్ అయ్యాయి. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌తో మొదలుపెట్టి వరుసగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌పై ముంబై ఇండియన్స్ వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచింది. 14 పాయింట్లతో 1.274 నెట్ రన్‌రేట్‌తో టాప్ ప్లేస్‌లో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పది మ్యాచ్‌లలో ఏడు గెలిచి 0.521 రన్‌రేట్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరో పక్క పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ప్లే ఆఫ్ బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. పంజాబ్ కింగ్స్ పది మ్యాచ్‌లలో ఆరు గెలిచి, మరో మ్యాచ్ డ్రా కావడంతో 13పాయింట్లతో 0.199 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ తొమ్మిది మ్యాచ్‌లలో 12 పాయింట్లతో 0.748 నెట్ రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా పది మ్యాచ్‌లు ఆడి 12 పాయింట్లతో 0.362 రన్‌రేట్‌తో ఐదో స్థానంలో ఉండగా, లక్నో పది పాయింట్లతో 0.325 రన్‌రేట్‌తో ఆరో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు దాదాపు ప్లే ఆఫ్ ఆశలు లేనట్టే అని చెప్పొచ్చు. భారీ అద్భుతం జరిగితే తప్ప ఈ రెండు జట్లు ప్లే ఆఫ్‌కు చేరుకోలేవు. కేకేఆర్ తొమ్మిది పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతుండగా, సన్‌రైజర్స్ ఆరు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. మాజీ ఛాంపియన్లు ఎలిమినేట్ ఐపీఎల్‌లో ఐదు ట్రోఫీలు గెలుచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ నుంచి ఫస్ట్ ఎలిమినేట్ అయినజట్టుగా నిలవగా, ముంబైపై ఓటమి తర్వాత రాజస్థాన్ కూడా ఎలిమినేట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ ఆరు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉండగా, సీఎస్కే నాలుగు పాయింట్లతో అట్టడుగున పదో స్థానంలో ఉంది.



## ఫైనల్లో మలేషియా ఆశలు గల్లంతు
### భారత్‌కు ఓదార్పు విజయం

**న్యూఢిల్లీ:** క్వార్టర్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాచేతిలో 0-3తేడాతో ఓడిపోవడంతో మలేషియా సుదిర్మాన్ కప్ ప్రచారం ముగిసింది. మొదటి సర్వ్‌కు ముందే, జియామెన్‌లోని ఫెంగ్‌హువాంగ్ జిమ్నాసియంలో 13 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన మలేషియాతో తలపడటం చైనాకు పెద్ద సవాల్ అయినా, చివరకు దాన్ని అధిగమించింది. మిక్స్‌డ్ డబుల్స్ జోడీ చెన్ టాంగ్ జీతో ఈ వీ మలేషియాకు సానుకూల ఆరంభాన్ని అందించే ప్రయత్నంలో తమ సర్వస్వం అందించారు, కానీ ఫెంగ్ యాంజెహు వాంగ్ డాంగ్‌పింగ్‌ను నిర్వహించడం చాలా కష్టంగా అనిపించింది. ఎంత కష్టపడినా, టాంగ్ జీ మరియు ఈ వీ 49 నిమిషాల్లో 17-21, 17-21 తేడాతో ఓడిపోయారు. గ్రూప్ దశలో ప్రపంచ 8వ ర్యాంకర్ కోడై నరోకాను అద్భుతంగా ప్రదర్శించిన తర్వాత ఊపందుకున్న పురుషుల సింగిల్స్ షట్లర్ లియోంగ్ జున్ హావో, ప్రపంచ 1వ ర్యాంకర్ షి యుకిపై అదే ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. జున్ హావో అసాధారణంగా కనిపించాడు మరియు యుకికి సరితూగలేకపోయాడు, చైనా తన రెండవ పాయింట్‌ను 38 నిమిషాల్లో 6-21, 14-21 తేడాతో ఓడిపోయింది. మలేషియా ఫైనల్ ఆశాకిరణం కె. లెట్షానా కూడా టోక్యో 2020 ఒలింపిక్ బంగారు పతక విజేత చెన్ యుఫీపై కఠినంగా వ్యవహరించినా ఫలితం లేకపోయింది. కేవలం 30 నిమిషాల్లో 8-21, 7-21 తేడాతో ఓడిపోయింది. గత రెండు ఎడిషన్లలో వంటా (2021) మరియు సుజౌ (2023)లలో చేసినట్లుగా, కనీసం పతకంతో తిరిగి రావాలనే మలేషియా ఆశలకు ఈ ఓటమి ముగింపు పలికింది. ఇక ప్రతిష్టాత్మక సుదిర్మన్ బ్యాడ్మింటన్ ఫైనల్స్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించిన భారత జట్టుకు ఓదార్పు విజయం. గ్రూప్ దశలో భాగంగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్.. 32తో ఇంగ్లండ్‌ను ఓడించింది. మహిళల సింగిల్స్‌లో అనుపమ 21-12, 21-16తో మియులిన్‌ను ఓడించి ఆరంభంలోనే ఆధిక్యం అందించింది. కరుణాకరన్ 18-21, 22-20, 21-13తో హ్యారీను చిత్తు చేశాడు.

## ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్‌కు
# భారత్ ఆతిథ్యం

**న్యూఢిల్లీ:** భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్-2025కి అర్హత సాధించిన పాకిస్తాన్‌తో హైబ్రిడ్ మోడ్‌లో టోర్నమెంట్ జరగనుంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఐసీసీ ఉమెన్స్ వన్డే ప్రపంచకప్ మెగా టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 26 వరకు జరిగే ఈ మెగా టోర్నమెంట్‌కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మెగాటోర్నీకి ఫాతిమా సనా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు అర్హత సాధించింది. ఇక పాక్ జట్టు వన్డే ప్రపంచ కప్ 2025 క్వాలిఫై కావడంతో ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించనున్నారు. పాక్ ఆడే మ్యాచ్‌లను ఏ దేశంలో నిర్వహిస్తారు అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ మెగా టోర్నీలో ఆతిథ్య హోదాలో భారత్ ఆడనుండగా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ ర్యాంకింగ్స్‌లో తొలి ఆరు స్థానాల్లో నిలిచి అర్హత సాధించాయి. క్వాలిఫయర్స్‌లో ఆడి పాక్ అర్హత సాధించగా మరో స్థానం బంగ్లాదేశ్ సంపాదించింది. ఈ ఏడాది జరిగిన మెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా భారత జట్టును పాక్‌కు పంపలేమని బిసిసిఐ ఐసిసికి తెలియజేసింది. ఈ క్రమంలో ఐసిసి సమక్షంలో బిసిసిఐ, పిసిబి బోర్డుల మధ్య హైబ్రిడ్ మోడ్‌కు అంగీకారం కుదిరింది. ఛాంపియన్స్ 2025తో పాటు భవిష్యత్తులో జరగనున్న అన్ని టోర్నీల్లో భారత్, పాక్ జట్లు తటస్థ వేదికల్లోనే ఆడతాయి.

### మాడ్రిడ్ ఓపెన్ టైటిల్ సెమీస్‌లో..
## కోకో గౌఫ్ సంచలన విజయం
### వరల్డ్ ఛాంపియన్ స్వియాటెక్ ఘోర పరాజయం



**న్యూఢిల్లీ:** పోలిష్ ప్రపంచ నంబర్ టూ మరియు ఐదు సార్లు గ్రాండ్ స్లామ్ విజేత, రెండవ ర్యాంక్‌లో ఉన్న ఇగా స్వియాటెక్ ఒక్క బ్రేక్ పాయింట్‌ను కూడా సాధించ లేక పోయింది మరియు ఆమె ఎదుర్కొన్న ఏడు బ్రేక్ పాయింట్ లలో రెండింటిని ఒక గంటా ఆరు నిమిషా ల్లోనే కాపాడుకుంది. జరిగిన సెమీఫైనల్లో ప్రస్తుత ఛాంపియన్ ఇగా స్వియాటెక్ కోకో గౌఫ్ చేతిలో 6-1, 6-1 తేడాతో ఘోర పరాజయం పాలైంది. అమెరికన్ క్రీడాకారిణి మాడ్రిడ్ ఓపెన్ టైటిల్ కోసం ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకాను ఎదుర్కోనుంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత అమెరికాకు చెందిన కోకో గౌఫ్ సంబరాలు చేసుకుంటున్నారు. రెండవ ర్యాంకర్ స్వియాటెక్ గౌఫ్‌పై ఐదుసార్లు సర్వీస్‌ను వదులుకుంది. సాధారణంగా క్లే కోర్ట్ మీద అద్భుతంగాఉండే స్వియాటెక్, మాడ్రిడ్ టైటిల్ డిఫెన్స్ సమయంలో ఇబ్బంది పడింది. ఆమె అలెగ్జాండ్రా ఈలా మరియు దయానా షైండర్‌లపై సెట్‌లను కోల్పోయింది, ఆపై కేవలం 24 నిమిషాల్లో మాడిసన్ కీస్ చేతిలో బాగెల్‌ను ఎదుర్కొంది. అయితే, 23ఏళ్ల పోల్ అమెరికన్‌ను ఓడించడా నికి బలంగా పుంజుకుని మొదటిసారి స్వియా టెక్‌ను ఓడించాడు. ఈ తాజా ఓటమితో, మేనెలలో తన ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను కాపాడుకునే ముందు, స్వియాటెక్‌కు రాబోయే ఇటాలియన్ ఓపెన్ మాత్రమే విజయాల బాటలో తిరిగి రావడానికి సహాయపడుతుంది.

## చెస్ టోర్నీలో ప్రజ్ఞాకు మూడో ప్లేస్



**న్యూఢిల్లీ:** ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద (20.5 పాయింట్లు) సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో మూడో స్థానంలో నిలిచాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరిగిన ఫైనల్ రౌండ్లో ప్రజ్ఞా తొలి ఐదు గేమ్‌ల్లో ఒక్క పాయింట్ మాత్రమే సాధించాడు. కానీ సెకండాఫ్‌లో ఇండియన్ మాస్టర్ వరుసగా డుడా, తపలోవ్, అరవింద్, గావ్రిలెసెక్‌ను ఓడించాడు. దీంతో తొమ్మిది గేమ్‌ల్లో ఐదు పాయింట్లను సాధించడంతో మూడో ప్లేస్ ఖాయమైంది. వ్లాదిమిర్ ఫడోసీవ్ (స్లోవేనియా) 26.5 పాయింట్లతో టైటిల్‌ను గెలుచుకోగా, మ్యాక్సీమ్ వాచిర్ లాగ్రెవ్ (ఫ్రాన్స్) 21.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇండియాకు చెందిన అరవింద్ చిదంబరం 17 పాయింట్లతో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ నెల 7 నుంచి మొదలయ్యే క్లాసికల్ ఈవెంట్లో ప్రజ్ఞానందతో పాటు గుకేశ్ బరిలోకి దిగనున్నాడు. అమెరికన్ ద్వయం కరువానా, వెస్లీ సో, నోడిర్బెక్ అబ్దుసత్తారోవ్ (ఉజ్బెకిస్తాన్) పోటీలో ఉన్నారు. రొమేనియా రాజధాని బుకారెస్ట్లో ఈ టోర్నీ జరగనుంది.

# ఎయిరిండియాకు రూ.5వేల కోట్ల నష్టం!

**న్యూఢిల్లీ, మే 2:** పహల్గాం ఉగ్ర దాడితో తలెత్తిన ఉద్రిక్తతల వల్ల పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిర్ ఇండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుంది. ఈ విషయాన్ని ఆంగ్ల వార్తా సంస్థ పీటీఐ వెల్లడించింది. పాక్ పై భారత్ తీసుకొన్న దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా వారు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఎయిర్ ఇండియా సహా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ తలమునకలైంది. ఈ క్రమంలో ఏడాదిపాటు పాక్ గగనతలం మూసివేస్తే తమకు సుమారు 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల కోట్లు) నష్టం వాటిల్లుతుందని ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈనేపథ్యంలో ఆ వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. ఈ విషయంపై ఆ సంస్థ నుంచి ఎటువంటి అధికారిక వ్యాఖ్యలు వెలువడలేదు. మనదేశంలో ఎయిర్ ఇండియా, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జాతీయ సర్వీసులను నడుపుతున్నాయి. ఈ మేరకు ఏప్రిల్ 28న పౌర విమాన యాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మన విమానయాన సంస్థలతో కలిసి ప్రత్యామ్నాయాలపై కసరత్తు చేస్తున్నారు. పాక్ నిర్ణయం ప్రభావం ఉత్తర భారత్‌లోని నగరాల నుంచి నడిచే సర్వీసులపై పడుతుంది. మన వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది.




## టాటా ఆల్ట్రోజ్‌కు ఫేస్‌లిఫ్ట్

**ముంబై, మే 2:** ఆటోమొబైల్ ఇండస్ట్రీలో మే నెలలో సందడి వాతావరణం కనిపించనుంది. కొత్తగా అప్‌డేట్‌లు ఏవీ లేకపోవడంతో ఏప్రిల్ నెల చప్పగా సాగిపోయింది. ఈ నెలలో మాత్రం కార్లకు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ వాహన ప్రియులను అలరించనున్నాయి. ఆ వివరాలు ఇవీ..టాటా మోటార్స్‌కు చెందిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ టాటా ఆల్ట్రోజ్ ఫేస్ లిఫ్ట్ ఈ నెల రాబోతోంది. ఎక్స్‌టీరియర్ పరంగా బంపర్లు, అలాయ్ వీల్స్ వంటి చిన్నచిన్న మార్పులతో రాబోతున్న ఈ కారులో ఇంటీరియర్ పరంగా చాలావరకు మార్పులు చేయనున్నట్లు సమాచారం. సీఎన్‌జీ, పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో లభించబోతోంది. మే 21న కొత్త ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేసే అవకాశం ఉంది. కియా కరెన్స్ ఫేస్‌లిఫ్ట్ క్లావిస్‌గా మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. మే 8న దీన్ని ఆన్‌లైన్‌లో ఆవిష్కరించనున్నారు. జూన్ 2న ధర వెల్లడి కానుంది. 360 డిగ్రీల కెమెరా, ఆరు ఎయిర్ బ్యాగులతో పాటు లెవల్2 అడాస్ ఫీచర్లతో ఈ కారు రాబోతోంది. పనోరమిక్ సన్‌రూఫ్, 12.3 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌తో వస్తోంది. పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో ఈ ఎంపీవీ లభించనుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ తన విండ్‌సోర్ ఈవీని మరింత బిగ్ బ్యాటరీతో తీసుకురాబోతోంది. ప్రస్తుతం 38కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో లభిస్తున్న ఈ కారులో కొత్తగా 50.6 కెడబ్ల్యూహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఇవ్వనున్నారు. దీంతో ఆ మేర రేంజ్ పెరగనుంది. ఎంజీ మాతృ సంస్థ సియాక్‌కు చెందిన వులింగ్ క్లౌడ్ ఈవీకి అనుగుణంగా బిగ్‌బ్యాటరీతో విండ్‌సోర్ కారును తీసుకురానున్నారు. ఇది మే నెలలోనే రాబోతున్నప్పటికీ.. తేదీ మాత్రం ఇంకా వెల్లడికాలేదు. జర్మన్ కార్ల తయారీ సంస్థ గోల్ఫ్ జీటీఐ మోడల్‌ను ఇదే నెలలో లాంచ్ చేయనుంది. పోలో జీటీఐ తర్వాత జీటీఐ బ్యాడ్జ్‌తో వస్తున్న రెండో మోడల్ ఇది. దీన్ని నేరుగా దిగుమతి చేసి దేశీయంగా విక్రయించనున్నారు. 2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వస్తున్న ఈ కారు 261 బీహెచ్‌పీ పవర్‌ను, 370 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. వీటితో పాటు మెర్సిడెస్‌బెంజ్, ఆడి, బీఎండబ్ల్యూ నుంచి కూడా అప్‌డేట్స్ ఉండొచ్చని ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి.



## అలెంబిక్ జనరిక్‌కు యుఎస్‌ఎఫ్‌డిఎ ఆమోదం

**వాషింగ్టన్, మే 2:** గుండెపోటు, స్ట్రోక్ నివారణకు జనరిక్‌ఔషధాన్ని మార్కెట్ చేయడానికి యూఎస్ హెల్త్ రెగ్యులేటర్ నుంచి ఆమోదం లభించిందని అలెంబిక్ ఫార్మా శుక్రవారం తెలిపింది. టికాగ్రెలర్ టాబ్లెట్లు..90 ఎంజి, 60ఎంజి కొత్త ఔషధ అప్లికేషన్(ఎఎన్‌డిఎ) కోసం కంపెనీ యుఎస్‌ఎఫ్‌డిఎ నుంచి తుది ఆమోదం పొందిందని అలెంబిక్ ఫార్మా ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ ఆమోదించిన ఆస్ట్రాజెన్ కా ఫార్మాకు సంబంధించిన బ్రిలింటా టాబ్లెట్లు 60ఎంజి, 90 ఎంజిలకు చికిత్సాపరంగా సమానం అని అలెంబిక్ ఫార్మా పేర్కొంది. టికాగ్రెలర్ మాత్రలు తీవ్రమైన కరోనరీ సిండ్రోమ్ ఉన్న రోగులలో కార్డియోవాస్కులర్ మరణం, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్(ఎంఐ), స్ట్రోక్ నుంచి ప్రమాదాన్ని తగ్గించడానికి సూచించబడుతుంటాయి. ఐక్యూవిఐఎ ప్రకారం, 2025, మార్చితో ముగిసిన పన్నెండు నెలలకు టికాగ్రెలర్ ఔషధాలు(90 ఎంజి)..1,062 మిలియన్ డాలర్ల(రూ.8,920 కోట్ల) మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. టికాగ్రెలర్ ఔషధాలు(60ఎంజి)..2025, మార్చితో ముగిసిన పన్నెండు నెలలకు 242 మిలియన్ డాలర్ల(రూ.2,032 కోట్ల) మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉన్నట్లు అంచనా.



# వాణిజ్యం

## టారిఫ్‌లతో ఆపిల్‌పై 900 మిలియన్ డాలర్ల ప్రభావం!

**వాషింగ్టన్, మే 2:** ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. విశ్లేషకులు ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాల్ని నమోదు చేసింది. అయితే రానున్న త్రైమాసికంలో అమెరికా సుంకాల కారణంగా కంపెనీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపింది. తమ సప్లై చెయిన్‌ను ఇది దెబ్బతీసే అవకాశం ఉందని వెల్లడించింది. సుంకాల వల్ల కంపెనీపై 900 మిలియన్ డాలర్ల మేర ప్రభావం పడనున్నట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ తెలిపారు. అమెరికా, చైనా భారీస్థాయిలో పరస్పర సుంకాలు విధించుకోవడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం రాజుకుంది. ఈ క్రమంలోనే టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. అయితే ప్రతీకార సుంకాల నుంచి ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, సెమీ కండక్టర్లను మినహాయించారు. ఈ నేపథ్యంలో యాపిల్ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటూ భారత్‌లో ఉత్పత్తిని పెంచింది. రానున్న రోజుల్లో సుంకాలపై ఎలాంటి చర్యలు తీసుకొనే అవకాశం ఉందో తెలియదు. దీంతో సుంకాల ప్రభావాన్ని కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నాం. ప్రస్తుత సుంకాల రేట్లు, విధానాలు మారకపోతే ఆపిల్‌పై 900 మిలియన్ డాలర్లు అధిక భారం పడే అవకాశం ఉంది అని టిమ్ కుక్ అన్నారు. భారత్‌లో ఉత్పత్తిని మరింత విస్తరించాలని చూస్తున్నట్లు కంపెనీ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. ఐప్యాడ్, మ్యాక్, ఆపిల్ వాచ్, ఎయిర్‌పాడ్ వంటి ఉత్పత్తులు దాదాపుగా వియత్నాంలో ఉత్పత్తి అవుతున్నాయని కుక్ తెలిపారు.



అమెరికా వెలుపలి మార్కెట్ కోసం చైనా ఇప్పటికీ ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఐఫోన్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో ఆపిల్ 95.4 బిలియన్ డాలర్లఆదాయం నమోదు చేసింది. ఇందులో చైనా నుంచే 17 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇక కంపెనీ లాభం 24.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఆరంభంలో భారీ లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు, ఇంట్రాడేలో ఆ లాభాలను కోల్పోయాయి. ముఖ్యంగా మెటల్, ఫార్మా షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ మోస్తరు లాభాల్లో ముగియగా, నిఫ్టీ 24,300 ఎగువన ఫ్లాట్‌గా స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 80,300.19 పాయింట్ల వద్ద (లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో దాదాపు 900 పాయింట్లకు పైగా లాభపడి 81,177.93 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 259.75 పాయింట్ల లాభంతో 80,501.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 12.50 పాయింట్ల లాభంతో 24,346.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.50గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3270 డాలర్ల వద్ద కొనసాగింది.



## ఇంకా చలామణిలోనే రూ.2వేల నోట్లు

**న్యూఢిల్లీ, మే 2:** పెద్ద నోట్లు రద్దు తర్వాత తీసుకొచ్చిన రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుని దాదాపు రెండేళ్లవుతున్నా.. రూ.6266 కోట్ల విలువైన నోట్లు ఇంకా చలామణీలో ఉన్నాయి. ఇప్పటి వరకు 98.24 శాతం నోట్లు వెనక్కి వచ్చాయని.. మిగిలినవి ఇంకా రావాల్సి ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. నోట్లను వెనక్కి తీసుకున్నప్పటికీ.. అవి లీగల్ టెండర్ (చెల్లుబాటు)గా కొనసాగుతాయని తెలిపింది. 2023 మే 19 చలామణీలో ఉన్న రూ.2 వేల నోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకటించే నాటికి రూ.3.56 లక్షల కోట్లు విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. నోట్ల ఉపసంహరణ తర్వాత 2023 అక్టోబర్ 7 వరకు బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు పౌరులకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. ఆపై రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. అలా ఏప్రిల్ 30 నాటికి రూ.6,266 కోట్లు విలువైన నోట్లు ఇంకా వెనక్కి రాలేదని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు వెళ్లలేని వారు పోస్టాఫీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించింది. తమ వద్ద ఉన్న నోట్లను ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తే.. అందుకు సమానమైన మొత్తం బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14